# చైతన్యం

సంకల్ప బలం

అక్టోబర్ 2024

రు. 20/-

14 వ సంవత్సరంలోకి అడుగిడుతున్న సందర్భంగా పాఠకులకు శుభాకాంక్షలు

దసరా మరియు బతుకమ్మ పండుగ శుభాకాంక్షలు



అమెరికాలో విద్యా విధానం పేజీ 24

వధూ వరుల అన్వేషణ వేదిక ఈ సంచిక నుండి ప్రారంభం పేజీ 48


మధ్య ప్రాచ్యంలో భయంకర
యుద్ధం


బతుకమ్మ వేడుకలు



వ్యవస్థాపక సంపాదకురాలు

**తీగవరపు శాంతి**

# చైతన్యం

సంకల్ప బలం


సామాజిక విలువల మాస పత్రిక

అక్టోబర్ 2024

సంపుటి -14 సంచిక - 1


## ఈ సంచికలో....


| | |
|---|---|
| సంపాదకీయం | 4 |
| కృతజ్ఞతలు | 7 |
| బతుకమ్మ పండుగ | 8 |
| దుర్గ దేవి | 12 |
| తిరుపతి లడ్డూ | 13 |
| వార్తావిశేషాలు | 18 |
| అమెరికాలో విద్యా విధానం | 24 |
| శుక మహర్షి | 26 |
| బ్రహ్మ ఖండం | 30 |
| జ్యోతిర్లింగ యాత్ర | 32 |
| అనుబంధం | 37 |
| నామపురాణం | 39 |
| కలౌ చండీ వినాయకౌ | 40 |
| తప్పా ఒప్పా | 42 |
| కలియుగ ప్రత్యక్ష దైవం | 43 |
| తెలుగు సాహిత్య చరిత్ర | 45 |
| గళ్ళ నుడికట్టు | 46 |
| వధూ వరుల అన్వేషణ వేదిక | 48 |
| శుభాకాంక్షలు | 50 |



రచనలలోని అభిప్రాయాలు రచయితలవి మాత్రమే. పత్రిక యాజమాన్యానికి ఎటువంటి సంబంధమూ లేదు.

పాఠక దేవుళ్ళకు దసరా -- బతుకమ్మ శుభాకాంక్షలు

చైతన్యం సంకల్పబలం --14 వ వసంతం శుభాకాంక్షలు

పాఠకుల ఆదరాభిమానాలతో, ప్రోత్సాహంతో మీ అందరి పత్రిక 14వ వసంతంలోకి ప్రవేశిస్తున్న శుభసందర్భంలో పత్రికను ఆదరిస్తున్న ప్రతి ఒక్కరికి ప్రత్యేక శుభాకాంక్షలు. ముఖ్యంగా ఎంతో శ్రమ కోర్చి, ఎన్నో విలువైన, ఎంతో ఉపయోగకరమైన విషయాలను ప్రజలకు అందిస్తున్న రచయితలకు, రచయిత్రులకు శుభాకాంక్షలు. వీడియో పత్రికను, స్వరరాగ స్రవంతిని ఎంతో సమర్ధవంతంగా నిర్వహిస్తున్న ఏంకర్స్ కి ప్రత్యేక శుభాకాంక్షాలు. వీడియో పత్రికలో ఎంతో వివరంగా చదివి వినిపిస్తున్న రీడర్స్ కి, అలాగే స్వరరాగ స్రవంతి లో పాల్గొంటున్న గాయనీ గాయకులకు, వీడియో పత్రికను, స్వరరాగ స్రవంతిని ఆదరిస్తున్న వీక్షకులకు అందరికీ పేరు పేరున శుభాకాంక్షలు.

దసరా పండుగ :

దుర్గాదేవి, హిందూ దేవతలలో ప్రధానమైన దేవత. మహాలక్ష్మి దేవి, రాక్షసులను సంహరించడానికి వివిధ రూపాలను తీసుకుంటుంది. దుర్గా దేవి, మహాలక్ష్మి దేవి యొక్క రూపాలలో ఒకటి. ప్రధాన హిందూ దేవత.రాక్షసులను సంహరించడానికి మూల ప్రకృతి అయిన మహాలక్ష్మి దేవి (మహాదేవి) వివిధ రూపాలను తీసుకుంటుంది.మహాలక్ష్మి యొక్క వివిధ రూపాలలో దుర్గాదేవి ఒకటి.దేవీ మహాత్మ్యం ప్రకారం... జగన్మాత మహాలక్ష్మి దేవి మహిషాసుర అనే రాక్షసుడిని, అతని సైన్యాన్ని సంహరించడానికి దుర్గాదేవి అవతారం ఎత్తింది. శక్తి అవతారాలన్నీ వైష్ణవి శక్తిలో కలిసిపోయి అందమైన దేవి రూపాన్ని పొందాయి.ఆ దేవికి 18 చేతులు ఉన్నాయి. దేవతలు మహిషాసురుడు అనే రాక్షసుడిని వధించమని దేవిని అభ్యర్థించారు. వారు తమ ఆయుధాలను ఆమెకు ఇచ్చారు. ఆ విధంగా దేవి దేవతల కోరికను అంగీకరించి, మహిషాసురుడిని సంహరించడానికి అతని దగ్గరికి వెళ్ళింది. మహిషాసురుడు దేవి అందాన్ని చూసి తనను పెళ్లి చేసుకోమని అడిగాడు, అయితే దేవి నువ్వు నన్ను పెళ్లి చేసుకోవాలంటే యుద్ధంలో నాపై గెలవాలి అని చెప్పింది. అలా దేవికి, మహిషాసురుడికి మధ్య యుద్ధం జరిగింది. దేవి మహిషాసురుడు, అతని సైన్యాలతో 9 రోజుల వరకు యుద్ధం చేసింది. ఆ విధంగా దశమి రోజున ఆమె మహిషాసురుని సంహరించింది. ఈ దేవి అడ్డంకులను తొలగించేది కనుక దుర్గ అని కూడా పిలువబడుతుంది, ఆమె దుర్గమాసురుడు అనే అసురుడిని కూడా వధించింది. అదే దేవి మహిషాసురుడిని సంహరించింది, కాబట్టి ఆమెకు మహిషాసుర మర్ధిని అనే పేరు వచ్చింది.మరియు ఈ దేవి అసలు పేరు మహాలక్ష్మి దేవి, ఈ దేవి యొక్క ఇతర పేర్లు దుర్గ, మహిషాసుర మర్ధిని.

బతుకమ్మ పండుగ తెలంగాణా సాంస్కృతిక చిహ్నం - తొమ్మిది రోజుల పూల సంబరం

తెలంగాణ సంస్కృతి, సాంప్రదాయాలకు ప్రతీకగా నిలిచేది బతుకమ్మ పండుగ. తెలంగాణ ఆడపడుచులు అంతా సంబరంగా జరుపుకునే వేడుక. బంధాలను, అనుబంధాలను గుర్తు చేస్తూ, ప్రకృతిని ఆరాధిస్తూ, తెలంగాణ సాంస్కృతిక వారసత్వాన్ని ప్రపంచానికి చాటి చెప్పే పండుగ బతుకమ్మ పండుగ. ఇదో పూల పండుగ, ప్రకృతిని పూజించే పండుగ. తొమ్మిది రోజుల పాటు ఆడి పాడి గౌరీ దేవిని అత్యంత భక్తి శ్రద్ధలతో పూజించే తెలంగాణాకే ప్రత్యేకమైన పూల సంబరం బతుకమ్మ పండుగ.

ఆశ్వయుజ అమావాస్య నాడు ఎంగిలిపూల బతుకమ్మగా ప్రారంభమయ్యే సంబరాలు తొమ్మిదిరోజులపాటు సాగి సద్దుల బతుకమ్మ రోజు గౌరమ్మను సాగనంపడంతో ముగుస్తాయి. ఈ తొమ్మిది రోజుల పాటు మహిళలు చేసే హడావిడి అంతా ఇంతా కాదు. ప్రకృతిలో లభించే ప్రతి పువ్వు ఏరికోరి తెచ్చి, రంగురంగుల పూలతో బతుకమ్మలను పేర్చి, నిత్యం గౌరీదేవిని తమ ఆటపాటలతో పూజిస్తారు. అందరూ కలిసి సంతోషంగా పాటలు పాడుతూ, బతుకమ్మ ఆటలు ఆడతారు. ఒకరు పాడుతుంటే మిగతా వారంతా వారికి వంత పాడతారు. ఎంగిలి పూల బతుకమ్మతో ప్రారంభమయ్యే ఈ వేడుకలు సద్దుల బతుకమ్మతో ముగుస్తాయి. పితృ అమావాస్య రోజు పెద్దలను పూజించుకుంటూ, అదే సమయంలో బతుకమ్మలను పేర్చి

మహిళలు సంబరాలు జరుపుకుంటారు.

హైడ్రా కు మరింత బలం .... బల్దియా చట్టంలో ఆర్డినెన్స్ జారీ

హైడ్రా కు మరింత బలాన్ని చేకూర్చేందుకు వీలుగా బల్దియా చట్టంలో కొత్త సెక్షన్ చేరుస్తూ, ఆర్డినెన్స్ జారీ అయ్యింది. ఈ సెక్షన్ కి విష్ణుదేవ్ వర్మ ఆమోదం తెలపగా, శనివారం రాజభవన్ గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేసింది. ప్రభుత్వ ఆస్తుల సంరక్షణే లక్ష్యంగా, జీహెచ్ఎంసీ పరిధిలో అక్రమదారులకు నోటీసు-లివ్వడం, విచారణ చేపట్టడం, అలాగే అక్రమ నిర్మాణాలను కూల్చివేయడం వంటి అధికారాలతో ప్రభుత్వం కొత్త సెక్షన్ ను రుపొందించింది. దీన్ని జీహెచ్ఎంసీ చట్టంలో చేర్చి తద్వారా జీహెచ్ఎంసీ కమిషనర్ కు సమకూరే అధికారాలను హైడ్రకు బదలాయించాలని, ఆ నిర్ణయాన్ని తక్షణం అమల్లోకి తెచ్చేందుకు ఆర్డి-నెన్స్ జారీ చేయాలని, గవర్నర్ విష్ణు దేవ్ వర్మకు ప్రతిపాదనలు పంపింది. ఇంత క్రితమే గవర్నర్ ఆమో-దించడంతో నోటిఫికేషన్ విడుదలైంది.

రిజిస్ట్రేషన్ల రాబడి స్వల్పంగా పెరిగింది. ఈ ఏడాది (ఏప్రిల్ నుండి సెప్టెంబర్ ) తొలి ఆరు నెలల్లో రూ 61. 4 కోట్ల పెరుగుదల నమోదైంది. రిజిస్ట్రేషన్ అయిన దస్తావేజుల సంఖ్య తక్కువగానే ఉన్నా .. భారీ విలువైన స్థలాలు, నివాస గృహాల కొనుగోళ్లు పెరగడంతో రాబడిలో వృద్ధి నమోదైంది . . గడచిన మూడేళ్లతో పోలిస్తే సెప్టెంబర్ నెలలో మాత్రం ఆదాయం తగ్గింది.

దసరా పండుగ సందర్భంగా సొంత ఊళ్లకు వెళ్తున్న యువత కాంగ్రెస్ ప్రభుత్వ మోసాలను తమ వారికి వివరించాలని మాజీ మంత్రి హరీశ్ రావు పిలుపునిచ్చారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికలకు ముందు ఇచ్చిన ఆరు గ్యారంటీలతో భవిష్యత్తు బాగు పడుతుందని నమ్మిన మీరు నిరుడు దసరా పండుగకు గ్రామాలకు వెళ్లిన-ప్పుడు అప్పుడు ఆ పార్టీకి అనుకూలంగా ప్రచారం చేశారని గుర్తు చేశారు. కాంగ్రెస్ ఇచ్చిన గ్యారంటీలను అమలు చేయకపోగా అవ్వా, తాతలకు పింఛన్ పెంచలేదు.. రుణమాఫీ పూర్తి చేయలేదు.. రైతుబంధు నిలిపివేశారు.. రైతుభరోసాకు దిక్కులేదు.. వడ్లకు ఇస్తామన్న బోనస్ ను బోగస్ చేశారు.. ఏడాదిలోనే 2 లక్షల ఉద్యోగాలు అని చెప్పి 10 నెలలవుతున్నా అతీగతీ లేదు.. నెలకు రూ.4 వేల నిరుద్యోగ భృతి అని చెప్పి నీళ్లొదిలారు.. ఈ విషయాలన్ని దసరా రోజు మీ కుటుంబ సభ్యులు, సన్నిహితులతో అలాయ్ - బలాయ్ తీసుకునే సమయంలో వివరించాలని విజ్ఞప్తి చేశారు. కాంగ్రెస్ ఆరు గ్యారంటీలు, రైతు డిక్లరేషన్, యూత్ డిక్లరేషన్, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ డిక్లరేషన్ లు అమలు చేయాలని కాంగ్రెస్ నాయకులను నిలదీయాలని సూచించారు.

ఏపీ వార్తలు ;

తిరుమలలో వైభవోపేతంగా బ్రహ్మోత్సవాలు

తిరుమలలో సాలకట్ల బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా జారుగుతున్నాయి. శ్రీవారి బ్రహ్మోత్సవాల్లో కీలఘట్టమైన గరుడ వాహన సేవ మంగళవారం రాత్రి జరిగింది. ఈ వాహన సేవను లక్షల మంది భక్తులు వీక్షించేలా ఏర్పాట్లు చేశారు. ఎంతో వైభవోపేతంగా జరిగింది.

విజయవాడలో అంతర్జాతీయ డ్రోన్ సమిట్

విజయవాడలో ఈ నెల 22,23 తేదీల్లో డ్రోన్ సమిట్-2024 పేరుతో జాతీయ సదస్సు నిర్వహించనున్నట్లు రాష్ట్ర పెట్టుబడులు, మౌలిక సదుపాయాల శాఖా కార్యదర్శి సురేష్ కుమార్ తెలిపారు. డ్రోన్ సాంకేతికతను కొన్ని అవసరాలకే కాకుండా, ప్రజా వినియోగానికి వీలుగా తీర్చిదిద్దాలన్నదే ప్రధాన లక్ష్యమని అన్నారు.

జాతీయ వార్తలు :

చెన్నై వైమానిక దళ ఎయిర్ షో లో అపశృతి

తమిళనాడులోని మెరీనా బీచ్ రోడ్డులో ఆదివారం నిర్వహించిన వైమానిక దళ ఎయిర్ షో లో విషాదం చోటు చేసుకుంది అందులో ఐదుగురు మృతిచెందారు. దాంతో డీఎంకే ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు వె-ల్లువెత్తుతున్నాయి. తొక్కిసలాట, నిర్వహణ లోపం వల్లనే ఈ పరిస్థితి తలెత్తలేదని, రాష్ట్ర ప్రభుత్వం బదులి-

చ్చింది. భారీగా వైమానిక విన్యాసాలు నిర్వహిస్తున్నట్లు విస్తృతంగా ప్రచారం జరగడంతో ఆదివారం సుమారు 15 లక్షల మంది వచ్చినట్లు రక్షణ దళాలు ప్రకటించాయి. 14,15 కిలోమీటర్ల మేర జనాలు గుమిగూడారు . ప్రారంభసమయానికే దారులు మూసుకుపోవడంతో కార్యక్రమం పూర్తవగానే ఎవరూ ఎటూ వెళ్లలేని పరిస్థితి. ఎండ తీవ్రత పెరగడంతో బాధితుల సంఖ్య పెరిగింది. దీనిపై అన్నా డీఎంకే, భాజాపా తీవ్ర విమర్శలు గుప్పించాయి

దసరా పర్వదినాల సందర్భంగా గర్బా నృత్యంపై పాట-- ప్రధాని మోదీ

దసరా పర్వదినాల సందర్భంగా గర్బా నృత్యంపై ప్రధాని మోదీ ప్రత్యేకమైన పాట రాశారు. ఈ పాటను గాయని పూర్వ మంత్రి ఆలపించారు. ఈ ప్రత్యేక సమయంలో అమ్మవారి శక్తి, దయను కీర్తిస్తూ వాటిక లయ అనే పాటను రచించాను. మనందరిపైనా ఆమె కృప ఉండాలని కోరుకుంటున్నాను అని ఎక్స్ ఖాతాలో ఆ వీడియో పాటను షేర్ చేశారు.

నిఘా బెలూన్ల కూల్చివేతపై మన వాయు సేన ప్రత్యేక సాధన

పొరుగు దేశాలపై నిఘా వేయడానికి చైనా ప్రత్యేకమైన బెలూన్లను వినియోగిస్తుంది. తాజాగా ఇటువంటి బెలూన్లను కూల్చివేసే అంశంపై భారత వాయుసేన తీవ్రంగా సాధన చేసినట్లు సమాచారం. కొన్ని నెలల క్రితం 15 కిలోమీటర్ల ఎత్తులో ప్రయాణిస్తున్న వస్తువును కూల్చడంపై ఎయిర్ కమాండ్ లో శిక్షణ జరిగినట్లు ఓ ఆంగ్ల పత్రిక పేర్కొంది కొన్నింటికి ప్రత్యేకమైన స్టీరింగ్ వ్యవస్థలు ఉండడంతో కీలక ప్రాంతాల గగనతలంలోనే వాటిని కొన్ని రోజుల పాటు తిప్పే అవకాశం ఉంది.

అంతర్జాతీయ వార్తలు:

కెనడా లో వెయిటర్, సర్వర్ ఉద్యోగాలకు భారతీయ విద్యార్థులు బారులు ...

కెనడాలోని బ్రాంప్టన్ నగరంలోని ఓ రెస్టారంట్ లో వెయిటర్, సర్వర్ ఉద్యోగాల కోసం ఇంటర్వ్యూకి హాజరయ్యేందుకు సుమారు 3 వేల మంది బారులు తీరి ఉన్న వీడియో తాజాగా సామాజిక మాధ్యమాల్లో వైరల్ గా మారింది. వారిలో అత్యధికులు భారతీయ విద్యార్థులే నని, ప్రధానంగా బయటి విద్యార్థులకు కెనడాలో ఉద్యోగావకాశాల కొరత తీవ్రతకు ఈ వీడియో అద్దం పడుతోందని పలువురు పేర్కొంటున్నారు.

అమెరికాలో ఎన్నికల జోరుఎక్కువగానే ఉంది. మరి మన భారతీయుల వీసా సమస్యలు, అలాగే భారతీయుల ఎన్నో సమస్యలకు పరిష్కారం ఎంతవరకు చూపిస్తారో చూడాలి. మన భారతీయులు జ్ఞాన సంపదనంతా విదేశాలలో వాడుకుంటున్నారు. మనం మనకు ఉన్న బంధాలను, అనుబంధాలను, (రక్తసంబంధీకులను) వదులుకుని సుఖ పడుతున్నారనుకుని, పెద్దలు, పిల్లలు, దేశం అంతా కష్టాల్లోనే మునిగి తేలుతున్నారు. అమెరికా లో వస్తున్న హరికేన్ గురించి తల్లిదండ్రులలో ఆందోళన పెరుగుతోంది. ప్రస్తుతం ఫ్లోరిడా స్టేట్ లో హరికేన్ చాలా భయంకరంగా ఉంది. దాదాపుగా ఈ హరికేన్ తో ప్రజలు చాలా ఇబ్బందులు పడడమే కాక, ఎంతో మంది ఆస్తులతో పాటు ప్రాణాలు కోల్పోతున్నారు.

నిజాయితీతో ఉండవలసిన చోటే అధర్మం జరుగుతుంటే, ఇక దేశ పరిస్థితి ఏమిటి? అని ఆలోచించవలసినఎంతైనా ఉంది. ప్రపంచ ప్రాముఖ్యత గాంచిన తిరుపతి లడ్డు విషయంలో నే అవకతవకలు జరగడం హాస్యాస్పదం. భారతదేశ గౌరవ ప్రతిషాలకే భంగం. లడ్డు విషయంలోనే అలా జరిగిందంటే ఇక దేన్ని నమ్మాలన్నా ప్రజల్లో అనుమానాలు వెల్లువెత్తుతాయి. ఎప్పటికప్పుడు అన్ని వస్తువుల మీదా నిఘా ఉంచవలసిన అవసరం ఎంతైనా ఉంది. ఎక్కడ తప్పు జరిగిందో. వారిని కఠినంగా శిక్షించాలి. వేరొకరు తప్పు చెయ్యాలంటే భయపడే రీతిగా శిక్షలు ఉండాలి.



మన ధర్మాన్ని మనం నమ్ముకుని జీవిద్దాం. కుటుంబ అభివృద్ధికి, కుటుంబ కట్టుబాట్లకు ప్రాధాన్యతనిచ్చి, ఆనందగా జీవిద్దాం.

సర్వేజన సుఖినోభవంతు. తీగవరపు శాంతి

# కృతజ్ఞతలు



చైతన్యం సంకల్పబలం పత్రికకు ప్రారంభ సంచిక నుండి అండగా నిలబడి సహకారాలందిస్తున్న వారు ఎందరో ఉనారు. 14 వ వసంతంలోకి మన పత్రిక ప్రవేశి-స్తోంది అంటే ముఖ్య కారకులు పాఠక దేవుళ్ళు. వారికి అత్యంత విలువైన విషయాలను అందజే-సిన రచయితలు, రచయిత్రులు ప్రతి ఒక్కరికి పేరు పేరునా ధన్య-వాదాలు . . మన పత్రికకు వెన్నంటే ఉండి , తనదిగా భావించి, పత్రిక-ను అద్భుతంగా తీర్చి దిద్దడానికి సహకారాన్ని అందిచ్చిన అనుభ-వజ్ఞులు సీనియర్ జర్నలిస్ట్ మధు-సూదన్, వీరికి ప్రత్యేక అభినంద-నలు. ప్రారంభం నుండి వ్రాసిన ఎందరో రచయితలూ, రచయిత్రు-లు అందరికీ పేరు పేరునా హృదయపూర్వక ధన్యవాదాలు. అలాగే ప్రస్తుతం అప్పటి నుండి ఆగకుండా మన పత్రికకు ఎన్నో మంచి మంచి విషయాలను అందజేస్తున్న రచయితలు వేమూరి వెంకటేశ్వర రావు, తుమ్మూరి రామమోహనరావు, కొత్త రామానందం, పోచినపెద్ది మురళి కృష్ణ, ఎలెక్ట్రాన్, పాలకుర్తి రామమూర్తి , ముడుంబై వెంకటాచార్యులు ... ప్రతీ ఒక్కరికీ పేరు పేరునా ధన్యవాదాలు. అలాగే మన వీడియో పత్రికకు శ్రీమతి గుండాల మహాలక్ష్మి అత్యద్భుత్వం గా ఏంకరింగ్ నిర్వహించగా ఎంతో మంది రచయితలు ప్రజలకు తెలియని ఎన్నెన్నో విషయాలను రచించగా, ఎంతో అద్భుతంగా రీడర్స్ వాటిని చదివి వీక్షకులను ఆనందింపజేసారు. అందరికీ పేరు పేరునా ధన్యవాదాలు. ఇక 'స్వరరాగ ప్రవంతి' అనే మధురమైన పాటల ప్రపంచంలో శ్రీమతి పమ్మి భారతి ఏంకరింగ్ చేయగా ఎందరో గాయనీ గాయకులు తమ గాన మాధుర్యాన్ని ప్రజలకు అందించి, ఆనంద తరంగాలలో ముంచారు. వీరందరికీ కూడా పేరు పేరునా ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నాను.

అలాగే మన పత్రికకు ఒక వరల్డ్ రికార్డ్ కి అర్హత నిచ్చిన డా. తుర్లపాటి పట్టాభిరాం, బహుగ్రంథ కర్త వ్యవస్థాపకులు ... స్కోర్ మోర్ ఫౌండేషన్. వీరికి ప్రత్యేక ధన్యవాదాలు.

అలాగే పత్రికకు ఎటువంటి సహాయం కావలసినా సహాయ సహకారాలందిస్తున్న వారు మం-గళంపల్లి సత్య మోహన్ సింగ్, మంగళంపల్లి జవహర్ లాల్, పోచిన పెద్ది నాగ ప్రసాద్. వీరికి కూడా ధన్యవాదాలు.

ఈ విధంగానే కాక ఎంతో మంది సహాయ సహకారాలతో మన పత్రిక ముందు కెడుతోంది. పత్రికకు సహాయ సహకారాలందిస్తున్న ప్రతీ ఒక్కరికీ పేరు పేరున ధన్యవాదాలు . - ఎడిటర్

# బతుకమ్మ పండుగ విశిష్టత

పాఠకులకు బతుకమ్మ పండుగ శుభాకాంక్షలు

ఆశ్వయుజ మాసం వచ్చేస్తుందంటే.. బతుకమ్మ పండుగ కూడా వచ్చేసినట్లే. భాద్రపద అమావాస్య నుంచి తొమ్మిదిరోజుల పాటు జరిగే ఈ పండగ తెలంగాణతోపాటు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కూడా జరుపుకుంటారు. అయితే ఆంధ్రప్రదేశ్ కంటే తెలంగాణలో ఈ పండుగకి ఎంతో ప్రాముఖ్యత వుంది. ఎంత ప్రాముఖ్యత అంటే, రాష్ట్ర పండుగగా అధికారికంగా జరిపేంత. దసరాకు రెండు రోజుల ముందు వచ్చే ఈ పండుగను బతుకమ్మ పండుగ, గౌరి పండుగ, సద్దుల పండుగ అనే పేర్లతో వ్యవహరిస్తారు.

'బతుకమ్మ' వెనుక కథ...

బతుకమ్మ పండుగ వెనుక అనేక కథలు ప్రాచుర్యంలో వున్నాయి. వాటిలో ముఖ్యంగా పేర్కొనే కథ ఇది. ఒక బాలిక భూస్వాముల అకృత్యాలను భరించలేక ఆత్మహత్య చేసుకుంది. అప్పుడు ఆ ఊరి ప్రజలు అందరూ ఆమెను కలకాలం "బతుకమ్మా" అని దీవించారట. అప్పటి నుంచి ఆ బాలికను కీర్తిస్తూ, గౌరమ్మని పూజిస్తూ స్త్రీలకు సంబంధించిన పండుగగా 'బతుకమ్మ' ప్రాచుర్యం పొందింది. 'బతుకమ్మ' వేడుక సందర్భంగా స్త్రీలందరూ తమకు ఎలాంటి ఆపదలు రాకూడదని, తమ భర్తకు, పిల్లలకు ఎలాంటి ఆపద రాకూడదని గౌరమ్మని వేడుకుంటారు. అలాగే బతుకమ్మ పండుగకి సంబంధించి మరో వృత్తాంతం కూడా ప్రచారంలో వుంది. ఇంకొక వృత్తాంతములో దక్షిణ భారత దేశాన్ని పాలించిన చోళ వంశ చక్రవర్తి ధర్మాంగదుడు సంతానం కోసం పూజలు చేయగా ఆయన భార్య లక్ష్మీ దేవి అనుగ్రహముతో ఒక కూతుర్ని కన్నది. ఆమెకు లక్ష్మి అనే పేరు పెట్టారు. పసిబిడ్డ అయిన లక్ష్మి అనేక గండములను ఎదుర్కొంది. అప్పుడు తల్లితండ్రులు ఆమెకి "బతుకమ్మ" అని పేరు పెట్టారు. అప్పటినుండి యువతులు మంచి భర్తను ప్రసాదించాలని కోరుతూ బతుకమ్మ ఆనవాయితీ అయిందట.



బతుకమ్మ పండుగ.. వివరాలు...

సెప్టెంబర్, అక్టోబర్ నెలల్లో తెలంగాణలో పండుగ వాతావరణం కనిపిస్తూ వుంటుంది. ఈ మాసంలో తెలంగాణ ప్రాంతం అంతా పండుగ కోలాహలంతో కనిపిస్తూ వుంటుంది. ఈ రెండు నెలల్లో వచ్చే అన్ని పండుగలలో బతుకమ్మ పండుగకు ఒక విశిష్టమైన స్థానం వుంది. దసరా పండుగకు ఎంత ప్రాధాన్యం వుందో బతుకమ్మ పండుగకు కూడా అంతే ప్రాధాన్యం వుంది. అయితే బతుకమ్మ పండుగ మాత్రం మహిళలకు సంబంధించిన పండుగ. వర్షాకాలం ముగుస్తూ, శీతాకాలం ప్రవేశిస్తున్న సమయంలో తెలంగాణలోని వాతావరణం మొత్తం పచ్చగా వుంటుంది. ప్రకృతి మాత ఆకుపచ్చ చీర కట్టుకున్నట్టుగా వుంటుంది. చెరువులన్నీ తాజా నీటితో నిండి వుంటాయి. అనేక రకాలైన పూలు రకరకాల రంగుల్లో విరబూసి ఆకట్టుకుంటాయి. వీటిలో గునుక, తంగేడి పూలు ప్రథమ స్థానంలో నిలుస్తాయి. అలాగే సీతాఫలాలు కూడా

విరగకాస్తాయి. మొక్కజొన్న పంట కూడా కోతకు సిద్ధమై వుంటుంది. ప్రకృతి రమణీయతతో పాటు రైతులకు కూడా సంతృప్తికరంగా వుండే వాతావరణం తెలంగాణ అంతటా వుంటుంది. ఇలాంటి వాతావరణంలో తెలంగాణ ఆడ-పడుచులు ప్రకృతి సౌందర్యాన్ని అద్భుతమయిన రంగురంగుల పువ్వులతో కీర్తిస్తూ బతుకమ్మ పండుగను వైభవంగా జరుపు-కుంటారు.



## బతుకమ్మ అంటే సంబరమే సంబరం...

బతుకమ్మ పండుగకు ఒక వారం ముందు నుంచే ఇళ్ళలో హడావిడి మొదలవుతుంది. బతుకమ్మ పండుగ కోసం ఎదురుచూస్తు-న్న తెలంగాణ ఆడపడుచులు పండగకు వారం రోజుల ముందే పుట్టింటికి చేరుకుని ఆనందోత్సా-హాలతో పండుగ సన్నాహాలు చే-సుకుంటారు. ప్రధాన పండుగకు వారం రోజుల ముందు నుంచే తెలంగాణ ఆడపడుచులు చిన్న చిన్నబతుకమ్మలు తయారు చేసి ప్రతిరోజూ సాయంత్రం ఆ బతు-కమ్మ చుట్టూ తిరుగుతూ బతు-కమ్మ పాటలు పాడతారు. ఆ తర్వాత చెరువులో బతుకమ్మని నిమజ్జనం చేస్తారు. బతుకమ్మ పండుగ చివరిరోజు జరిగే వేడు-కలను, ఆ వైభవాన్ని చూడటాని-కి రెండు కళ్ళూ చాలవు. నయన మనోహరకరంగా వుంటుంది ఆ సన్నివేశం. ఆ రోజున పురు-షులంతా పచ్చిక బయళ్ళలోకి పోయి తంగేడు, గునుగ, కలువ పూలను కోసుకుని వస్తారు. ఆ తర్వాత ఇంట్లో అందరూ గునుగ, తంగేడు, కలువ పువ్వుల్ని, మరి-కొన్ని పువ్వుల్ని కలిపి బతుకమ్మ-ను తయారు చేస్తారు. బతుక-మ్మలో మిగతా ఎన్ని పూలు వున్నా గునుగ పూలు, తంగేడు పూలదే ఆధిపత్యం వుంటుంది.

## బతుకమ్మ చేసే విధానం....

గునుగ, తంగేడు పూలతోపాటు మిగతా పూలు ఒక రాగి పళ్ళెంలో వలయాకారంగా పేర్చుకుంటూ వస్తారు. ఒక రంగు పువ్వు తర్వాత మరో రంగు పువ్వును పేరుస్తూ ఆకర్షణీయంగా వుండే విధంగా బతుకమ్మని తయారు చేస్తారు. ఆ తర్వాత తంగేడు పువ్వులను కట్టగా కట్టి వాటి మీద పేర్చుతా-రు. మధ్యలో రకరకాల పూలను ఉపయోగిస్తారు. ఈ పూల అమరిక ఎంత పెద్దగా వుంటే బతుకమ్మ అంత పెద్దగా, అంత అందంగా రూపొందుతుంది. పూలను చక్కగా పేర్చడం పూ-ర్తయిన తర్వాత బతుకమ్మ మీద పసుపుతో చేసిన గౌరీమాతను పెట్టి చుట్టూ దీపాలతో అలం-కరిస్తారు. ఇలా తయారు చేసిన బతుకమ్మను ఇంట్లోని పూజా గదిలో అమర్చి పూజిస్తారు. ఆ తర్వాత బతుకమ్మని బయటకి తీసుకువచ్చి ఆడపడుచులు బతుకమ్మ చుట్టూ తిరుగుతూ పాటలతో గౌరి దేవిని కీర్తిస్తూ పాటలు పాడుతారు. ఆడపడు-చులు కొత్త బట్టలు కట్టుకుని, వారికి ఉన్న అన్ని రకాల ఆభ-రణాలను ధరిస్తారు. ఇలా చాలా సేపు ఆడాక మగవారు వాటిని చెరువులో నిమజ్జనం చేస్తారు. ఆపై ఆ పళ్లెంలో తెచ్చిన నీటితో ఆడవారు వాయినమమ్మా వాయినం అంటూ వాయినాలు ఇచ్చి పుచ్చుకుంటారు. తరువాత ఇంటి నుండి తీసుకువచ్చిన పె-రుగన్నం, మొక్కజొన్నలు లేదా వేరుసెనగ లేదా పెసర విత్తనాల-ను దోరగా వేయించి పిండి చేసి బెల్లం లేదా పంచదార కలిపిన సత్తుపిండి ఒకరికొకరు ఇచ్చి పు-

చ్చుకుని ప్రసాదంలా స్వీకరిస్తారు.

బతుకమ్మ వేడుకల చివరి రోజు సాయంత్రం ఆడపడుచులు అందరూ చక్కగా దుస్తులు, అభరణాలు ధరించి బతుకమ్మను వాకిలిలో పెడతారు. చుట్టుపక్కల ఉన్న వారు కూడా వారి బతుకమ్మలను ఇదే విధంగా అమర్చి వాటి చుట్టూ పెద్ద వలయాకారంలో చేరుతారు. ఐక్యత, ప్రేమతో మానవ హారంలా బతుకమ్మ చుట్టూ తిరుగుతూ పాటలు పాడుతారు. ఒకరు ముందుగా పాట మొదలుపెడితే మిగిలినవారు వారితో గొంతు కలుపుతూ పాడుతారు. ఈ జానపద గీతాలు ప్రత్యేకమైన తెలంగాణా సంస్కృతిని ఆవిష్కరిస్తాయి. చీకటి పడే వేళకి ఆడపడుచులందరూ బతుకమ్మలను తలపై పెట్టుకుని పెద్ద చెరువు గానీ, తటాకంవైపు గానీ ఊరేగింపుగా వెళ్తారు. ఈ ఊరేగింపు అందంగా అలంకరించుకున్న స్త్రీలు, బతుకమ్మలతో, వాయిద్యాలతో కన్నుల పండుగగా వుంటుంది. జలాశయం చేరుకున్న మహిళలు బతుకమ్మలను పాటలు పాడుతూ, ఆడుతూ నీటిలో జారవిడుస్తారు. ఆ తరువాత చక్కెర, రొట్టెతో చేసిన 'మలీద' అనే వంటకాన్ని బంధువులకు పంచిపెట్టి తింటారు. ఆ తర్వాత ఖాళీ పళ్లెం (తాంబళం)తో ఇంటికి చేరతారు.

**ఎవరీ బతుకమ్మ? ఎందుకు పండగలా జరుపుకుంటారు? అసలు విషయమేంటి?**

ఆశ్వయుజ మాసంలో జరుపుకునే అతిపెద్ద పండుగ దసరా. అయితే ఈ పండుగను దేశవ్యాప్తంగా వారి వారి సంస్కృతి ప్రకారం జరుపుకుంటారు. అలాగే తెలంగాణలో కూడా దసరా పండుగ బతుకమ్మ పండుగగా విశేషంగా జరుపుకుంటారు. దసరాను తెలంగాణాలో బతుకమ్మ పండుగ అని ఎందుకంటారు? అసలు ఎవరీ బతుకమ్మ? బతుకమ్మ పండుగ తెలంగాణలో ఆశ్వయుజ మాస శుద్ధ పాడ్యమి నుంచి తొమ్మిది రోజుల పాటు జరుపుకుంటారు. తెలంగాణకు మాత్రమే ప్రత్యేకమైన ఈ బతుకమ్మ పండుగ ఆ రాష్ట్ర సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీక. ఏ పండుగ అయినా జరుపుకునే ముందు దాని పూర్వాపరాలు తెలుసుకోవాలి. ఒక పండుగను ఎందుకు జరుపుకుంటాం? దాని వెనుక ఉన్న కారణాలేమిటి అని తెలుసుకొని పండుగను జరుపుకుంటే విజ్ఞానంతో పండుగ వేడుకలను కూడా పూర్తిగా ఆనందించవచ్చు.



బతుకమ్మ పండుగ ఎలా చేస్తారు?తెలంగాణకు మాత్రమే ప్రత్యేకమైన బతుకమ్మ, పండుగ రోజుల్లో మహిళలు, అమ్మాయిలు రంగు రంగుల పూలతో బతుకమ్మను త్రికోణాకారంలో పేర్చి, అలంకరించిన ఆ బతుకమ్మల చుట్టూ చప్పట్లు చరుస్తూ వలయంగా తిరుగుతూ బతుకమ్మ పాటలు పాడతారు. బతుకమ్మ సంబరాలు తొమ్మిది రోజుల పాటు జరుగుతాయి.బతుకమ్మ పండుగ వేడుకలు ఎప్పటి నుంచి మొదలు? భాద్రపద బహుళ అమావాస్య అంటే మహాలయ అమావాస్య నుంచి బతుకమ్మ వేడుకలు మొదలై ఆశ్వయుజ శుద్ధ అష్టమి అనగా దుర్గాష్టమి పర్వదినంతో ముగుస్తాయి.ఈ ఏడాది అక్టోబర్ 2 నుంచి మొదలై అక్టోబర్ 10 దుర్గాష్టమితో ముగియనున్నాయి. అయితే ఈ ఏడాది అక్టోబరు 11 ఉదయం 11 గంటల వరకు అష్టమి తిథి ఉంది. అందుకే ఆ రోజు కూడా ముగింపు వేడుకలు జరుపుకోవచ్చు. ఇది వారి సంప్రదాయాన్ని అనుసరించి ఉంటుంది.

మొదటి రోజు-ఎంగిలి పూల బతుకమ్మ:మహాలయ అమావాస్య రోజు నుంచి ప్రారంభమయ్యే బతుకమ్మ మొదటిరోజు వేడుక

మొదలవుతుంది. తెలంగాణలో దీన్ని 'పెత్రామస' అని కూడా అంటారు. ఈ రోజు నువ్వులు, బియ్యం పిండి, నూకలు కలిపి నైవేద్యం తయారు చేసి బతుకమ్మకు నివేదిస్తారు. రెండో రోజు- అటుకుల బతుకమ్మ: ఆశ్వయుజ శుద్ధ పాడ్యమి నాడు అటుకుల బతుకమ్మ వేడుక జరుగుతుంది. ఈ రోజు సప్పిడి పప్పు, బెల్లం, అటుకులతో నైవేద్యం తయారు చేసి అమ్మవారికి సమర్పిస్తారు. మూడో రోజు-ముద్దపప్పు బతుకమ్మ: మూడో రోజు ముద్ద పప్పు, పాలు, బెల్లంతో నైవేద్యం తయారు చేసి బతుకమ్మకు సమర్పిస్తారు.నాలుగో రోజు- నానే బియ్యం బతుకమ్మ: ఈ రోజు నానేసిన బియ్యం, పాలు, బెల్లం కలిపి నైవేద్యం చేసి బతుకమ్మకు నివేదిస్తారు. ఐదో రోజు- అట్ల బతుకమ్మ: ఈ రోజు బతుకమ్మకు అట్లు లేదా దోశలు నైవేద్యంగా సమర్పిస్తారు. ఆరో రోజు అలిగిన బతుకమ్మ: ఆరవ రోజైన ఆశ్వయుజ పంచమి నాడు బతుకమ్మను అలిగిన బతుకమ్మగా పూజిస్తారు. ఈ రోజున అమ్మవారు అలిగి ఉంటారని ఏమి తినరని అంటారు. అందుకే నైవేద్యమేమి సమర్పించరు.

ఏడో రోజు- వేపకాయల బతుకమ్మ: ఈ రోజు వేపకాయల బతుకమ్మకు బియ్యంపిండిని బాగా వేయించి వేపపండ్లు ఆకారంలో తయారు చేసి నైవేద్యంగా సమర్పిస్తారు. ఎనిమిదో రోజు వెన్నముద్దల బతుకమ్మ: ఈ రోజు



నువ్వులు, వెన్న లేదా నెయ్యి బెల్లం కలిపి నైవేద్యం తయారు చేసి బతుకమ్మకు నివేదిస్తారు. తొమ్మిదో రోజు- సద్దుల బతుకమ్మ : ఆశ్వయుజ అష్టమి నాడు దుర్గాష్టమి మహా పర్వదినం రోజున బతుకమ్మకు ఐదు రకాల నైవేద్యాలు తయారు చేస్తారు. పెరుగన్నం, చింతపండు పులిహోర, నిమ్మకాయ పులిహోర, కొబ్బరన్నం, నువ్వులన్నం. ఇలా ఐదు రకాల నైవేద్యాలను అమ్మవారికి సమర్పిస్తారు.తెలంగాణాలో బతుకమ్మ సంబరాలుబతుకమ్మ సంబరాలలో తెలంగాణాలో ఆడపడుచులు అందరూ అత్తవారింటి నుంచి కన్నవారింటికి చేరుకుని ఈ పూల పండుగ సంబరాలు జరుపుకుంటారు. ఈ తొమ్మిది రోజులలో వీరు రోజూ బతుకమ్మలు చేసి, ప్రతీ సాయంత్రం వాటి చుట్టూ తిరుగుతూ ఆడుతారు. ఆ తర్వాత దగ్గరలో ఉన్న జలాలలో నిమజ్జనం చేస్తారు. చివరి రోజు సద్దుల బతుకమ్మ పండుగ రోజు మగవారంతా పచ్చిక బయళ్లలోనికి పోయి తంగేడు, గునుగు మొదలగు పూలను భారీగా ఏరుకుని వస్తారు. ఆ తరువాత ఇంటిల్లపాదీ కూర్చుని ఆ పూలతో బతుకమ్మను తయారు చేస్తారు.చీకటి పడే సమయంలో స్త్రీలందరూ ఈ బతుకమ్మలను తలపై పెట్టుకుని ఊరిలో ఉన్న పెద్ద చెరువు వైభవంగా ఊరేగింపుగా బయలుదేరుతారు. 'బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో బంగారు బతుకమ్మ ఉయ్యాలో' అంటూ పాటలు పాడుతూ, ఆటలు ఆడుతూ బతుకమ్మలను నీటిలో నిమజ్జనం చేస్తారు. ఉద్యమ స్ఫూర్తిని పెంచిన బతుకమ్మ తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఉద్యమంలో బతుకమ్మ పాత్ర ఎంతో విశిష్టమైంది. ఉద్యమ సందర్భంలో బతుకమ్మతో ఊరేగింపులు చేసిన తెలంగాణ ప్రజలు తమ తమ అస్తిత్వాన్ని సగర్వంగా ప్రకటించుకున్నారు. ఉద్యమ నాయకుల్లో స్ఫూర్తిని పెంచారు. తెలంగాణా రాష్ట్రం ఏర్పడ్డ తరువాత బతుకమ్మ పండుగకు ప్రాధాన్యం మరింతగా పెరిగిపోయింది. ప్రస్తుతం విదేశాలలో కూడా బతుకమ్మ ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నారు. తెలంగాణా ప్రజల పండుగ బతుకమ్మ పండుగ సంబరాలను అందరూ ఆనందంగా జరుపుకుందాం. మన సంస్కృతీ సంప్రదాయాలను మన భావితరాలకు భద్రంగా అందిద్దాం.

అందరికీ బతుకమ్మ పండుగ శుభాకాంక్షలు.

# దుర్గ దేవి

పాఠకులకు దసరా శుభాకాంక్షలు



దుర్గా దేవి  కథ మార్కెండయ మహాపురాణంలోని దేవీ మహాత్మ్యంలో ఉంది. మహిషాసురుడు బ్రహ్మదేవుడు ఇచ్చిన వరం కలిగి ఉన్నాడు, అతను కన్య స్త్రీల ద్వారా మాత్రమే చంపబడతాడు. దాని కారణంగా అతను అహంకారం పెంచుకున్నాడు, ఋషులు, దేవతలను భంగపరచడం ప్రారంభించాడు, అతను దేవతలతో పోరాడాడు. అతను స్వర్గానికి రాజు అయ్యాడు, అతను దేవతలను తన బానిసలుగా చేసుకున్నాడు. దేవతలు అక్కడి నుండి తప్పించుకొని బ్రహ్మదేవునితో వైకుంఠానికి చేరుకున్నారు. విష్ణుభగవానుడు వైకుంఠంలో శివునితో మాట్లాడుతుండగా, దేవతలు విష్ణుభగవానుని సమీపించి, అక్కడ జరిగినదంతా చెప్పారు.అప్పుడు విష్ణుభగవానుడు చాలా కోపంగా ఉన్నాడు, అతని కోపం నుండి, కనుబొమ్మల నుండి ఒక దివ్యశక్తి బయటికి వచ్చింది. అప్పుడు బ్రహ్మదేవుడు, శివుడు, ఇతర దేవతల శక్తులు బయటికి వచ్చి విష్ణుభగవానుడి దివ్య శక్తిలో కలిసిపోయాయి. దివ్యశక్తి దేవీ రూపాన్ని సంతరించుకుంది.వాస్తవానికి  మహావిష్ణువు తప్ప దేవతలు శక్తి కోసం మహాలక్ష్మి దేవిపై ఆధారపడతారు. కాబట్టి మహాలక్ష్మి నిర్దిష్ట రూపంలో శక్తిని నిర్దిష్ట దేవతకు అందజేస్తుంది.మరియు మహాలక్ష్మీ దేవి యొక్క ప్రత్యేక రూపం ప్రత్యేక దేవత యొక్క శక్తిగా చెప్పబడింది.ఇక్కడ శక్తి అంటే శక్తి ప్రదాత అని అర్థం .అలా శక్తి ప్రదాత అయిన శక్తులు వైష్ణవి అనే విష్ణుశక్తిలో కలిసిపోయాయి.నిజానికి శక్తులు మహాలక్ష్మి దేవి అవతారాలు, కాబట్టి శక్తి అవతారాలన్నీ వైష్ణవి శక్తిలో కలిసిపోయి అందమైన దేవి రూపాన్ని పొందాయి.ఆ దేవికి 18 చేతులు ఉన్నాయి .దేవతలు మహిషాసురుడు అనే రాక్షసుడిని వధించమని దేవిని అభ్యర్థించారు. వారు తమ ఆయుధాలను ఆమెకు ఇచ్చారు, హిమవాన్ ఆమెకు సింహాన్ని ఇచ్చాడు. ఆ విధంగా దేవి దేవతల కోరికను అంగీకరించి, మహిషాసురుడిని సంహరించడానికి అతని దగ్గరికి వెళ్ళింది.మహిషాసురుడు దేవి అందాన్ని చూసి తనను పెళ్లి చేసుకోమని అడిగాడు, అయితే దేవి నువ్వు నన్ను పెళ్లి చేసుకోవాలంటే యుద్ధంలో నాపై గెలవాలి అని చెప్పింది. అలా దేవికి, మహిషాసురుడికి మధ్య యుద్ధం జరిగింది.దేవి మహిషాసురుడు, అతని సైన్యాలతో 9 రోజుల వరకు యుద్ధం చేసింది. ఆ విధంగా దశమి రోజున ఆమె మహిషాసురుని సంహరించింది. ఈ దేవి అడ్డంకులను తొలగించేది కనుక దుర్గా అని కూడా పిలువబడుతుంది, ఆమె దుర్గామాసురుడు అనే అసురుడిని కూడా వధించింది, కాబట్టి దుర్గ దుర్గమాసురుని సంహరించిన వ్యక్తిని కూడా సూచిస్తుంది. అదే దేవి మహిషాసురుడిని  సంహరించింది, కాబట్టి ఆమెకు మహిషాసుర మర్ధిని అనే పేరు వచ్చింది.మరియు ఈ దేవి అసలు పేరు మహాలక్ష్మి దేవి, ఈ దేవి యొక్క ఇతర పేర్లు దుర్గ, మహిషాసుర మర్ధిని.

# తిరుపతి లడ్డూ

తిరుమల లడ్డూ వివాదంపై సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును స్వాగతిస్తున్నామని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. ఆయన తన అభిప్రాయాన్ని ఎక్స్ లో ట్వీట్ చేశారు. సుప్రీంకోర్టు నియమించిన సిట్ పై తమకు ఎలాంటి అభ్యంతరాలు లేవని కూడా చంద్రబాబు నాయుడు తాను చేసిన ట్వీట్ లో పేర్కొన్నారు. సత్యమేవ జయతే అని.... దీంతో పాటు సత్యమేవ జయతే అని ఆయన చివర్లో రాసుకొచ్చారు. తిరుమల లడ్డూ వివాదంపై సుప్రీంకోర్టు తాజాగా ఒక సిట్ ను ఏర్పాటు చేసింది. ఇద్దరు సీబీఐ అధికారులు, ఇద్దరు రాష్ట్ర ప్రభుత్వ పోలీసు అధికారులు, ఒకరు కేంద్ర ప్రభుత్వ సంస్థకు చెందిన ఫుడ్ సేఫ్టీ అథారిటీ కి చెందిన ఆఫీసర్ ను సభ్యులుగా నియమించింది.

లడ్డూ ప్రసాదం కల్తీ నెయ్యి వ్యవహారంలో తేలుతున్న నిజాలు:

ఒక డెయిరీ మరో డెయిరీ నుంచి కిలో రూ.355కు ఆవు నెయ్యిని కొనుగోలు చేసి, టీటీడీకి కిలో రూ.319.80కి సరఫరా చేయగలదా? కిలోకు రూ.35.20 నష్టం భరించి పది లక్షల కిలోల నెయ్యి సరఫరా చేసేందుకు ముందుకు వస్తుందా? అసలు స్వచ్ఛమైన ఆవు నెయ్యి కిలో రూ.355 కు రాదు. అలాంటిది



కిలో రూ.355 కు కొని వేల కిలోమీటర్ల రవాణా ఖర్చులు భరించి, టీటీడీకి రూ.319.80కి సరఫరా చేసిందంటే దాని అర్థమేంటి? ఆ డెయిరీ యజమాని స్వామికి పరమ భక్తుడు అయి ఉండాలి లేకపోతే ఆ నెయ్యిలో అన్యపదార్థాల్ని కలిపేసి భారీగా కల్తీ అయినా చేసుండాలి! తమిళనాడులోని ఏఆర్ డెయిరీ సంస్థ టీటీడీకి సరఫరా చేసిన నెయ్యిలో కల్తీ జరిగిందని ఇప్పటికే ఎన్‌డీడీబీ ల్యాబ్ గుర్తించింది. ఇప్పుడు కిలో రూ.355కు కొన్న నెయ్యి రూ.319.80కి సరఫరా చేశారని వెలుగులోకి వచ్చింది. టీటీడీకి దిండిగల్‌లోని ఏఆర్ డెయిరీ ఫుడ్స్ సంస్థ ముమ్మాటికీ కల్తీ నెయ్యే సరఫరా చేసిందనడానికి మరో బలమైన ఆధారం బయటకు వచ్చింది. అసలు ఏఆర్ డెయిరీ సంస్థకు భారీగా నెయ్యి ఉత్పత్తి చేసే సామర్థ్యం లేదు. అది తిరుపతి జిల్లాలోని పునబాక వద్ద ఉన్న శ్రీ వైష్ణవి డెయిరీ స్పెషాలిటీస్ లిమిటెడ్ నుంచి నేతిని కొనుగోలు చేసి తిరుమల తిరుపతి దేవస్థానానికి సరఫరా చేసింది. మరి అలాగని ఆ నెయ్యి వైష్ణవి డెయిరీలో తయారైందా అంటే అదీ కాదు. తిరుపతికి 2,300 కిలోమీటర్ల దూరంలో నెయ్యి మాఫియాకి పేరు గాంచిన ఉత్తరాఖండ్‌లోని రూర్కీ జిల్లాలో ఉన్న భోలేబాబా ఆర్గానిక్ డెయిరీ. అక్కడి నుంచి వైష్ణవి డెయిరీ నెయ్యిని కొనుగోలు చేసింది. దాన్ని తిరుపతికి 500 కిలోమీటర్ల దూరంలోని ఏఆర్ డెయిరీకి ట్యాంకర్లలో సరఫరా చేసింది. అవే ట్యాంకర్లను ఏఆర్ డెయిరీ వేరే ఇన్‌వాయిస్ నంబర్లతో తిరుపతికి పంపింది. భోలే బాబా డెయిరీ నుంచి వైష్ణవి డెయిరీ సగటున కిలో నెయ్యి రూ.355కి కొనుగోలు చేసి ఏఆర్ డెయిరీకి రూ.318.57కి సరఫరా చేసింది. అదే నెయ్యిని, అవే ట్యాంకర్లలో ఏఆర్ డెయిరీ టీటీడీకి కిలో

రూ.319.80కి సరఫరా చేసింది. అంటే వైష్ణవి డెయిరీ ప్రతి కిలో నెయ్యికి రూ.36.43 నష్టాన్ని భరిస్తూ ఏఆర్ డెయిరీకి విక్ర-యించింది. అదే ఏఆర్ డెయిరీ కిలోకి కేవలం రూ.1.23 లాభం వేసుకుని టీటీడీకి సరఫరా చేసిం-దన్నమాట!రికార్డుల్లో మాత్రమే వైష్ణవి డెయిరీ భోలే బాబా డెయిరీ నుంచి కొన్నట్టు, వైష్ణవి డెయిరీ నుంచి ఏఆర్ డెయిరీ కొనుగోలు చేసినట్లు చూపించారు. ఆ రెండు డెయిరీలు కలిసే ఈ దందా నడిపాయని జరిగిన పరి-ణామాల్ని బట్టి చూస్తే అర్థమ-వుతోంది. భోలేబాబా డెయిరీలో డైరెక్టర్లుగా ఉన్న పొమిల్ జైన్, విపిన్ జైన్లే వైష్ణవి డెయిరీ స్పె-షాలిటీస్‌లోనూ డైరెక్టర్లుగా ఉన్నారు. వీరిద్దరూ 2024 జనవరి 18న వైష్ణవి డెయిరీలో డైరెక్టర్లు-గా చేరారు. దీన్ని బట్టి ఈ నెయ్యి సరఫరాలో ఎంత కథ నడిచిందో అర్థమవుతోంది. రూ.355కి కొన్న నెయ్యి రూర్కీ నుంచి తిరుప-తిలోని వైష్ణవి డెయిరీకి, అక్కడి నుంచి తమిళనాడులోని దిండి-గల్‌లోని ఏఆర్ డెయిరీకి అక్కడి నుంచి తిరుపతికి చేరేది. అనేక రాష్ట్రాలు దాటుకుంటూ 3,300 కిలోమీటర్లు పైగా ప్రయాణించి రూ.319.20కి టీటీడీకి చేరింది. అంటే ఎంత పెద్ద మాయాజాలం జరిగిందో అర్థమవుతోంది.

పాలకమండలి పెద్దలు కుమ్మ-క్కవకపోతే ఇంత జరిగేదా? : ఏఆర్ సంస్థ భారీగా కల్తీ చేసిన నెయ్యినే తిరుమల తిరుపతి



దేవస్థానానికి సరఫరా చేసింద-నడానికి ఇంతకంటే నిదర్శనం ఏం కావాలి? అప్పటి టీటీడీ పా-లకమండలి పెద్దలు కుమ్మక్క-వకపోతే ఇంత భారీ కుంభకోణం ఎలా సాధ్యమవుతుంది? ఏఆర్ డెయిరీ టీటీడీకి కల్తీ నెయ్యి సరఫరా చేసినట్లు ఎన్‌డీడీబీ ల్యాబ్ రిపోర్టుల్లో బయటపడిం-ది. దీంతో రాష్ట్ర వాణిజ్య పన్నుల శాఖ ఆ డెయిరీ కార్యకలాపాలపై ఆరా తీసింది. ఆ డెయిరీ ఎక్కడి నుంచి నెయ్యి కొంటోంది, జూన్, జులై నెలల్లో ఆ డెయిరీకి ఎక్కడి నుంచి ట్యాంకర్లు వెళ్లాయి, వాటి ఇన్‌వాయిస్ నంబర్లు, ఏయే టో-ల్‌గేట్ల ద్వారా ట్యాంకర్లు ప్రయా-ణించాయనే దానిపై రాష్ట్ర వాణిజ్య పన్నుల శాఖ కూపీ లాగింది. ఇందుకు సంబంధించిన వి-వరాలన్నీ అధ్యయనం చేసి సర్కార్ కి సమగ్ర నివేదిక సమ-ర్పించింది. ఆ నివేదికలో అనేక విస్తుగొలిపే అంశాలు వెలుగు-లోకి వచ్చాయి. డెయిరీ సంస్థ-లన్నీ కలసి మాఫియాగా ఏర్పడి అప్పటి టీటీడీ పాలక మండలి పెద్దలతో కుమ్మక్కై శ్రీవారి ప్రసా-దాలకు కల్తీ నెయ్యి సరఫరా చే-శారనడానికి ఋజువులు వెలు-గులోకివచ్చాయి. టీటీడీకి నెయ్యి సరఫరాలో ఏఆర్ డెయిరీ అనేక అవకతవకలకు పాల్పడినట్టు వాణిజ్య పన్నుల శాఖ పరిశీలన-లో తేలింది. జూన్, జులై నెలల్లో వైష్ణవి డెయిరీ నుంచి ఏఆర్ డెయిరీకి 5 ట్యాంకర్లు 8 ట్రిప్పుల్లో నెయ్యి సరఫరా చేశాయి. వాటిలో తమిళనాడు రిజిస్ట్రేషన్ నంబర్ కలిగిన నాలుగు ట్యాంకర్లు ఐదు ట్రిప్పుల్లోవైష్ణవి డెయిరీ నుంచి ఏఆర్ డెయిరీకి వెళ్లి అక్కడి నుంచి మళ్లీ తిరుపతికి చేరాయి. ఏపీ26 టీసీ 4779 రిజిస్ట్రేషన్ నంబర్ గల ట్యాంకర్ మాత్రం నేరుగా వైష్ణవి డెయిరీ నుంచి తి-రుపతికి నెయ్యి సరఫరా చేసింది. కానీ ఆ మూడు ట్రిప్పులు కూడా వైష్ణవి డెయిరీ నుంచి ఏఆర్ డెయిరీకి వెళ్లి, అక్కడి నుంచి తిరుపతి చేరినట్టుగా ఇన్‌వా-యిస్ నంబర్లు మార్చారు. కానీ ఆ ట్యాంకర్ మూడు ట్రిప్పు-లు తిరిగినట్టుగా చూపించిన తేదీల్లో పునబాక- దిండిగల్ మళ్లీ దిండిగల్- తిరుపతి మధ్యను-న్న ఏ టోల్‌గేట్‌నూ దాటినట్టు నమోదవలేదు. దీంతో ఆ నెయ్యి

నేరుగా వైష్ణవి డెయిరీ నుంచి తిరుపతి చేరినట్టు నిగ్గు తేలింది. దీన్నిబట్టి ఏఆర్ డెయిరీ తిరుపతికి సరఫరా చేసిన ప్రతి కిలో నెయ్యి బయటి నుంచే కొనుగోలు చేసిందన్న అనుమానాలు బయటపడుతున్నాయి. నెయ్యిని భోలే బాబా డెయిరీలోనే కల్తీ చేశారా లేక వైష్ణవి డెయిరీకి వచ్చాక కల్తీ చేశారా? ఏఆర్ డెయిరీకి వెళ్లాక కల్తీ చేసి పంపించారా అన్నది తేలాల్సి ఉంది. జులైలో వచ్చిన NDDB నివేదికను, సెప్టెంబర్‌లో ప్రభుత్వం వంద రోజులు పూర్తి చేసుకున్న సందర్భంగా ప్రస్తావించారని వివరించారు. నివేదిక రాకముందే CM మాట్లాడినట్లు చెప్పడంలో నిజం లేదని ధర్మాసనానికి వివరించారు.

కానీ పత్రికల్లో ఆయన ఏ ఆధారం లేకుండా తుది నిర్ణయానికి వచ్చినట్లు ప్రదర్శించారని ఆక్షేపించారు. దీనికి సంబంధించిన తేదీలన్నీ తన వద్ద ఉన్నాయని, ఇప్పటివరకు జరిగిన పరిణామాలు రాష్ట్ర ప్రభుత్వ పరంగా తీసుకున్న చర్యలను వివరిస్తూ అఫిడవిట్ దాఖలు చేస్తామన్నారు. ఇది పూర్తి స్థాయిలో విచారణ జరగాల్సిన అంశమని రోహత్గీ అభిప్రాయపడ్డారు. TTD న్యాయవాది సిద్దార్థ లూథ్రా కూడా తాము అన్ని నివేదికలను సూక్ష్మంగా పరిశీలించామని స్పష్టం చేశారు. ఆ రోజు సరఫరా అయిన నెయ్యిని ఒరిజినల్ మ్యానుఫ్యాక్చరర్ ఉత్పత్తి చేయలేదని, సర్వీస్ టాక్స్



నివేదికల ద్వారా ఈ విషయాన్ని గుర్తించామని తెలిపారు.వైవీ సుబ్బారెడ్డిపై ఆగ్రహం: సుబ్రహ్మణ్య స్వామి, సుబ్బారెడ్డి పిటిషన్లు ఒకేలా ఉన్నాయని, ఒకదానిలోని తప్పులు మరో పిటిషన్‌లో యదాతథంగా ఉన్నట్లు చెప్పారు. టీటీడీ ఛైర్మన్‌గా పని చేసిన సుబ్బారెడ్డి ప్రస్తుతం విజిలెన్స్ విచారణ ఎదుర్కొంటున్నారని, దానికి వ్యతిరేకంగా హైకోర్టులో రిట్ దాఖలు చేసిన విషయాన్ని కోర్టుకు చెప్పకుండా దాచిపెట్టారని లూథ్రా ధర్మాసనం దృష్టికి తెచ్చారు. విజిలెన్స్ విచారణను దాచిపెట్టిన వైవీ సుబ్బారెడ్డిపై ఆగ్రహం వ్యక్తం చేసిన కోర్టు, రాజకీయ డ్రామాలకు న్యాయస్థానాలను వేదిక చేయదలచుకోలేదని వ్యాఖ్యానించింది. భక్తుల మనోభావాలతో కూడిన వ్యవహారాన్ని రాజకీయంగా వాడుకోవద్దని సూచించింది. లడ్డూ కల్తీ ఆరోపణలు గంభీరమైనవనే విషయంలో ఎలాంటి అనుమానం లేదని, దానికి నిర్దిష్ట ఆధారం ఉందా? అని జస్టిస్ గవాయ్ ప్రశ్నించారు. అయితే కచ్చితమైన ఆధారాలున్నాయని, జంతు కొవ్వు ఉపయోగించారని, దాన్ని సిట్ కనిపెడుతుందని ప్రభుత్వం తరపు న్యాయవాది రోహత్గీ చెప్పారు. సీఎంకి వ్యతిరేకంగా గ్యాగ్ ఆర్డర్ లేదన్న రోహత్గీ, వాళ్లు కూడా రాజకీయ నేతలే కాబట్టి మాట్లాడుతున్నారని అన్నారు. జులై 16న NDDB ఇచ్చిన నివేదికలో జంతు కొవ్వు ఉన్నట్లు స్పష్టంగా చెప్పిందన్నారు. అయితే అదంతా వెజిటబుల్ ఫ్యాట్ తప్ప జంతుకొవ్వు కాదని సుబ్బారెడ్డి తరపు న్యాయవాది సిబల్ వాదించారు.పిటిషనర్లు లేవనెత్తిన ప్రతీ అంశానికి సమాధానంగా అఫిడవిట్ వేస్తామని, ఏ తేదీలో ఏం జరిగిందో చూపడానికి తాము సిద్ధంగా ఉన్నామని రోహత్గీ స్పష్టం చేశారు. జులై 6, 12 తేదీల్లో వచ్చిన ట్యాంకర్లలోని నెయ్యి కల్తీదని, జులై 4 వరకూ వచ్చిన ట్యాంకర్లను పరీక్షించలేదని TTD న్యాయవాది సిద్ధార్థ లూథ్రా చెప్పారు. ఈ దశలో కల్తీ ట్యాంకర్లను ఎందుకు అనుమతించారని సిబల్ ప్రశ్నించగా,

డిసెంబర్‌లో మీరు ఇచ్చిన కాంట్రాక్టే అని లూథ్రా స్పష్టంచేశారు. కొండపైకి ఎందుకు అనుమతించారని సిబల్ ప్రశ్నించగా పరీక్షలు జరిపేది కొండపైనే కదా అని జస్టిస్ గవాయ్ స్పందించారు. అందరి వాదనలు పరిగణనలోకి తీసుకున్నాక తాము సీబీఐ డైరక్టర్ పర్యవేక్షణలో ఒక స్వంతత్ర దర్యాప్తు బృందాన్ని ఏర్పాటు చేయాలనుకుంటున్నట్లు న్యాయమూర్తి జస్టిస్ గవాయ్ తెలిపారు. సిట్‌లో సభ్యులుగా సీబీఐ నుంచి ఇద్దరు, రాష్ట్ర పోలీసుల నుంచి ఇద్దరు, భారత ఆహార భద్రత, ప్రమాణాల ప్రాధికార సంస్థ (FSSAI) నుంచి ఒకరిని నియమించాలని ఆదేశించారు. సీబీఐ అధికారుల పేర్లను సంస్థ డైరెక్టర్, రాష్ట్ర ప్రభుత్వ అధికారుల పేర్లను ఏపీ ప్రభుత్వం, FSSAI అధికారి పేరును ఆ సంస్థ ఛైర్మన్ ప్రతిపాదించాలని సూచించిన ధర్మాసనం, దర్యాప్తును CBI డైరెక్టర్ పర్యవేక్షించాలని నిర్దేశించింది. తిరుమల లడ్డూ కల్తీ వ్యవహారంపై సుప్రీంకోర్టు పర్యవేక్షణలో విచారణ జరపాలని బీజేపీ నేత సుబ్రమణ్యస్వామి (Subramanian Swamy), వైఎస్సార్సీపీ ఎంపీ వైవీ సుబ్బారెడ్డి (YV Subba Reddy) సహా నలుగురు వేర్వేరుగా దాఖలు చేసిన పిటిషన్లను జస్టిస్ బి.ఆర్. గవాయ్, కె.వి.విశ్వనాథన్‌తో కూడిన సుప్రీంకోర్టు ధర్మాసనం కలిపి విచారణ చేపట్టింది. తొలుత సుబ్రమణ్య స్వామి తరపున న్యాయవాది రాజశేఖర్‌రావు వాదనలు వినిపించారు. ప్రసాదంలోని పదార్థాలు కలుషితమయ్యాయని సీఎం చేసిన ప్రకటన వివాదాస్పదమైందని అన్నారు. ఈ వ్యవహారంపై సుప్రీంకోర్టు పర్యవేక్షణలో విచారణ జరపాలని కోరారు. దీనిపై టీటీడీ, రాష్ట్ర ప్రభుత్వం తరపు సీనియర్ న్యాయవాది సిద్ధార్థ లూథ్రా సమాధానం ఇచ్చారు. గత 50 ఏళ్లుగా కర్నాటక ప్రభుత్వ సంస్థ నందిని నెయ్యి సరఫరా చేస్తుంటే, గత ప్రభుత్వం రాగానే దాన్ని రద్దు చేశారని లూథ్రా చెప్పారు. గతేడాది డిసెంబర్‌లో నెయ్యి కొనుగోలు కోసం టెండర్ ప్రక్రియ నిర్వహించారని, దాని ప్రకారమే ఈ ఏడాది జూన్, జులై నెలల్లో నెయ్యి సరఫరా అయిందని వివరించారు.ఈ ఏడాది జూన్ మొదటి వారం నుంచి జులై 4 వరకు వచ్చిన ట్యాంకర్లలోని నెయ్యిని వినియోగించారని, జులై 6 నుంచి వచ్చిన ట్యాంకర్లను మాత్రం తనిఖీలు జరిపి అనుమానం రావడంతో ఎన్డీ డీబీ (National Dairy Development Board) సహకారం తీసుకున్నట్లు చెప్పారు. జులై 4కి ముందు తయారైన లడ్డూ ప్రసాదంపై భక్తుల నుంచి అనేక పిర్యాదులు రావడంతోనే తనిఖీలు చేశామన్నారు. జూన్ మొదటి వారం నుంచి సరఫరా చేస్తున్న గుత్తేదారే జులైలో కూడా సరఫరా చేశారని, అందువల్లే తనిఖీలు చేసి, అన్ని సంస్థలకు షోకాజ్ నోటీసులిచ్చినట్లు తెలిపారు. ఈ క్రమంలో లూథ్రాకు ధర్మాసనం పలు ప్రశ్నలు సంధించింది. జులైలో నివేదిక వస్తే సెప్టెంబర్‌లో ముఖ్యమంత్రి ఎలా ప్రకటన చేస్తారని జస్టిస్ కేవీ విశ్వనాథన్ ప్రశ్నించారు. ఆధారరహితంగా సీఎం ఎలా బహిరంగ ప్రకటన చేశారని ప్రశ్నించింది. కోట్లాది భక్తుల మనోభావాలతో కూడిన వ్యవహారంపై రెండో అభిప్రాయం తీసుకోకుండా సీఎం మీడియాతో మాట్లాడారని ధర్మాసనం ఆక్షేపించింది. కల్తీ నెయ్యి వాడినట్లు చెప్తున్నారని, ఆ నెయ్యితో తయారు చేసిన లడ్డూలను కూడా ల్యాబ్‌లో పరీక్షించారా? అని ప్రశ్నించింది.

గుజరాత్‌లోని ఎన్డీడీబీ తర్వాత మరేదైనా ల్యాబ్‌తో తనిఖీ చేయించారా అని జస్టిస్ కేవీ విశ్వనాథన్ అడిగారు. ఒకే సంస్థ నివేదికపైనే ఎలా ఆధారపడతారని, ఇంకొన్ని ల్యాబ్‌ల అభిప్రాయం ఎందుకు తీసుకోలేదని ప్రశ్నించారు. అలా ఎందుకు చేయాల్సి వచ్చిందో వివరించిన లూథ్రా, ప్రస్తుతం జరుగుతున్న సిట్ దర్యాప్తులో అనేక విషయాలు వెలుగులోకి వస్తాయని చెప్పారు. టీటీడీ, ప్రభుత్వ వివరణను నమోదు చేసిన ధర్మాసనం, ఈ వ్యవహారంపై మధ్యంతర ఉత్తర్వులు ఇచ్చింది. గత ప్రభుత్వ హయాంలో తిరుపతి లడ్డూల తయారీకి జంతువుల కొవ్వు వినియోగిస్తున్నట్లు ముఖ్యమంత్రి బహిరంగ ప్రకటన చేశారని, ఇలాంటి కల్తీ నెయ్యిని

ఎప్పుడూ ఉపయోగించలేదని టీటీడీ ఈఓ పేర్కొన్నట్లు కొన్ని పత్రికా కథనాలు కూడా చూపిస్తున్నాయని ధర్మాసనం పేర్కొంది. రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిన విధంగా, ఈ విషయంపై విచారణ అవసరం అని కోర్టు పేర్కొంది. దర్యాప్తు ప్రక్రియలో ఉన్నప్పుడు ఎలాంటి ప్రాతిపదిక లేకుండా ప్రజల మనోభావాల్ని ప్రభావితం చేసేలా రాజ్యాంగపరమైన ఉన్నత స్థాయిలో ఉన్న వారు ప్రకటన చేయడం తగదని తాము ప్రాథమికంగా భావిస్తున్నట్లు సుప్రీంకోర్టు మధ్యంతర ఉత్తర్వుల్లో అసంతృప్తి వ్యక్తం చేసింది.దేవుడినైనా రాజకీయాలకు దూరం ఉంచండి: కోట్ల మంది భక్తుల మనోభావాలకు సంబంధించిన వ్యవహారమని, కనీసం దేవుడినైనా రాజకీయాలకు దూరం ఉంచుతారని భావిస్తున్నామని వ్యాఖ్యానించింది. రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రకటన చేయడం, ఆ తర్వాత FIR నమోదవడం, సిట్ ఏర్పాటు చేయడం వంటి పరిణామాల నేపథ్యంలో, ప్రస్తుతం ఏర్పాటు చేసిన సిట్ సరిపోతుందా లేక కేంద్రం నుంచి ఎవరినైనా నియమించాలనే విషయంపై కేంద్ర సొలిసిటర్ జనరల్ (SOLICITOR GENERAL) తుషార్ మోహతా అభిప్రాయాన్ని ధర్మాసనం కోరింది. దీనికి సొలిసిటర్ జనరల్ కొంత సమయం కోరడంతో తదుపరి విచారణను గురువారం మధ్యాహ్నం మూడున్నరకు వాయిదా వేసింది. ఉన్నత పదవుల్లో ఉన్నవారు కొంత సంయమనం పాటించేలా మీ క్లయింట్లకు చెప్పాలని టీటీడీ తో పాటు ప్రభుత్వం న్యాయవాదులకు ధర్మాసనం సూచించింది.

తిరుమల శ్రీవారి లడ్డూ ప్రసాదం కౌంటర్లకు సంబంధించి టీటీడీ కీలక నిర్ణయం తీసుకుంది. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా.. లడ్డూల విషయంలో అక్రమాలకు చెక్ పెట్టేందుకు టీటీడీ చర్యలు మొదలుపెట్టింది. తిరుమలలోని కౌంటర్ల దగ్గర ఎలాంటి ఆలస్యం లేకుండా.. త్వరగా భక్తులకు లడ్డూలను అందిస్తోంది. గతంలో చెప్పినట్లుగానే ఆధార్ ఆధారంగా లడ్డూలను అందిస్తున్నారు.. దీని కోసం ప్రత్యేకంగా స్కానింగ్ మెషిన్లను తీసుకొచ్చారు అధికారులు. టీటీడీ ఐటీ విభాగం.. తిరుమల లడ్డూ ప్రసాదం కౌంటర్‌లలో వేచి ఉండే సమయాన్ని తగ్గించే పనిలో ఉంది. తిరుమలలో లడ్డూ ప్రసాదాలను ప్రస్తుతం ఆధార్ కార్డ్ ఆధారంగా అందిస్తున్నారు. కొండపై కౌంటర్‌లలో ఒక్కో భక్తుడికి రెండేసి లడ్డూల చొప్పున టీటీడీ ఇస్తోంది. దీని కోసం ప్రసాదం కౌంటర్‌లోని కంప్యూటర్‌లో భక్తుల ఆధార్ వివరాలు నమోదు చేస్తున్నారు. ఈ మేరకు ఆధార్ కార్డ్ ల స్కానింగ్ యంత్రాలను అందుబాటులోకి తీసుకొచ్చారు. తిరుమలలో ఉన్న 6 (51 నుంచి 61) లడ్డూ కౌంటర్‌లలో ప్రయోగాత్మకంగా ఈ విధానాన్ని పరిశీలిస్తున్నారు. ఆ తర్వాత మిగిలిన కౌంటర్‌లలో ఈ స్కానింగ్ మెషిన్లను వినియోగించే అవకాశం ఉంది.

టీటీడీ ఐటి విభాగం సహకారంతో భక్తుల ఆధార్ కార్డు నమోదుతో లడ్డూలను విక్రయిస్తున్నారు. లడ్డూలు ఎవరికి ఇస్తున్నారు, దర్శనం చేసుకొని వారు ఎన్ని లడ్డూలు తీసుకొంటున్నారు వంటి విషయాలు నమోదు చేస్తున్నారు. తిరుమల శ్రీవారి దర్శనానికి వచ్చే భక్తులకు ఒక లడ్డూను ఉచితంగా ఇస్తారు.. రూ.50 లడ్డూలు తగినన్ని ఇస్తారు. తిరుమల శ్రీవారిని దర్శించుకోకుండా లడ్డూల కోసం కౌంటర్‌లకు వెళ్లే భక్తుల ఆధార్ వివరాలు తీసుకుని రోజువారీ రెండు లడ్డూలు మాత్రమే ఇస్తారు. టీటీడీ ప్రతిరోజూ 3.5 లక్షల లడ్డూలను భక్తులకు విక్రయిస్తుంటే.. ఇందులో 2.5 లక్షల లడ్డూలు మాత్రమే భక్తులకు చేరుతున్నట్లు గుర్తించారు. మిగిలిన లక్ష లడ్డూలు దర్శనం టోకెన్లు లేనివారు కొనుగోలు చేస్తున్నారని తేలింది. అందుకే టీటీడీ అప్రమత్తం అయ్యింది.. ఈ ఆధార్ విధానాన్ని తీసుకొచ్చింది. అంతేకాదు తిరుమలతో పాటుగా తెలుగు రాష్ట్రాలు, చెన్నై, బెంగళూరు, ఢిల్లీ వంటి నగరాల్లో కూడా తిరుమల లడ్డూ ప్రసాదాలను టీటీడీ అందుబాటులోకి తీసుకొచ్చిన సంగతి తెలిసిందే .


# వార్తా విశేషాలు

## హైడ్రాకు చట్ట బద్ధతతో సర్వాధికారాలు

హైడ్రాకు చట్టబద్ధతతో కూడిన సర్వాధికారాలు కల్పించాలని రాష్ట్ర మంత్రి వర్గం నిర్ణయించింది. ఓఆర్ ఆర్ లోపల ఉన్న చెరువులు, కుంటలు, నాలాలతో పాటు వాటి ఎఫ్ టీ ఎల్ బఫర్ జోన్ల పరిరక్షణ అధికారాలన్నీ హైడ్రాకే అప్పగించింది. అన్ని ప్రభుత్వ శాఖల నుంచి డిప్యుటేషన్ పై 169 మంది అధికారులను, 940 మంది పొరుగు సేవల సిబ్బందిని హైడ్రాలో నియమించడానికి ఆమోదం తెలిపింది. ఇతర శాఖల మాదిరిగానే దీనికి కూడా అధికారాల్లో పూర్తి స్వేచ్ఛను కల్పించింది. గతంలో మున్సిపాలిటీలు, వివిధ శాఖలకు సంబంధించిన అన్ని అంశాలను హైడ్రా కు అప్పగించింది. ఓఅర్ ఆర్ లోపల ఉన్న 27 అర్బన్ స్థానిక సంస్థలతో పాటు .... గ్రేటర్ హైదరాబాదులో ఇటీవల చేర్చిన 51 పంచాయితీలు దీని పరిధిలోకి వస్తాయి. సచివాలయంలో రాష్ట్ర మంత్రివర్గ సమావేశం సుమారు 3 గంటలపాటు సీఎం రేవంత్ రెడ్డి అధ్యక్షతన జరిగింది.

హైడ్రా పై విష ప్రచారం ----- మైనంపల్లి

భాజపా తో కుమ్మక్కు అవుదామని భారాస ప్రయత్నాలు చేస్తోందని మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు విమర్శించారు. భారాస ను భాజపా నమ్మదని, ఆ పార్టీ పని అయిపోయిందని ఎద్దేవా చేస్తూ భారాస పై విమర్శలు గుప్పించారు.



హైదరాబాద్ లోని కూకటిపల్లి లో కొన్ని కాలేజీలు, పెట్రోల్ బ్యాంకులు ఉన్నాయని, వాటిని పేదల పేర్లతో నిర్వహిస్తున్నారని హైడ్రా కమిషనర్ వాటిపై దృష్టి సారించాలని మైనంపల్లి అన్నారు. హైడ్రాపై విష ప్రచారం చేయడం ద్వారా తెలంగాణ ని అల్లా కల్లోలం చేయాలని కేటీఆర్, హరీశ్ రావులు ప్రయత్నిస్తున్నారు. దత్తత గ్రామం కోల్గురు లో కొన్ని ఇళ్లను బుల్డోజర్ల తో స్వయంగా కూల్చి వేయించారు హరీశ్ రావు. బుల్డోజర్లకు అడ్డం పడుకుంటా అని మొసలి కన్నీరు కారుస్తున్నారు. మల్లన్న సాగర్ నిర్వాసితుల గోడు మీకు పట్టదా? అని హైడ్రా బాధితులకు పరిహారం ఇవ్వాలని హరీశ్ రావు డిమాండ్ చేస్తున్నారు. మల్లన్న సాగర్ నిర్వాసితులకు ఇచ్చిన హామీ నెరవేర్చాలని మైనంపల్లి డిమాండ్ చేశారు.

రైతులను పోలీసులతో కొట్టించిన ఘనత కల్వకుంట్ల కుటుంబానికే దక్కింది. మంచి ఉద్దేశంతో హైడ్రా ప్రారంభిస్తే, సోషల్ మీడియాను అడ్డం పెట్టుకుని విష ప్రచారం చేస్తూ తప్పుడు పోస్టులు పెడుతున్నారు. భారాస హయాంలో చెరువులు, కుంటలు, నాళాలు, కబ్జాకు గురయ్యాయి. మొన్నటి అసెంబ్లీ ఎన్నికల్లో భారాస ఖర్చు చేసినట్లు కాంగ్రెస్, భాజపా చేయలేదు. వెంకట్రామిరెడ్డిని మెదక్ ఎంపీ ఎన్నికల్లో పోటీ చేయించి బలి పశువును చేశారు. ఆయన చేత రూ 250 కోట్లు ఖర్చు పెట్టించారు. కమీషన్లు లేకుండా ఏ పనైనా చేశామని కేటీఆర్, హరీశ్ రావు ప్రమాణం చేయగలరా? మేమైతే పేదవారి కోసం ప్రాణాలు ఇవ్వడానికైనా సిద్ధం అని అన్నారు.

కోఠి లోని మహిళావర్సిటీ కి చాకలి ఐలమ్మ
---- హ్యాండ్లూమ్ సంస్థకు కొండా లక్ష్మణ్ పేర్లు



ఐలమ్మ వర్ధంతి సభలో రేవంత్‌రెడ్డి ప్రకటన - బీసీ కమిషన్ సభ్యురాలిగా ఐలమ్మ మనుమరాలు

కోఠి మహిళా యూనివర్సిటీకి చాకలి ఐలమ్మ పేరు పెడతామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రకటించారు.

రవీంద్రభారతిలో మంగళవారం నిర్వహించిన చాకలి ఐలమ్మ వర్ధంతి సభ లో సీఎం పాల్గొని ప్రసంగించారు. తెలంగాణ సాయుధ పోరాటంలో ఐలమ్మ చరిత్ర మరువలేనిదని, ఐలమ్మ స్ఫూర్తితో భూములను కాపాడుతున్నామన్నారు. ఆమె మనుమరాలు శ్వేతను తెలంగాణ మహిళా కమిషన్ సభ్యురాలిగా నియమిస్తున్నట్టు ప్రకటించారు.



అనంతరం ఐలమ్మ కుటుంబసభ్యులను సీఎం రేవంత్‌రెడ్డి సన్మానించారు. కార్యక్రమంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు పొన్నం ప్రభాకర్‌గౌడ్, ఉత్తమ్ కుమార్‌రెడ్డి, శ్రీధర్‌బాబు, ఎమ్మెల్యేలు పాల్గొన్నారు. ఇదిలా ఉండగా గత కేసీఆర్ సర్కారు 2022-23లో కోఠి మహి ళా కాలేజీని వర్సిటీగా అప్‌గ్రేడ్ చేసి 'తెలంగాణ మహిళా విశ్వవిద్యాలయం' పేరును ఖరారు చేసి, 100 కోట్ల నిధులను ప్రకటించింది. రెండేళ్లుగా వర్సిటీ కార్యకలాపాలు కొనసాగుతున్నాయి. తాజాగా ఐలమ్మ పేరును పెడతామని సీఎం ప్రకటించారు . తెలుగు వర్సిటీ పేరు మార్పుపై ఊహాగానాలు వెలువడుతున్నాయి.

కొత్తగా ఏర్పాటైన ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ హ్యాండ్లూమ్ టెక్నాలజీకి కొండా లక్ష్మణ్ బాపూజీ పేరును పెట్టాలని మంత్రి వర్గం నిర్ణయించినట్లు మంత్రి పొంగులేటి తెలిపారు .

---

ఇంద్రకీలాద్రిపై శరన్నవరాత్రి ఉత్సవాలు



విజయవాడ ఇంద్రకీలాద్రిపై దసరా ఉత్సవాలు అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి . ఉత్సవాల సందర్భంగా అమ్మవారి దర్శనానికి భక్తులు భారీగా వస్తున్నారు . అధికారులు భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా తగిన ఏర్పాట్లు చేశారు .

బంధాలు నేర్పే బడి

## వివాహ బంధాల గొప్పతనాన్ని వివరించే కోర్స్

కుటుంబాల్లో బంధాలు, అనుబంధాల గొప్పతనాన్ని వివరించే కోర్సును తెలంగణ మహిళా విశ్వవిద్యాలయం అందరికీ అందుబాటులోకి తెచ్చింది. ఫ్యామిలీ, మ్యారేజ్ కౌన్సిలింగ్  పేరుతో నాలుగేళ్ల క్రితం యువతుల కోసం దీన్ని ప్రారంభించింది. ఈ కోర్సు పూర్తీ చేసిన భార్యాభర్తలు, అత్తాకోడళ్ల మధ్య అపోహలు, విబేధాలు పోగొట్టి, బంధాలు పటిష్టంగా ఉండి, విలువలను వివరించే వ్యక్తిత్వ వికాస నిపుణులుగా మారుతున్నారు. ఏడాది వ్యవధి గల ఈ పీజీ డిప్లొమా కోర్సును చదివేందుకు డిగ్రీ పూర్తి చేస్తే చాలు, వారు అర్హులు. ముందు యువతుల మాత్రమే అనుమతించగా .. ఇప్పుడు అందరికీ ప్రవేశాలు కల్పిస్తున్నారు. అంతే  కాదు ఇప్పుడు ఆన్ లైన్ విధానం కూడా అందుబాటులో ఉంది. ఈ కోర్సును పూర్తీ చేసిన 90 మందికి పైగా ఉపాధి అవకాశాలు పొందారు. ప్రస్తుత కల పరిస్థితులలో ఇటువంటి కోర్సులు ఎంతో అవసరం

---

## మహిళలపై వేధింపులను అరికట్టేందుకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు



వేధింపులపై ఫిర్యాదు చేసేందుకు మహిళలు ధైర్యంగా ముందుకు రావాలని పిలుపునిచ్చారు సీతక్క. సీఐఐ ఇండియన్ వుమెన్ నెట్ వర్క్ ఆధ్వర్యంలో నాయకత్వం అంశంపై నిర్వహించిన సదస్సులో సీతక్క  మాట్లాడుతూ... ఉన్నత స్థానాల్లో ఉన్న స్త్రీలు తోటి వారికి తగిన ప్రోత్సాహం అందించాలన్నారు. గ్రామీణ యువతకు తగిన ప్రోత్సాహం అందించినప్పుడే అభివృద్ధి సాధ్యమవుతుందని చెప్పారు. ఉద్యోగ, ఉపాధి పనులకు వెళ్లే స్త్రీల రక్షణ కోసం ఇటీవల టీ సేఫ్ యాప్ ను పోలీసు శాఖ తీసుకొచ్చిందని సీతక్క చెప్పారు.

---

## ఉద్యోగుల సమస్యలపై దృష్టి సారించండి

పదేళ్లకు పైగా ఏపీ లో పలు ఇబ్బందులు ఎదుర్కొంటూ,  ఏపీలో పని చేస్తున్న 100 మంది తెలంగాణ నాలుగో తరగతి ఉద్యోగులను ఇక్కడకి తీసుకొచ్చేందుకు సీఎం చొరవ చూపాలని, ఉద్యోగుల సమస్యలపై దృష్టి సారించి, వాటిని పరిష్కరించాలని సంఘం ప్రధాన కార్యదర్శి కందూరి రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఇది ఫ్రెండ్లీ ప్రభుత్వమని, ఒకటో తేదీనే ఉద్యోగులకు వేతనాలు ఇచ్చిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. రాష్ట్ర పునర్నిర్మాణంలో తాము కూడా భాగస్వాములమయ్యామన్నారు. ఇటీవల కురిసిన భారీ వర్షాల నేపథ్యంలో సీఎం సహాయ నిధికి ఒక రోజు వేతనం అందజేసినట్లు తెలిపారు పెండింగ్లో ఉన్న ఇతర డిమాండ్లను, తమ ఉద్యోగుల డీఏ లను విడుదల చేయడంతో పాటు ఇతర డిమాండ్లను పరిష్కరించాలని గంగాధర్ కోరారు .

## శ్రీవారిని కనులారా వీక్షించాలనుకుంటున్నారా? ... "కోటి రూపాయల సేవ"

కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీ వెంకటేశ్వర స్వామిని కళ్లారా చూసి, ప్రత్యేక సేవలలో పాల్గొనాలనుకుంటే, అటువంటి వారి కోసం తిరుమల తిరుపతి దేవస్థానం ఓ రోజంతా ప్రత్యేక సేవా దర్శనాన్ని కల్పిస్తోంది . జీవితాంతం ఏడాదికోసారి స్వామిని తనివితీరా కొలవచ్చు. ఈ సేవ ప్రత్యేకతలు ఏమిటో తెలుసుకుందాం.

తిరుపతికి వెళ్లాలనే ఆలోచన రాగానే వెంటనే టీటీడీ వెబ్‌సైట్‌కి వెళ్లి, ప్రత్యేక దర్శనానికి టికెట్లు ఉన్నాయో లేవో చూసుకుంటాం. సర్వదర్శనం, దివ్య దర్శనాలతోపాటు నిత్య, వార పూజలు, ప్రత్యేక సేవలు చాలానే అందుబాటులో ఉన్నాయి. వాటన్నింటిలో ఎంతో విశేషమైనది ఉదయాస్తమాన సేవ.

వైఖానస ఆగమం ప్రకారం నిత్యం శ్రీహరికి ఎన్నో కైంకర్యాలను నిర్వహిస్తారు. ఉదయం సుప్రభాతం నుంచి సాయంత్రం సహస్ర దీపాలంకరణ సేవ వరకూ జరిగే పూజలను కనులారా వీక్షించాలని ఎందరో భక్తులు కోరుకుంటారు. అలాంటి వారి కోసం ఒక్కో సేవలో పాల్గొనేలా విడివిడిగా టికెట్లూ ఉన్నాయి. అవి కాకుండా ప్రత్యేకంగా "కౌసల్యా సుప్రజా రామ పూర్వా సంధ్యా ప్రవర్తతే" అంటూ స్వామి సుప్రభాత సేవలో పాలు పంచుకుని, రాత్రి ఏకాంత సేవ వరకూ శ్రీనివాసుడి సకల వైభోగాలనూ తిలకించే భాగ్యాన్ని ఉదయాస్తమాన సర్వసేవ(యూఎస్ఎస్ఈఎస్ - USSES) రూపంలో టీటీడీ అందుబాటులోకి తీసుకొచ్చింది.

ప్రత్యేకతలు: ఒక వ్యక్తి లేదా సంస్థ.. ఎవరైనా ఈ టికెట్‌ను కొనుగోలు చేసుకోవచ్చు. సంవత్సరంలో ఏదైనా ఒక తేదీని ఎంచుకుని ఏడుకొండలవాడిని దర్శించుకోవచ్చు. ఆ రోజంతా వెంకన్న సేవల్లో భాగం అవ్వొచ్చు. టికెట్ పొందిన భక్తులు ఆ రోజును బట్టి సుప్రభాతం, తోమాల, అర్చన, అభిషేకం, అష్టదళపాదపద్మారాధన, తిరుప్పావడసేవ, కల్యాణోత్సవం, డోలోత్సవం, ఆర్జిత బ్రహ్మోత్సవం, సహస్రదీపాలంకార సేవలను దర్శించొచ్చు. అలా 25 సంవత్సరాలపాటు లేదా జీవితాంతం ఏది ముందయితే అందుకు తగ్గట్టుగా ఈ టికెట్‌ను వినియోగించుకోవచ్చు. ఇందులో భక్తుడితోపాటు ఆరుగురు కుటుంబసభ్యులనూ అనుమతిస్తారు.

కంపెనీ పేరుతో పొందిన వారికి 20 సంవత్సరాల పాటు ఈ అవకాశాన్ని వాడుకునే వీలు ఉంది. ఈ సేవా టికెట్లు పొందిన వారికి స్వామికి అర్పించిన వస్త్రాలూ, ప్రసాదాలూ అందిస్తారు. టికెట్ పొందిన వాళ్లు ఏదైనా కారణం చేత ఆ ఏడాది రాలేకపోతే వారి కుటుంబసభ్యులను ఈ సేవకు పంపొచ్చు. ఇంకా ఒకసారి మాత్రమే కుటుంబసభ్యుల పేర్ల నమోదు, తొలగింపు, మార్పునకు అవకాశం ఉంటుంది. కంపెనీలకు ఎన్నిసార్లైనా మార్పు చేసుకునే అవకాశం ఉంది. టికెట్ తీసుకున్న వ్యక్తి ప్రతి సంవత్సరం లైఫ్ సర్టిఫికేట్‌ను అందించాల్సి ఉంటుంది. అయితే శ్రీవారి సేవల్లో మార్పులతో ఎప్పుడైనా దర్శనాన్ని రద్దు చేసే హక్కు టీటీడీకి ఉంది.

తిరుమల తిరుపతి దేవస్థానం అధికారిక వెబ్‌సైట్‌కి లాగిన్ అయి బుక్ చేసుకోవచ్చు. ఒకరికి ఒకే టికెట్ ఇస్తారు. ఆధార్, పాస్‌పోర్ట్, పాన్‌కార్డు.. ఏదైనా గుర్తింపు కార్డు అప్‌లోడ్ చేయాలి. ఈమెయిల్ ఐడీ, మొబైల్ నెంబర్‌కు టీటీడీ అధికారులు పాస్‌వర్డ్, ఐడీని పంపుతారు. వాటి ద్వారా ఉదయాస్తమాన సేవా టికెట్‌ను పొందొచ్చు.

## ఒక్క దానికే ఎంపికయ్యేలా పాఠశాల విద్యాశాఖ చర్యలు

డీ ఎస్సీ లో అభ్యర్థులు స్కూల్ అసిస్టెంట్ , సెకండరీ గ్రేడ్ టీచర్ పోస్టుల్లో ఏదో ఒక దానికే ఎంపిక అయ్యేలా పాఠశాల విద్యాశాఖ చర్యలు చేపట్టింది . ఇటీవలే డీఎస్సీ ఫలితాలు వెల్లడి అయినప్పుడు వందల మంది అభ్యర్థులు రెండు మూడు పోస్టులకు ఎంపికవుతున్న పరిస్థితి నెలకొంది. ఏదైనా ఒక దాంట్లో వారు చేరితే మళ్ళీ వందల సంఖ్యలో పోస్టులు ఖాళీగా ఉంటాయి. ఈ పరిస్థితిని నివారించేందుకు మొదటి జాబితాలో ఉన్న వారెవరైనా రెండో దానిలోనూ ఉంటే, ఆ పేరును తొలగించి తర్వాత మెరిట్ లో ఉన్న వారిని చేరుస్తామని స్పష్టం చేశారు. ఆ మేరకు సాఫ్ట్ వేర్ ను కూడా సిద్ధం చేశామని తెలిపారు.

జిల్లా గ్రంథాలయ సంస్థలకు చైర్మన్ లను నియమిస్తూ ప్రభుత్వం ఆదివారం ఉత్తర్వులు జారీ చేసింది. సెప్టెంబర్ 26, అక్టోబర్ ఒకటి, మూడు తేదీలతో వేర్వేరు ఉత్తర్వులు ఇచ్చింది. కాంగ్రెస్ నాయకులకు జిల్లా స్థాయిలో ఈ పదవులు కల్పిస్తూ నిర్ణయం తీసుకుంది. ■

---

## ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్

సీఎం రేవంత్ రెడ్డి, రాష్ట్ర మంత్రులు ప్రాతినిథ్యం వహిస్తోన్న నియోజకవర్గాల్లోనే మొదటి దశలో ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ నిర్మించనున్నారు. ఈనెల 11న ఈ స్కూల్స్ నిర్మాణానికి సీఎం, మంత్రులు, ప్రభుత్వంలోని ముఖ్యులు శంకుస్థాపన చేయనున్నట్టు డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క ప్రకటించారు. యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్, కాంప్లెక్స్ లపై ఆదివారం సెక్రటేరియట్ లో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మంత్రులు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, పొన్నం ప్రభాకర్, సీఎస్ శాంతి కుమారి, అధికారులతో రివ్యూ చేశారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ, ఈనెల 11న కొడంగల్, మధిర, మంథని, హుస్నాబాద్, నల్గొండ, హుజూర్ నగర్, ములుగు, ఖమ్మం, కొల్లాపూర్, చాంద్రాయణగుట్ట, మంచిర్యాల, అచ్చంపేట, తిరుమలగిరి (తుంగతుర్తి), పాలేరు, వరంగల్, ఆంథోల్, భూపాలపల్లి, స్టేషన్ ఘన్ పూర్ లో రెసిడెన్షియల్ స్కూళ్ల నిర్మాణానికి శంకుస్థాపన చేస్తామన్నారు. సీఎం, మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపీలు, ఎమ్మెల్సీలు ఈ కార్యక్రమాల్లో పాల్గొంటారని వెల్లడించారు. ■

---

## అమెరికా ఎన్నికల రేసులో కమలాహారిస్ ముందంజ:




అమెరికా అధ్యక్ష ఎన్నికల రేసులో కమలాహారిస్ దూసుకెళ్ళిపోతున్నారు. తాజాగా వచ్చిన సర్వేలో ఆమె ముందంజలో ఉన్నారు. డెమొక్రాట్ అభ్యర్థిగా కమలాహారిస్ ... రిపబ్లికన్ అభ్యర్థి ట్రంప్ బరిలో ఉన్నారు .... నవంబర్ లోనే అధ్యక్ష ఎన్నికలు జరగనున్నాయి. 3 రోజుల పాటు నిర్వహించిన సర్వే సెప్టెంబరు 3 తో ముగిసింది . ఈ సర్వేలో ట్రంప్ కి 40. 48 శాతం అనుకూలంగా రాగా ... కమలకు 46. 61 శాతం అనుకూలంగా ఓట్లు వచ్చాయి. సెప్టెంబర్ తొలి వారంలో నిర్వహించిన సర్వేతో పోలిస్తే కమల ఒక శాతం ఎక్కువ ఓట్లు సాధించింది. ఈ పోటీ ఇలా ఇండగా ... ఈ సారి ట్రంప్ ఓడిపోతే మళ్ళీ పోటీ చేయనని ట్రంప్ వ్యాఖ్యానించారు. ఇటీవల ట్రంప్ హత్యాయత్నం జరిగింది. దీంతో ఆయనపై సానుభూతి పెరిగింది. ఇద్దరిలో ఎవరు? అన్నది నవంబర్ లో తేలనుంది.

■

డీ ఎస్సీ ఫలితాల విడుదల కార్యక్రమం ---- సీఎం రేవంత్

1:3 నిష్పత్తిలో అభ్యర్థుల ధ్రువపత్రాల పరిశీలన




డీ ఎస్సీలో ఎంపికైన వారికి అక్టోబర్ 9న హైదరాబాద్ ఎల్ బీ స్టేడియంలో నియామక పత్రాలు అందజేశామని, కేవలం 55 రోజుల్లో డీ ఎస్సీ ఫలితాలు వెల్లడించామని అన్నారు. అంతే కాదు మరో పది రోజుల్లో నియామక పత్రాలు అందించి, దసరా లోపే అభ్యర్థుల కుటుంబాల్లో పండగ వాతావరణం నెలకొనే-లా చేస్తాం అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. డీఎస్సీ జనరల్ ర్యాంకింగ్ లిస్ట్ ను పలువురు మంత్రులు, విద్యాశాఖ ఉన్నతాధికారులతో కలిసి ఆయన విడుదల చేశారు. 1:3 నిష్పత్తిలో అభ్యర్థుల ధ్రువ పత్రాలు పరిశీలించి తుది నియామకాలు చేపడతారు.

గత ప్రభుత్వం పదేళ్లలో ఒకే ఒక డీఎస్సీ నిర్వహించింది. 7, 857 ఉద్యోగాలనే భర్తీ చేసింది. విద్యారంగాన్ని ప్రక్షాళన చేసి, విద్యను పేదలకు అందుబాటులో ఉంచాలన్న ఆలోచన చేయలేదు. మేం వచ్చాక గత ఫిబ్రవరిలో పోస్టులు పెంచి .. నోటిఫికేషన్ ఇచ్చాం. విద్యకు బడ్జెట్ పెంచాం ఇంకా పెంచుతాం. ఈ రంగంపై పెట్టే ఖర్చును పెట్టుబడిగా .. భవిష్యత్తు తరాలకు ప్రయోజనం కలిగించేదిగా భావిస్తున్నాం. పదేళ్లుగా ఉపాధ్యాయులకు బదిలీలు, పదోన్నతులు కల్పించకపోతే మేం ఆ ప్రక్రియను పూర్తి చేసాం. గ్రూప్ -1 ఫలితాలను కూడా త్వరలో ప్రకటిస్తాం. గ్రూపు ఉద్యోగాలను గత ప్రభుత్వం అంగడి సరుకుగా మార్చగా .. మా సర్కారు టీజీపీ ఎస్సీ ని ప్రక్షాళన చేసింది. అనుభవమున్న నిపుణులైన వారిని నియమించాం. మా ప్రభుత్వం ఏర్పాటైన ఏడాది లోపే 60 వేల నుంచి 65 వేల పోస్టులను భర్తీ చేస్తాం. నిరుద్యోగ సమస్యను పరిష్కరించి .. గతంలో పేరుకు పోయిన చెత్తను ప్రక్షాళన చేస్తూ, పరిపాలన చేస్తున్నాం.

ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీలను వేరు చేసి గురుకులాలను మంజూరు మాత్రమే చేశారు పిట్ట గూళ్ళలో ... కోళ్ల ఫారాల్లో వాటిని పెట్టారు. ఎక్కడా కనీస మౌలిక వసతులు కల్పించలేదు. అందుకే మేం హైదరాబాదును మినహాయించి రాష్ట్రం




లోని ప్రతీ అసెంబ్లీ నియోజక వర్గానికి ఒకటి చప్పున మొత్తం 100 యంగ్ ఇండియా .. ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూళ్లను ఏర్పాటు చేస్తున్నాం. ఆ నియోజక వర్గంలోని గురుకులాలను అక్కడికి చేర్చుతాం. ఒక్కో దాన్ని రూ 100 -- 125 కోట్ల వ్యయంతో 20 -25 ఎకరాల విస్తీర్ణంలో నెలకొల్పుతాం. మొత్తం 10 వేలనుంచి 10, 500 కోట్లు ఖర్చవుతాయి.

రాష్ట్ర వ్యాప్తంగా 26 వేల ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులు తక్కువగా ఉన్నాయి. శౌచాలయాలు లేవని, విద్యార్థులు బారులు తీరారని కొన్ని టివిలు, పత్రికలూ వ్రాసాయి. గత ప్రభుత్వం బాధ్యతా రహితంగా వ్యవహరించడం వల్లే ఈ ఉపద్రవం వచ్చిందని, అన్ని పాఠశాలల్లో వసతులు పెంచడమే మా లక్ష్యం అని సీఎం రేవంత్ రెడ్డి వివరించారు .

# అమెరికాలో విద్యావిధానం

వేమూరి వేంకటేశ్వరరావు



అమెరికాలో విద్యావిధానం గురించి రాయమని శ్రీమతి శాంతి గారు నన్ను చాలా సార్లు అడిగేరు. ఆమె మనస్సులో ఉన్న అంశం "అమెరికా విశ్వవిద్యాలయాలలో ప్రవేశించడానికి మార్గాలు, కిటుకులు ఏమిటి?" అయి ఉంటుందని నేను ఊహించుకుని వాయిదా వేస్తూ వచ్చేను. అమెరికాలో ఉన్నత విద్యావిధానం, ప్రత్యేకించి పరిశోధనకు అవకాశాలు, బాగుండడానికి ముఖ్య కారణం ఇక్కడ లభించే "ప్రాథమిక విద్య" కాదు; ఇక్కడ పరిశోధనల కొరకు పుష్కలంగా ఉన్న ఆర్థిక వనరులు. అందుచేత ప్రపంచంలో ఏ మూల ఒక మేధావి కనిపించినా అతనిని (ఆమెని) డబ్బుతో కొనేసి ఇక్కడ విశ్వవిద్యాలయాల్లో ఆచార్య పదవులకి నియమించడం. నేను అమెరికా వచ్చిన కొత్తలో నాకు తారసపడ్డ ఆచార్యవర్గంలో సింహభాగం ఐరోపా ఖండం నుండి వలసవచ్చిన వారే! అయినా సరే నేను ఈ వ్యాసాన్ని అమెరికాలో ప్రాథమిక విద్య గురించి ముందు చెప్పి తరువాత విశ్వవిద్యాలయాలు, వాటిలో ప్రవేశార్హతలు, అక్కడ చదువుకయే ఖర్చులు గురించి చెబుతాను. ఇక్కడ నేను చెప్పేదంతా నా అనుభవంతో సేకరించిన సమాచారం మాత్రమే! ఇది అమెరికా విద్యావిధానంపై సమగ్రమైన సిద్ధాంత వ్యాసం కాదు. మరొకరి అనుభవం మరొక విధంగా ఉండవచ్చని గమనించగలరు! అమెరికా చాలా పెద్ద దేశం. వైశాల్యంలో భారతదేశం కంటే మూడింతలు పెద్దది. జనాభా మన కంటే మూడింతలు తక్కువ. కనుక దేశం "కిటకిట" లాడుతూ కనిపించదు. వనరులు ఎక్కువ, మంది తక్కువ కనుక ఇక్కడ మజ్జిగ కూడా చిక్కగా కనబడుతుంది. దేశం సుభిక్షంగా, ఐశ్వర్యవంతంగా కనబడుతుంది. అంతేకాదు, అనుక్షణమూ ఉత్తర దక్షిణలతో అవసరం లేకుండా పనులు జరిగిపోతూ ఉంటాయి! ఇటువంటి వాతావరణంలో ప్రతిభ ఉన్న సామాన్యుడు పైకి లేవడానికి అడ్డంకులు తక్కువ. ఇంత పెద్ద దేశంలో విద్యావిధానం మూస పోసినట్లు అన్ని చోట్లా ఒకేలా ఉండమన్నా ఉండదు; అలా ఉండడం మంచిది కాదు కూడా. కానీ స్థూలంగా చూస్తే కొన్ని అంశాలలో దేశవ్యాప్తంగా పోలికలు కనిపిస్తాయి. కనుక నేను రాసేది ఇటువంటి స్థూల దృష్టితో - మా ఊళ్ళో ఉన్న విద్యావిధానాన్ని చూస్తూ, నా అనుభవాన్ని జత చేస్తూ - చెబుతోన్న కథనం ఇది. వివరాల్లోకి వెళితే బోలేడు తేడాలు కనబడవచ్చు! నేను చూసినది, అనుభవించింది రాస్తున్నాను తప్ప ఇక్కడ పద్ధతి ఆక్షేపణీయమా, అనుసరణీయమా అని తీర్మానించడం లేదు. పాఠకులు, ఎవరికీ వారు, ఆ పని చేసుకోగలరనే నా నమ్మకం. నేను ఈ దేశంలో గత 63 ఏళ్ళబట్టి, ఈ ఊళ్ళో గత 50 ఏళ్ళబట్టి ఉంటున్నాను. కనుక ఇది మా స్వగ్రామం అనుకోవచ్చు! మా



ఊరు కేలిఫోర్నియా రాష్ట్రంలో, సేన్ఫ్రాన్సిస్కో నగరం తూర్పు శివార్లలో ఉంది. పేరు పడ్డ "సిలికాన్ వేలీ" మాకు 30 మైళ్ళు దక్షిణాన ఉంది. మాది పెద్ద పట్టణమూ కాదు, పల్లెటూరూ కాకుండా 24 చదరపు మైళ్ళు (3200 ఎకరాలు) విస్తరించి ఉంటుంది. మా ఊళ్ళో 30,000 ఇళ్ళు ఉంటాయి. ఇక్కడ ఇళ్ళ ఖరీదు సగటున ఒకొక్కటి 1.5 మిలియను డాలర్లు ఉంటుంది. ఈ ఊరి ప్రజలలో 70 శాతం మందికి కనీసం BS డిగ్రీ ఉంది. అనగా, ఇక్కడి ప్రజలు విద్యాధికులే. ఈ ఊళ్ళో ఉద్యోగాలకి నాలుగైదు సంస్థలు ఉన్నాయి కానీ ఇక్కడ నివసించేవారిలో సింహభాగం సిలికాన్ వేలీలో పని చేసేవారే! ఈ విధంగా చూస్తే ఈ ఊరు పడకింటి జనకట్టు (bedroom community). వీరి సగటు వయస్సు 41 ఏళ్ళు, సగటు జీతం సాలుకి $180,000/. కేలిఫోర్నియా లో సగటు తలసరి ఆదాయం $79,000 తో పోల్చి చూస్తే మా ఊరు సామంతమైన ఊరే! అమెరికాలో సామంతమైన ఊళ్ళల్లో మా ఊరు 32 వ స్థానంలో ఉంది. ఇదంతా ఎందుకు చెప్పేనంటే ఎక్కడ ధనవంతులు, విద్యావంతులు ఉంటారో అక్కడ చదువులు కూడా బాగుంటాయి. ఇది పరిపూర్ణంగా అర్థం అయితే పాఠశాలలు నడపడానికి డబ్బు ఎక్కడినుండి వస్తుందో తెలుస్తుంది. ఇప్పుడు ఆదాయవ్యయాల మదింపు లెక్క గురించి ఒక మాట!



కేలిఫోర్నియా రాష్ట్రానికి, మేమున్న జిల్లా (ఇక్కడ కౌంటీ అంటారు) కి ఆదాయం మేము కట్టే పన్నులు - ఆదాయపు పన్నులు, ఆస్తి పన్నులు, అమ్మకం పన్నులు, వగైరా. ఖర్చులలో దరిదాపు 48 శాతం విద్యారంగానికి, 28 శాతం ఆరోగ్యరంగానికి, 10 శాతం శాంతి భద్రతలకి ఖర్చు పెడతారు. మరికొన్ని వివరాలు తరువాత! మా ఊళ్ళో - ఊరి మధ్యలో - చెల్లాచెదురుగా 46 పార్కులు ఉన్నాయి. మా ఇంటికి 20 అడుగుల దూరంలో ఉన్న పార్కు 2-3 ఎకరాలు ఉంటుంది. మా ఇంటికి అరమైలు దూరంలో ఉన్న పార్కు 3-4 ఎకరాలు ఉంటుంది. మా ఇంటికి 3 మైళ్ళ దూరంలో ఉన్న మరొక పార్కు సులభంగా 10 ఎకరాలు ఉంటుంది. సాధారణంగా ఈ పార్కులలో నీడనిచ్చే చెట్లు, గడ్డి మైదానాలు, నడవడానికి బాటలు, పిల్లలు ఆడుకోడానికి ఇసక తొట్టెలు (sandboxes), రకరకాల ఆట పరికరాలు (jungle gyms, slides, swings), బాస్కెట్బాల్, బేస్బాల్, టెన్నిస్ ఆటలు ఆడుకోడానికి సదుపాయాలు, మంచినీళ్లు తాగడానికి ఒక కుళాయి, వగైరాలు ఉంటాయి. ఒకొక్క పార్కులో ఒకొక్క రకం సదుపాయాలు! సాయంకాలం అయేసరికి ఈ పార్కులు పిల్లలతో, పెద్దలతో, కిలకిలలాడుతూ కళకళలాడుతూ ఉంటాయి. అన్నీ శుభ్రంగా ఉంటాయి. రాజకీయనాయకుల పిల్లలు, రౌడీలు వచ్చి జులాయి చెయ్యరు. ఈ పార్కులలో పిక్^-నిక్ లు కూడా చేసుకోవచ్చు. పుట్టినరోజు వేడుకలు చేసుకోవచ్చు. మా ఊరికి ఈ పార్కులు పెట్టని ఆభరణం. వీటి సంరక్షణ మా పురపాలక సంఘానిది. మా ఊరిని "పార్కుల పట్టణం" అంటారు. మా ఊరు పురపాలక సంఘానికి చెందిన కచేరీకి ఒక పక్క పోలీస్ ఠాణా, రెండవ పక్క గ్రంథాలయం. ఈ గ్రంథాలయం ఒక అంతస్థు భవనం. నా అంచనా ప్రకారం 30,000 చదరపు అడుగులు ఉంటుంది. ■

# శ్రీ శుక మహర్షి



పాలకుర్తి రామమూర్తి

**సముడై, యెవ్వడు ముక్త కర్మ చయుడై, సన్యాసియై, యొంటి బో**
**వ మహా ప్రీతి నాహో కుమార యనుచున్ వ్యాసుండు జీరంగ వృ**
**క్షములున్ తన్మయతన్ ప్రతిధ్వనులు చక్కం జేసె మున్నట్టి భూ**
**తమయున్ మ్రొక్కెద బాదరాయణి తపోధన్యాగ్రణిన్ ధీమణిన్!**

(భాగవతం అవతారిక - పోతన మహాకవి)



మహాభారతం శాంతిపర్వం ఆరవ ఆశ్వాసంలో ధర్మరాజు శ్రీ శుకుని జన్మవృత్తాంతాన్ని భీష్ముని అడగడం, భీష్ముడు చెప్పడం కనిపిస్తుంది. శుకునికి తండ్రి వేదవ్యాసుడు, తల్లిగా ఘృతాచిని చెప్పుకోవాలి. వేదవ్యాసుడు ఒకసారి శివుని గూర్చి తపస్సు చేసిన సమయంలో శివుడు ప్రత్యక్షమై ఏం వరం కావాలో కోరుకొమ్మని అడుగుతాడు. దానికి పంచభూతాలతో సమానమైన "సత్వం" గలిగిన కుమారుడు కావాలని అడుగుతాడు, వ్యాసుడు. తథాస్తు అంటూ వెళ్ళిపోయాడు శంకరుడు. శంకరుని వరం ఫలితంగా జన్మించిన వాడు శ్రీశుకులు. శుకుడిని వేదములు వేదాంగాలు లాంటి సాంప్రదాయిక విద్యలు నేర్చుకునేందుకు బృహస్పతి వద్దకు పంపిస్తాడు. తండ్రి వేదవ్యాసులవారు సృష్టికి సంబంధించిన రహస్య జ్ఞానాన్ని బోధించాడు.

తదుపరి జనకుని వద్ద తాత్త్వికి రహస్యాలను మోక్షమార్గాన్ని అభ్యసించమని పంపిస్తాడు. శుకుడు రాజప్రాసాదాన్ని చేరగానే ద్వారపాలకులు ఆ విషయాన్ని జనకునికి తెలియచేస్తారు. ఆయన శుకునికి అవసరమైన స్వాగత సత్కారాలతో పాటుగా వసతిని ఏర్పాటుచేసేందుకు తన మంత్రిని నియమిస్తాడు. ఆ మంత్రి కూడా జనకుని అంతరంగాన్ని తెలిసిన వాడు కాబట్టి.. శుకుని పరీక్షించాలనే ఆ రాత్రి శుకునికి అంతఃపురంలో వసతిని ఏర్పాటుచేసి "అతి మనోహరులైన చతురాంగనలను" ఆతని సేవలకై నియమిస్తాడు. వారు కూడా తమ శక్తి కొలది శృంగార హావభావ చేష్టలతో వ్యవహరించి అతనిని సమ్మోహ పరిచేందుకు ప్రయత్నిస్తారు. కాని జితేంద్రియుడైన శుకుడు వారి చేష్టలకు కొద్దిగా కూడా చలించక, అలాగని కోపగించక తనకు నిర్దిష్టమైన కార్యక్రమాలను నిర్వహించి విశ్రమిస్తాడు. దీనిని గమనించిన మంత్రి నివేదికను అనుసరించి ఉదయాన్నే జనకుడు వచ్చి యథావిధిగా శుకుని అర్చించి, సకల మర్యాదలు కావించి అతని

రాకకు కారణాన్ని ప్రశ్నిస్తాడు. శుకుడు కూడా జనకుని గురువుగా సంభావిస్తూ.. సాష్టాంగంగా నమస్కరించి.. అయ్యా! మీ నుండి మోక్షమార్గంలో కొన్ని సంశయాలను నివృత్తి చేసుకునేందుకై, మా తండ్రి అనుమతితో వచ్చాను" దయచేసి సందేహాలను తీర్చండి అని ప్రార్థిస్తాడు. జనకుడు కూడా శుకుని జితేంద్రియత్వాన్ని ప్రస్తుతిస్తూ.. శుకుని సందేహాలను తీర్చి పంపిస్తాడు.

ఇక్కడ మనం ఒక విషయాన్ని గమనించాలి. ఎప్పుడైనా విద్య అనేది లేదా జ్ఞానం అనేది "అర్హత సాధించి, సంపాదించాల్సిందే" కాని తేరగా లేదా ఉచితంగా పొందేది కాదు. ఉచితంగా వచ్చినది ఏదైనా గుర్తింపును పొందదు.వేదవ్యాసుడు సమర్థుడే అయినా తన కుమారుడు మోక్ష విద్యా రహస్యాలను తెలుసుకునేందుకు తాను బోధించక అర్హత కలిగిన జనకుని నియమించాడు. శుకుడు కూడా తన అర్హతలను ప్రదర్శించి జనకుని అంటే గురువును మెప్పించి విద్యను ఆర్జించాడు.

జనక శుక సంవాదంలో ముఖ్యమైనది.. "కథం చ మోక్షః ప్రాప్తవ్యో జ్ఞానేన తపసాథవా" అనే ప్రశ్న. మోక్షసాధనా మార్గంలో ఉత్తమమైనది ఏది? జ్ఞానమా లేక తపస్సా అంటే భగవదుపాసనయా.. ఇది ప్రశ్న. జ్ఞానము అంటే సమగ్రంగా తెలుసుకోవడం. సందేహాలు లేకుండా అనుభవం



కలిగిన వారి వద్ద ప్రశ్నలు అడిగి సమాధానాలు సంతృప్తికరంగా పొందడం వల్ల అక్షర జ్ఞానాన్ని పొందుతాము. ప్రశ్నించడం ముందుగా తెలుసుకోవాలి. తదుపరి దానిని ఆచరణలో పెట్టి పరిశీలించి తనకంటూ ఒక మార్గాన్ని ఏర్పరుచుకోవాలి. ఇది జ్ఞానార్జనా విధానం. తదుపరి.. శమము దమము మొదలైన విద్యలను ఆచరిస్తూ.. జితేంద్రియుడై.. ఏ విధమైన ప్రలోభాలకు లొంగక.. ఒక సమర్థుడైన గురువును ఆశయించి బ్రహ్మతత్త్వాన్ని సమగ్రంగా తెలుసుకోవాలి. అలా తెలుసుకున్న తత్త్వ రహస్యాలను త్రికరణ శుద్ధిగా అంటే మనసా, వాచా, కర్మణా ఆచరణలో పెట్టి, స్వోచిత ("స్వ ఉచిత" తనకు ఉచితమైన) కర్మలను అనుష్ఠిస్తూ, భగవత్ సంకీర్తనలో నిరంతర ధ్యానమగ్నుడు కావాలి. అలాంటివాడు పరబ్రహ్మమును పొందుతాడని చెపుతాడు, జనకుడు. ఇక్కడ చెప్పబడిన "భగవదుపాసన" అనే పదాన్ని గుర్తించాలి. భగవంతుడు అంటే దేవుడు కాడు. దేవుడు అనేది పరిమితమైనది. భావన చేయగలిగిన పరిమితులలో నిలిచిపోయేది. అంతేకాదు.. అది మూర్తిని ఆశ్రయించి వ్యక్తమయ్యేది కాబట్టి అనంతం కాదు.. ఇక భగవంతుడు అనేది అపరిమితము, అవ్యక్తమూ, అనంతమూ కూడా. ఇక ఉపాసన అనేది పూజ, జపము, ఆరాధన లాంటి బాహ్యప్రక్రియలకు అతీతమైనది. నిరంతరం భౌతికంగా ఏ పని చేస్తున్నా ధ్యానం మాత్రం భగవంతునిపై నిలుపుతూ.. అన్ని కర్మల ఫలితాన్నీ భగవదర్పితంగా, కర్తవ్యాలుగా నిర్వహించడం ఉపాసన. ఇలా అన్ని రహస్యాలను బోధించి చివరగా.. "అహం త్వా మనుపశ్యామి యే చాన్యే మనీషిణః".. ఓ శుక యోగీంద్రా! అట్టి యోగ్యతలు పరిపూర్ణముగా నీ యందు ఉన్నవి అంటూ ఆశీ-

ర్వదించి పంపిస్తాడు.

తిరిగి మేరుపర్వతం వద్ద నున్న తండ్రి వద్దకు వచ్చిన శుకుడు ఒకనాడు.. తండ్రితో గూడి వేద విద్యను పారాయణం చేస్తుంటాడు. ఆ సమయంలో ధ్యాన నిష్ఠతో వేదాన్ని ఉచ్చరించే శుకుని కంఠ స్వరం నుండి ఒక గొప్పనైన వాయువు వెలువడి ఆ పర్వతాన్ని "అతలాకుతలం" చేస్తుంది. కుతలం అంటే భూమి. ఈ భూమి క్రింద ఆరు లోకాలు ఉన్నవి. వాటిని "అతల, వితల, సుతల, తలాతల, రసాతల, పాతాల లోకాలు" అంటారు. అతల లోకం నుండి కుతలం దాకా అంటే తలక్రిందు లవడంగా చెప్పుకోవాలి. దానినే సాధారణ భాషలో చెప్పుకుంటే అయోమయం కావడం.. లేదా తలక్రిందులవడంగా భావించాలి.

దానిని గమినించిన వ్యాసుడు.. ఒక ప్రళయం విధంగా వెలువడిన ఆ వాయువును కూడా గమనించకుండా వేదాధ్యయనం చేస్తున్న శుకుని ఆపేయమని ఆదేశిస్తాడు. తండ్రి ఆజ్ఞతో ఆ సమాధిస్థితి నుండి బయటకు వచ్చిన శుకుడు కూడా ప్రకృతిలో జరుగుతున్న మార్పులు గమనించి కారణం అడుగుతాడు. దానికి వ్యాసులవారు.. శుకుని వేదోచ్ఛారణతో అనంతమైన శబ్ద-తరంగాలు వాయురూపంలో వెలువడ్డాయని.. అవి ఏడు వాయువులుగా వాటి స్వభావాన్ని బట్టి ఉంటాయని అప్పుడు వెలువడిన వాయువు పేరు "పరాహము" అని చెపుతూ.. అది మహావిష్ణువు నిశ్వాస రూపమైనదని చెపుతాడు. మిగిలిన ఆరు వాయువులను పేర్కొంటూ.. "ప్రవహమూ, ఆహవహమూ, ఉద్వహము,సంవహము,వివహమూ, పరివహములు" అంటాడు. అలా చెపుతూ నీ యోగసాధన పరాకాష్ఠకు చేరుకున్నదని చెపుతాడు. యమ, నియమ, ఆసన, ప్రాణాయామ, ప్రత్యాహార, ధారణ, ధ్యాన, సమాధి.. ఈ ఎనిమిదింటిని పతంజలి మహర్షి అష్టాంగయోగాలుగా చెప్పాడు. వీటిని సాధించాడు.. కాబట్టే యోగసాధనలో పరాకాష్ఠకు చేరుకున్నాడు, శుకుడు. సాధారణంగా "మూలాధారం, స్వాధిష్ఠానం, మణిపురము, అనాహతము, విశుద్ధి, ఆజ్ఞా, సహస్రారం" ఈ ఏడు చక్రాలను చెపుతారు.. వీటికి అదనంగా నాభిచక్రమని, నిర్వాణ చక్రమనీ యోగులు చెపుతారు. ఈ తొమ్మిదింటినీ అధిగమించిన వాడు శుకుడు. మొదటి ఏడూ సమాధి స్థితికి దారిచూపుతాయి. జహ్ను మహాముని చెప్పిన విధంగా ఎక్కువ మంది యోగులు సమాధి స్థితిలో ఆగిపోతారని.. నిజానికి యోగికి అక్కడి నుండే ప్రయాణం ఆరంభమౌతుందని చెపుతారు. తొమ్మిదవది అయిన నిర్వాణ చక్రాన్ని అధిగమించినవారే ఉన్నతత్వాన్ని పొందుతారని యోగుల ఉవాచ.

ఈ ప్రయాణాన్ని సంపూర్ణంగా సాగించిన వాడు శుకుడు. అలా ప్రయాణిస్తున్న కుమారుని ప్రయాణాన్ని గమనించిన వాడు వ్యాసుడు. అందుకే కుమారుడు అనంత చైతన్యంలో లయమయ్యే ప్రక్రియను తెలుసుకుంటూ పుత్రమమకారంతో.. మహా ప్రీతితో "ఒహో కుమార" అంటూ శుకుని వెంబడించాడని.. అప్పటికే అనంతమైన శక్తిలో లయమైన శుకునికి ప్రతినిధులుగా అడవిలోని వృక్షాలు కూడా ఆ పేరును విని తన్మయతతో ప్రతిధ్వనులు చేసాయని, పద్యంలో భావన చేసారు, పోతనగారు.

తాత్త్విక జ్ఞానం, యోగదర్శనం, తపోదీక్ష శుకునిలో సమత్వాన్ని నింపాయి. "సమత్వం యోగముచ్యతే" అన్నారు. ద్వంద్వాలు సహజమైన ఈ సృష్టిలో సమత్వాన్ని దర్శించడం వల్ల అతనికి స్త్రీపురుష భేదం తెలియదు. అవసరం మేరకు తప్ప కర్మాచరణను చేయని స్థితికి వెళ్ళాడు. తప్పనిసరిగా చేయాల్సిన, చేసిన కర్మల ఫలితాన్నీ భగవదర్పితం చేసే భావనారహిత స్థితికి చేరాడు, శుకులు. అందుకే అతనిని "సముడు"గా పోతనగారు సంబోధించాడు.

నారద మహర్షి వద్ద మోక్షసాధన లాంటి విద్యలు నేర్చి, "వశీకారావస్థను" సాధించిన మహానుభావుడు, శుకుడు. వశీకారావస్థ అంటే భగవద్గీతలో రెండవ ఆధ్యాయంలో చెప్పబడిన స్థితప్రజ్ఞత్వంలో ఉన్నత స్థితి. అతనిని "గోస్వామి"గా కూడా వ్యవహరిస్తారు. "గో" అంటే ఇంద్రి-

యములు. వాటికి స్వామి అంటే.. ఇంద్రియాలపై ఆధిపత్యాన్ని సాధించడం వల్ల అతనిని గోస్వామిగా చెపుతారు. ఈనాడు భావోద్వేగాలపై నియంత్రణను సాధించడంగా చెపుతున్నది కూడా ఇంద్రియ నిగ్రహణగానే భావించాలి.

శ్రీశుకులు సాంసారిక ప్రయోజనాల పట్ల భోగాల పట్ల విరక్తి కలిగిన వాడే కాక చిన్నతనంలోనే తాత్త్వికధోరణి ఒంటబట్టడం మూలంగా సన్యాసిగా మారాడు. పరీక్షిత్తు ముని బాలకుని శాపానుగుణంగా దేహాన్ని విసర్జించాలని నిర్ణయించుకున్నాక ఆయనకు సాంత్వనను ఇవ్వడానికి నారదాది మహర్షులు వచ్చారు. అప్పుడే అక్కడకు వచ్చిన శుకునికి, మహర్షులంతా పరీక్షిత్తుకు భాగవతాన్ని బోధించే బాధ్యతను అప్పగించారు. తన నియమం ప్రకారం ఎక్కడా గోవు పాలుపితికేంత సమయము కూడా నిలవని శ్రీశుకులు భాగవతాన్ని బోధించేందుకు మాత్రం గంగాతీరంలో పరీక్షిత్తు చెంతన ఏడు రోజులు ఉన్నాడు. దీనిని గురు శిష్య సంబంధంగా చెప్పుకోవాలి. అర్హుడైన శిష్యుడు ఆర్తితో ఎదురుచూచిన వేళ, సమర్థుడైన గురువే అక్కడకు చేరుకుంటాడని మన సనాతన సాహిత్యం చెపుతుంది. పరీక్షిత్తు తనకు తక్షకుని ద్వారా మరణం సంభవమని తెలిసాక ఆ మరణాన్ని తప్పించుకోవాలని చూడలేదు.. ఆ సమయాన్ని సద్వినియోగం చేసుకోవాలని భావించాడు. ఫలితంగా శుకుల సందర్శనం.. వారి బోధ తనకు దక్కింది. సమస్య అనుకోకుండా వచ్చింది.. ఆ సమస్యను ఎలా అధిగమిస్తామనే దానికన్నా.. అనివార్యమైన ఆ సమస్య నుండి ఎలాంటి ప్రయోజనాన్ని పొందగలమని ఆలోచించేవాడే ప్రశాంతంగా ఉండగలుగుతాడు. పరీక్షిత్తు చేసింది కూడా అదే.

పరీక్షిత్తుకు చెప్పిన భాగవతాన్ని విన్నవారిలో సూతుల వారూ ఉన్నారు. వారి ద్వారా భాగవతమనే అమృతం ప్రపంచంలో ప్రవహించింది.

పక్కన ఏమి జరిగినా పట్టించుకోనట్టి శుకుడు, అనుపేతుడై ఒక రోజు ఆకాశగంగ మార్గంలో ఒక సరస్సు ప్రక్కన నుండి ఒంటరిగా వెళుతునాడట. అనుపేతుడు అంటే... తనతో ఎవరో రావాలనే భావన, అస్తున్నారనే స్పురణ కూడా లేని వాడు. ఎందుకు? అంటే భయం లేని వాడు కాబట్టి. తనకన్నా భిన్నమైన మరొక వస్తువు ఉన్నదని భావన చేసేవారికి భయం ఉంటుంది. కాని తనలో సమస్త సృష్టినీ, సృష్టి అంతటా తనను చూడగలిగిన స్థితికి చేరిన శుకునికి జగత్తులో ఎక్కడా భిన్నమైనది కనిపించదు. అందుకే ఆయనను అనుపేతుడు అన్నారు. ఆ సమయంలో ఆ సరస్సులో స్నానం చేస్తున్న అప్సరసలు అతనిని చూసి ఏ మాత్రం సిగ్గుపడకుండా అలాగే ఉండిపోయారు. అయితే కాని అదే మార్గంలో తన కుమారునిపై అమితమైన ప్రీతితో "ఓ కుమారా!" అంటూ వ్యాసులవారు ఆర్తితో పరుగులు తీస్తూ వస్తున్నారట. అయితే అలా వస్తున్న వ్యాసుడిని చూసి సరస్సు నుండి వెలువడి అప్సరసలు గబగబా బట్టలు కట్టుకుని, అతడిని చూసి సిగ్గుపడ్డారట. ఇది గమనించిన వ్యాసుడు వారితో, నేను పెద్దవాడిని నన్ను చూచి మీరు బట్టలు కట్టుకుంటూ సిగ్గుపడుతున్నారు. కాని నా కుమారుడు వయసులో ఉన్నవాడు, వాడిని చూచి పట్టనట్లుగా ఉన్నారు కారణం ఏమిటని అడిగితే శుకుడు ఎంత వయసులో ఉన్నా అతను జ్ఞాని.. స్త్రీపురుష భేదభావనను కూడా మనసులోకి రానీయని అతని మనసు అప్పుడే పుట్టిన పసిపిల్లవాడి మనసులాగా స్వచ్ఛమైనది కాబట్టి నిన్ను చూచి సిగ్గుపడినా అతనిని పట్టించుకోలేదని తెలియచేస్తారు.

అలాంటి పంచ భూతతత్త్వాలను తనలో ఇముడ్చుకున్న శ్రీశుకులకు మ్రొక్కెదను అంటూ శుక మహర్షిని ఆశ్వాసిస్తున్నాడు, పోతన.

ఆత్మీయుల జోడింపులు లేదా స్పందనలు దీనిని మరింతగా మెరుగుపరిచేందుకు ఉపకరిస్తాయని విశ్వసిస్తూ..

పాలకుర్తి రామమూర్తి

# బ్రహ్మఖండం

డా.పోచనపెద్ది వెంకట మురళీ కృష్ణ



వేదవ్యాస మహర్షి రచించిన అష్టాదశ పురాణాలలో స్కాంద పురాణం ఒకటి. ఎనభైఎనిమిది వేల ఒక వంద శ్లోకములతో కూడిన ఈ పురాణం పురాణాలలోకెల్లా అతి పెద్దది.
ఈ పురాణం మహేశ్వర, వైష్ణవ, బ్రహ్మ, కాశీ, అవంత్య, నగర మరియు ప్రభాస అనే ఏడు (7) ఖండాలుగా విభజింపబడింది. అందులో మూడవ భాగమైన 'బ్రహ్మ ఖండం' మూడు ఉపఖండాలుగా విభజింపబడింది.
ఇదివరలో మన చైతన్యం సంకల్పబలం పత్రికా పాఠకులకు 'కాశీ ఖండం' అందించిన ప్రముఖ రచయిత శ్రీ పోచనపెద్ది వేంకట మురళీకృష్ణ గారు ఇప్పుడు 'బ్రహ్మఖండం' సమర్పిస్తున్నారు.
పాఠకులు ఈ పురాణ పఠన సదవకాశాన్ని వినియోగించుకుని ఆ పరమేశ్వరుని కృపకు పాత్రులు కాగలరని ఆశిస్తున్నాము.

-ఎడిటర్

మంగళ తీర్థంలో స్నానం చేసాక " ఏకాంత రామ నాధుడు" అను క్షేత్రానికి వెళ్ళి అక్కడ స్నానం చేయాలి. ఆ ప్రదేశంలో సీతారామ లక్ష్మణ హనుమంతులు ఎల్లప్పుడు ఏకాంతగా ఉంటారు. అందు వలన ఆ ప్రదేశానికి ఏకాంత రామ నాధుడు" అని పేరు వచ్చింది. అక్కడే " అమృత బావి" ఉంది. అక్కడ స్నానం చేస్తే వార్ధక్యం , మృత్యు భయం, ఉండదు. పరమేశ్వరుడు అక్కడికి వచ్చిన వారికి శివుడు అమృతాన్ని ఇస్తూ ఉంటాడు.

పూర్వం ఇక్కడ అగస్త్య మహర్షి సోదరుడు తపస్సు చేస్తూ , మూడు కాలాలో శివుని అర్చించే వాడు. ఆశ్రమానికి వచ్చిన వారందరికి కంద మూలాలతో ఆహారం పెట్టేవాడు. ఉదయాన్నే గాయత్రిని ఉపాసిస్తూ, బ్రాహ్మీ ముహూర్తంలో విష్ణువును ధ్యానిస్తూ, సంధ్యా సమయంలో శంకరుని సేవిస్తూ ఉండే వాడు. ఈ విధంగా వేయి సంవత్సరాలు తపస్సు చేసాడు. అయినా

పరమేశ్వరుని దర్శనం లభించలేదు. ఎండాకాలం పంచాగ్నుల మధ్య ఉండి తపస్సు చేస్తున్నాడు. శివుడు వృషభ వాహనా రూఢుడై దర్శన మిచ్చాడు.. అగస్త్య భ్రాత పరమేశ్వరుని ఈ విధంగా స్తుతించాడు.

అగస్త్య భ్రాత కృత శివ స్తుతి------------

నమస్తే పార్వతీ నాధ నీలకంఠ మహేశ్వర
శివరుద్ర మమహా దేవ నమస్తే శంభవే విభో
శ్రీకంఠోమాపతే శూలిన్ భగ నేత్ర హరా&వ్యయ
గంగాధర విరూపాక్ష నమస్తే రుద్ర మన్యవే
అంత కారే కామ శత్రో దేవ దేవ జగత్పతే
స్వామిన్పశుపతే శర్వ నమస్తే శతధన్వినే
దక్షయజ్ఞ వినాశాయ స్నాయూనాం పతయే నమః
నిచేరవే నమస్తుభ్యం పుష్టానాం పతయే నమః
భూయోభూయో నమస్తుభ్యం మహాదేవ కృపాలయ
దుస్తరాత్ భవసింధోర్మాం తారయస్వ త్రిలోచన (25-29)

పార్వతీ నాధా! నీలకంఠా! మహేశ్వరా! శివా! రుద్రా! మహాదేవా! శంభో! శ్రీకంఠా! ఉమాపతీ! శూలా! భగ నేత్రా! హర! అవ్యయా! గంగాధరా! విరూపాక్షా! రుద్రా! మన్యో! అంతకారీ!కామ శత్రూ! దేవ దేవా! జగత్పతీ! పశుపతీ! శర్వా! శతధన్వీ!నీకు నమస్కారం. దక్షయగ్న వినాశకా! స్నాయుపతి! నిచేరవ! పుష్ట పతి! శర్వ! శతధన్వి! నీకు నమస్కారం. దుస్తరమైన ఈ సంసార సముద్రం నుండి రక్షించు" అని అగస్త్య భ్రాత శివుని ప్రార్థించాడు." ఓ అగస్త్యభ్రాతా! గంధమాదన పర్వతం మీద మంగళ తీర్థం ఉంది. అక్కడికి వెళ్ళి స్నానం చేయి మోక్షాన్ని పొందుతావు. సంసార సముద్రంనుండి ముక్తి పొందుతావు" అని శివుడు ఆదేశించి అంతర్ధానమయ్యాడు. అగస్త్య భ్రాత మంగళ తీర్థానికి చేరుకున్నాడు . అక్కడ నియమ పూర్వకంగా మూడు సంవత్సరాలు తపస్సు చేసి, నాలుగవ సంవత్సరం బ్రహ్మ రంధ్రం ద్వారా ప్రాణాలు విడిచి పెట్టాడు. ముక్తి -పొందాడు. అగస్త్య భ్రాత ఇక్కడ అమృతత్వాన్ని పొందడం వలన ఈ తీర్థానికి అమృత వాపి అని పేరు వచ్చింది. శ్రీ రాముడు సేతువు నిర్మించు సమయంలోఇక్కడ కూర్చుని " రావణుని ఎలా సంహరించాలా" అని ఆలోచించాడు. సముద్రపు అలల శబ్దానికి ఒకరి మాట మరొకరికి వినబడటం లేదు. రాముడు కోపంతో సముద్రాన్ని నియమించాడు. రాముడు ఏకాంతంగా రావణ సంహారం కోసం ఆలోచించిన ప్రదేశం కనుక దీనికి " ఏకాంత రామనాధము" అని పేరు వచ్చింది. నేటికి ఇక్క సముద్రం ఎక్కువ అలలు లేకుండా ప్రశాంతంగా ఉంటుంది . ఇక్కడ స్నానం చేసిన వారికి ముక్తి లభిస్తుంది. ఇతర యజ్ఞ యాగాది కార్యాలు చేయక పోయినా, ఇక్కడ స్నానం చేస్తే అమృతత్వాన్ని పొందుతారు .

స్కాంద పురాణంలోని బ్రహ్మ ఖండంలో సేతు మహాత్మ్యంలో " అమృతవాపి ప్రశంస" అను పదమూడవ అధ్యాయం సమాప్తం.

# జ్యోతిర్లింగ యాత్ర

ఆరవది : శ్రీ భీమశంకర జ్యోతిర్లింగం, భీమాశంకర్



డా॥కె.రామానందం

శ్లో॥ యండాకినీశాకినికాసమాజై నిషేవ్యమాణంపిశితాచనైశ్చ
సదైవ భీమాదిపదప్రసిద్ధం తం శంకరం భక్త హితం నమామి॥




మాంసమును తినే యండాకిని, శాకినిక మొ॥ పిశాచినీ సమూహము చేతను, దివ్య పిశాచముల చేతను, పిశాచముల వలే సంచరించు శివజ్ఞాన సంపూర్ణుల చేతను నిత్యము సేవింపబడు వాడు, భక్తుల మేలుకోరునట్టివాడు 'భీమ' అను పదము మొదలు గల శంకరుడు అయిన శ్రీ భీమశంకరునికి నమస్కరించుచున్నాను.

పర్వతారణ్య ప్రాంతంలో నెలకొన్న భీమశంకర జ్యోతిర్లంగం మహారాష్ట్రలో పూణే నగరానికి సుమారు 122కి.మీ దూరంలో ఈ పవిత్రక్షేత్రమందు విరాజిల్లుతున్నది. ఈ మహాశైవక్షేత్రం ప్రశాంతత, పవిత్రత, ఆధ్యాత్మికత వెల్లివిరిస్తున్న పుణ్యక్షేత్రం. రథరూపంలో ఉండడం వల్ల ఈ ప్రాంతానికి రథాచలం అనే పేరు వచ్చింది. అలాగే ఈ అరణ్య ప్రాంతాన్ని డాకిని అని కూడా పిలుస్తారు. అందుకే 'డాకిన్యాం భీమశంకరం' అంటారు.

ఈ క్షేత్రం సముద్రమట్టానికి సుమారు 4000 అడుగులు ఎత్తులో ఉన్నది. ఇక్కడ వాతావరణం ఎంతో ఆహ్లాదకరంగా, ఆరోగ్యప్రదంగా ఉంటుంది. ఎండా కాలంలో కూడా చక్కటి వాతావరణం ఉంటుంది. అందువల్ల వేసవిలో ఇక్కడికి చాలమంది వస్తుంటారు. భీమశంకరుని ఆలయం పచ్చని ప్రకృతి సోయగాల మధ్య భక్తులను ఆహ్వానిస్తుంటుంది. స్వామి ఇక్కడ కొలువై ఉండడానికి వెనుక ఓ కథ చెప్పబడుతుంది. త్రేతాయుగంలో భీమాసురుడనే రాక్షసుడు సహ్యాద్రి పర్వతాలపై తన తల్లి కర్కటితో కలిసి జీవిస్తూ ప్రజలను పీడిస్తుండేవాడు. ఈ కర్కటి అనే రాక్షసి పుష్కసి`కర్కటుల కుమార్తె. లేక లేక పుట్టిన కూతురిని ఎంతో గారాబంగా పెంచసాగారు. ఆమెకు యుక్త వయస్సు రాగానే విరాధునికి ఇచ్చి పెళ్ళి చేసారు. శ్రీరామునితో జరిగిన యుద్ధంలో మరణించగా, కర్కటి తన తల్లి తండ్రులను

చేరుకుంది. ఒకరోజు అగస్త్యున్ని శిష్యుడైన సుదీక్షణుడు భీమానదిలో స్నానం చేస్తుండగా, కర్కటి తల్లి తండ్రులు అతన్ని కబళించేందుకు ప్రయత్నించి, ఆ ముని శాపానికి గురై భస్మమయ్యారు. తల్లితండ్రులను కోల్పోయిన కర్కటి అనాథగా మిగిలింది. అనాథగా సహ్యాద్రి పర్వతాలపై తిరుగుతున్న కర్కటిని చూసి మోహావేశుడైన రావణుని సోదరుడు కుంభకర్ణుడు, ఆమెను బలాత్కరించి లంకా నగరానికి వెళ్ళిపోయాడు. ఫలితంగా కర్కటి గర్భవతి అయి భీమాసురునికి జన్మనిచ్చింది. ఒకరోజు అతని తల్లి దగ్గరకు వచ్చి నీకథేమిటని అడిగాడు. కర్కటి జరిగిన వృత్తాంతాన్నంతా కొడుక్కి చెప్పింది.

తన తల్లి కథను విన్న భీమాసురుడు, దీనంతటికీ కారకుడు రామావతారం ధరించిన విష్ణువేనని, విష్ణువుపై తన పగను తీర్చుకోవాలని, వేయి సంవత్సరముల పాటు బ్రహ్మ గురించి తపస్సు చేసి వరాలను పొందాడు. పట్టరాని ఆవేశంతో స్వర్గలోకంపై దండెత్తి, ఇంద్రుని ఓడిరచి స్వర్గలోక సింహాసనాన్ని అధిష్టించాడు. ఇంద్రుడు మేరుపర్వతంపై తలదాచుకున్నాడు.



దిక్పాలుకులంతా తలొక దిక్కుకు పారిపోయారు. అనంతరం భీమాసురుడు కామరూపదేశరాజైన సుదక్షుణుని ఓడిరచి భార్యా సమేతంగా అతడిని కారాగృహంలో బంధించాడు. అపర శివభక్తులైన ఆ రాజదంపతులు నిత్యం మానస గంగాస్నానం చేస్తూ ఇసుక లింగాన్ని చేసుకుని ఆరాధించసాగాడు. వారి పూజలను చూసిన భీమాసురుడు, ఈ శివలింగం మిమ్మలను రక్షిస్తుందా? అంటూ వారిపైకి కత్తిని విసురుతాడు. ఆ కత్తి పార్థివలింగాన్ని తాకిన వెంటనే కోటి సూర్యప్రభలతో స్వామి జ్యోతిర్లింగంగా ఆవిర్భవించి తన మూడవ కంటితో భీముని రాక్షస సైన్యాన్ని భస్మపటలం చేసాడు. సుదక్షిణుడు పరమశివునికి ప్రణమిర్లి, దుష్టుల బారినుంచి ప్రజలను కాపాడడానికి, అక్కడే నివాసముండమని వేడుకున్నాడు. బ్రహ్మాదిదేవతలు, గాన గంధర్వులు, మునులు, అస్సరసలు వచ్చి శివుని అదేవిధంగా ప్రార్థిస్తారు. పరమశివుడు అందుకు అంగీకరించి భీముని పేరు కూడా కలుపుకుని అక్కడే భీమశంకరుడు అనే పేరుతో జ్యోతిర్లింగం రూపంలో డాకిని శిఖరాగ్రమున ఉండిపోయాడు. భీమాసురుని సంహారం అనంతరం ఆ అసురుని భార్యలైన శాకిని, డాకినిలు ఆ పరమేశ్వరుని క్షమాబిక్ష వేడుకొనగా భక్తవశంకరుడు ఈ క్షేత్రంలో వారు నిర్భయంగా సంచరిస్తూ,

తనని పూజిస్తూ జీవనం గడుపగలరని, తన పేరుతో పాటు వారి పేర్లను కూడా భక్తులు ఎల్లవేళలా పలుకుతూ ఉంటారని ఆశీర్వదించాడట. ఆకారణం చేతనే ఈ అరణ్యప్రాంతాన్ని 'ఢాకినీ' అని ఈ జ్యోతిర్లింగం "డాకిన్యాం భీమశంకరం"గా పిలువబడుతుందని అంటారు. పరమేశ్వరుని చేత భస్మీపటలం కావింపబడిన రాక్షసమూకల భస్మరాసులు కాలక్రమంలో నేలపై ఔషధీ మొక్కలుగా ఏర్పడి, భక్తుల రోగాలను నయం చేస్తున్నాయని ఇక్కడ ప్రచారంలో ఉంది. దేవాలయ ప్రాంగణములో అనేక మూలికలు, ఓషదులు అమ్ముతారు. ఆయుర్వేద వైద్యులు చాలామంది దేశంలోని అన్ని ప్రాంతముల నుంచి ఇక్కడకు వచ్చి ఇక్కడ లభించే మూలికలను తీసుకుని వెడుతుంటారు.

ఈ జ్యోతిర్లింగోద్భవం గురించి మరో కథ ప్రచారంలో ఉంది. పూర్వం ఇక్కడ భలేరావ్‌లకడ్‌హొరా అనే కట్టేలు కొట్టి జీవించే మనిషి ఉండేవాడు. ఒకరోజు అతడు ఒకచోట కట్టెలు కొడుతున్నాడు. అంతలో అతని చేతిలోని గొడ్డలి నేలను తాకిందంట. అక్కడ నుంచి రక్తం ప్రారంభించి ప్రవహించి సాగింది. ఆ విచిత్ర దృశ్యాన్ని అతనితో పాటు అక్కడి వాళ్ళందరూ చూస్తుండగా అక్కడికి ఒక గోవు వచ్చింది. ఆ గోవు పొదుగు నుండి ఆ రక్తధారలపై పాలు కారడం ప్రారంభించాయి. వెంటనే రక్త ప్రవాహం ఆగిపోయిందట. అక్కడే శివుడు జ్యోతిర్లింగరూపంలో ఉద్భవించాడట.ఇదంతా తమ కనులారా తిలకించిన ఆ ప్రాంత ప్రజలంతా మహాదానందంతో ఆ శివలింగానికి ఆలయం నిర్మించి, భక్తిశ్రద్ధలతో పరమేశ్వరుని పూజింపసాగారంటారు. వేరొక కథనం ప్రకారం గిరిజనుల నాయకుడైన బిల్, ఇక్కడి జ్యోతిర్లింగాన్ని కనుగొని ప్రప్రథమంగా ఇక్కడ దేవాలయం నిర్మించాడు.




ఈ ఆలయం అతి ప్రాచీనమైనది. నల్లరాతిలో నిర్మించబడినది. గంభీరంగా గోచరించే ఈ ఆలయాన్ని పదమూడవ శతాబ్దం ద్వితీయార్థంలో వినాయకరావు బిడే అనే రాజు నిర్మించాడని చరిత్ర. అనంతరం 18వ శతాబ్దంలో నానాపడ్నావిస్ అనే భక్తుడు ఈ ఆలయాన్ని పునర్నిర్మిణాం చేసాడు. భీమశంకరానికి వేళ్ళేదారి రాళ్ళరప్పలతో, మెట్ట పల్లాలతో ఉంటుంది. బంగారు కలశంతో మెరుస్తూ భీమశంకర ఆలయం భక్తులను ఆహ్వానిస్తుంటుంది. ఈ స్వయంభుఆలయం నేలమట్టానికి మరింత దిగువున ఉంది. మెట్లు దిగి ఆలయంలోకి వెళ్ళాలి. పూజలు అయిదు గంటలనుండి రాత్రి

9.00 గ॥ల వరకు జరుగుతాయి. పూజారులు అభిషేకాలు చేయిస్తారు. తెల్లవారుజామున జరిపే అభిషేకంలో పాల్గొనడం ఒక దివ్యానుభూతి. ఇక్కడి శివలింగాన్ని భక్తులు ముట్టుకొని స్వయంగా కూడా అభిషేకం చేసుకోవచ్చు. ఆలయం రాత్రి వరకు తెరిచి ఉంచినా గర్భాలయాన్ని మధ్యాహ్నం మూడుగంటలు తదనంతరం మూసి ఉంచితారు. (సోమవారము, అమావాస్యలలో తప్ప) ఈ ఆలయ శివలింగం అర్ధనారీశ్వర రూపంలో ఉంటుంది. అంటే సగభాగం శివుడు, సగభాగం పార్వతీ స్వరూపాలుగా భక్తులు నమ్మకం. ఈ భీమశంకర లింగంపై భాగాన ఒక చీలిక కనబడుతుంది.

ఈ ఆలయ ప్రాంగణంలో అయిదు మణుగల బరువుండే ఒక పంచలోహ గంట ఉంది. ఈ గంటను 1721 సం॥లో పోర్చుగీసు దేశం నుంచి తెప్పించారని అంటారు. ఆ గంటను మోగించినపుడు వెలువడే శబ్దప్రకంపనలు చుట్టుప్రక్కల గ్రామవాసులు వినగలుగుతారట. ఇక్కడ కమలజ అనే దేవీ దేవాలయం ఉంది. ఈ దేవిని బ్రహ్మదేవుడు కమలాలతో పూజించాడట.



అందుకే ఈ దేవతకు 'కమలజ' అనే పేరు వచ్చింది. ఈ క్షేత్రమందు శివరాత్రి ఉత్సవాలు అత్యంత వైభవంగా జరుగుతాయి. ఈ ఉత్సవాలలో పాల్గొనుటకు చుట్టుపక్కల ప్రాంతాల నుంచి జనం తండోప తండాలుగా వస్తారు. కార్తీకమాసంలో కూడా భక్తులు సంఖ్య హెచ్చుగా ఉంటుంది.

భీమశంకర జ్యోతిర్లింగ దేవాలయాన్ని నల్లరాతితో నిర్మించారు. చత్రపతి శివాజీ మరియు అతనితో బాటు రాజారామ్ అనే ఈ ప్రాంతంలోని మరో ప్రముఖుడు ఈ దేవాలయాన్ని అనేక పర్యాయములు దర్శించి భక్తి శ్రద్ధలతో పూజలు చేసేవారట. ఈ దేవాలయ ప్రశాంత వాతావరణం చాలమంది మత గురువులును ఆకర్షించింది. సమర్ధ రామదాసు, జ్ఞానేశ్వర మహారాజు వంటి ప్రముఖ మహారాష్ట్ర సంత్‌లు మతగురువులు ఇక్కడ నివసించునట్లు తెలుస్తోంది. ఇప్పటికీ ఎందరో సంత్‌లు, ఆధ్యాత్మిక మతగురువులు ఈ ఆలయానికి వస్తూ ఉంటారు. భీమాసురుని సంహరించిన అనంతరం పరమేశ్వరుడు సహ్యాద్రి పర్వత శిఖరంపై విశ్రాంతిగా కూర్చుని ఉండగా ఆయన శరీరం నుండి జాలువారిన చెమట బిందువులు ప్రవాహంగా ఏర్పడినవట. ఆ ప్రవహమే 'భీమారథి'గా పిలువబడుతున్నది. ఆ నదే పండరీపుర పాండురంగ విఠలుని ఆలయం వద్ద చంద్రవంక ఆకారంలో మలుపు తిరుగుతున్న కారణంగా భీమానది పుండరీపురంలో 'చంద్ర భాగానది'గా పిలువబడుతుందని పెద్దలు చెబుతారు.

కొన్ని శతాబ్దాల వెనుక భీమేశ్వరుని అర్చించుటకు పాతాళ-

లోకం నుంచి అసురులు ఇక్క-డికి వచ్చేవారట. మానవులు, దేవతలే కాకుండా రాక్షసులు కూడా పూజించిన మహిమాన్విత జ్యోతిర్లింగ దేవుడు ` భీమశం-కరుడు. భీమేశ్వరుడిని పూజిస్తే సకల చింతలు తొలగిపోతాయని, కోరిన కోరికలన్నీ నెరవేరుతాయ-ని, జీవితం సుఖమయం అవు-తుందని, భీమశంకరుడు మోక్ష-ప్రదాత అని భక్తులు విశ్వసిస్తారు. భక్తులను ప్రాపంచిక విషయాల నుంచి దూరం చేసి పవిత్ర ఆధ్యా-త్మిక వాతావరణంలోనికి ఆహ్వా-నించే శక్తి ఈ క్షేత్రానికి ఉంది.

ఈ ఆలయానికి సుమారు మూడు కిలోమీటర్ల దూరంలో దట్టమైన అడవి, మధ్య గుప్త భీం ఉంది. ఇదే భీమానది. ఇక్కడి భీమాసురుడు ఎవరికీ తెలియ-కుండా దాక్కున్నాడనీ అందుకే ఈ నదిని 'గుప్త భీమానది' అని పిలువబడుతుంది. ఇచ్చటకు వెళ్ళే మార్గమంతా దుర్గంధంతో కూడుకుని ఉంటుంది. ఔత్సా-హికులు రెండు గంటల వ్యవ-ధిలో చూచి తిరిగి రావచ్చును. ఆలయానికి ఒక కిలో మీటరు దూరంలో బాంబేపాయింట్ అనే ప్రదేశం ఉంది. ఈ కొం-డప్రాంతం నుంచి చూసినపు-డు సహ్యాద్రికొండలు అత్యంత రమణీయంగా కానవస్తాయి. బ్రహ్మదేవుని చేత కమలాలతో పూజింపబడిన కమలజ దేవి మందిరం, గుప్త భీమేశ్వరు-డు, పాపనాశిని, జాబాలిఋషి ఆశ్రమం, అంజనీ దేవి ఆలయం, హనుమంతుని చెరువు, గోరఖ-నాథుని ఆశ్రమం చూడదగినవి. ఇచ్చట 108 తీర్థాలు ఉన్నాయం-టారు. ఈ తీర్థాలను గుర్తించడం కష్టం. ఈ తీర్థాలలో సర్వ తీర్థం, జ్ఞాన తీర్థం, మోక్ష తీర్థం, పాప మోచన తీర్థాలు ప్రధానమైనవి.

భీమశంకరలింగం మకరరా-శి వారి పూజాలింగం. ఈ రాశి అధిపతి శని. ఇది గురునికి నీచ, కుజునకు ఉచ్చ. తెలిసో తెలియకో చేసిన దోషాల నుంచి విముక్తికి గాను భీమశంకర దర్శనం మంచిది. ''యం డాకినీ శాకినికా సమాజై....'' అనే శ్లో-కాన్ని పారాయణం చేయడం, శనివారం రోజున నల్ల నవ్వులు, నల్ల వస్త్రాలు దానమివ్వాలి. అవిటి వారికి, ముసలివారికి వస్త్రదానం చేయడం ఉత్తమం. భీమాశంకర్‌లో ఉండటానికి వసతులు నామమాత్రం. మహా-రాష్ట్ర టూరిజం డెవలప్‌మెంట్ కార్పొరేషన్‌వారి అతిథిగృహం ఆలయానికి కొంచెం దూరంలో ఉంది. కొన్ని రిసార్ట్‌స్‌లో భోజన వసతి సౌకర్యాలు లభి-స్తాయి. కొందరు స్థానికుల ఇళ్ళ-ల్లోనే యాత్రికులకు గదులు అద్దెకు తీసుకుని ఉంటారు.

ఈ క్షేత్రాన్ని పూణే నుంచి బస్సులో 122 కి.మీ॥ ప్రయాణిం-చి, ఈ జ్యోతిర్లింగాన్ని దర్శించు-కుని రాత్రికి పూణే చేరుకుంటారు. పూణే రైల్వేస్టేషన్‌కు దాదాపు 2 కి.మీ దూరంలో ఉన్న శివాజిన-గర్ బస్టాండ్ నుండి భీమాశంక-ర్‌కి ప్రతిగంటకు బస్సు సౌకర్యం కలదు. మొదటి బస్సు ఉ.5.15 ని॥లకు బయలుదేరును. భీమా-శంకర్ బస్సెక్కి సుందర ప్రకృతి ఒడిలో ప్రయాణించి ఈ క్షే-త్రాన్ని చేరవచ్చు. భీమాశంకర్ ఆలయం బస్‌స్టాండ్ నుంచి ఒక కి.మీ దూరంలో ఉంది. పర్వత-లోయల్లో నిర్మించిన మెట్ల ద్వారా భీమాశంకర్ ఆలయం చేరు-కోవచ్చును. దారిలో పూజాసా-మాగ్రిని అమ్మే షాపులు, చిన్న చిన్న హోటళ్ళు కనిపిస్తాయి. ఈ భీమశంకర క్షేత్ర సందర్శనం జీవితంలో ఆధ్యాత్మికానందాన్ని కలిగిస్తుంది. భీమశంకర జ్యోతి-ర్లింగ మహిమను విన్నంత మా-త్రమునే అభీష్టములన్నీ నెరవేర తాయి. సంకటములు తొలగిపో-వును.

ఓం నమశ్శివాయ

# అనుబంధం

పెండ్యాల నళినీకుమార్



వంశీ ఇంట్లోకి అడుగుపెడుతూనే ఎదురుగా గోడకు వేలాడుతున్న ఫోటో చూసి వస్తున్న దుఃఖాన్ని ఆపుకుంటూ తలదించుకుని అలాగే నిలుచున్నాడు.

కంటి నుండి చెంపల మీదుగా కన్నీరు కారుతోంది. వెనకాలే వచ్చిన మాధవ, తమ్ముడి భుజంపై చేయి వేయగానే ఇక దుఃఖం ఆపుకోలేక బావురుమన్నాడు వంశీ.

"ఊరుకోరా తమ్ముడు ఏం చేస్తాం ఎప్పటికైనా అందరం పోవలసిన వాళ్ళమే. కొంచెం ముందు వెనుక అయినా ఆవిడ చాలా అదృష్టవంతురాలు. 80 సంవత్సరాలు హాయిగా తన పని తను చేసుకుంటూ పువ్వులా వెళ్ళిపోయింది. అంత మంచి మరణాన్ని ప్రసాదించిన దేవుడికి మనం కృతజ్ఞతలు చెప్పాలి. సరే పద లోపలికి వెళ్దాం" అంటూ తమ్ముణ్ణి లోపలికి తీసుకొని వచ్చాడు మాధవ.

ఇంతలో వాళ్ళిద్దర్నీ రావడం చూసి వాళ్ళ అమ్మ వసుధ, చెల్లి ముకుందా వచ్చారు. వాళ్ళ అమ్మ "మీ కోసమే చూస్తున్న! ఏంటిరా, లేటుగా వచ్చారు? "అంటూ ఉండగా ముకుంద వారి ఇద్దరికీ మంచినీళ్లు తెచ్చి అందించింది. మౌనంగా నీళ్లు అందుకుని తాగుతూ ఆ ఫోటో కేసి చూస్తున్న వంశీకి చిన్నతనం అంతా కళ్ళముందే కదలాడింది.

'వేసవి సెలవులు ఇచ్చారేమో పిల్లలందరూ చేరి ఒకటే ఆటలు పెద్ద ఇల్లు ఇంటి ముందు వెనుక బోలేడు ఖాళీ స్థలం. ఇంక ఆటలకి హద్దు అదుపు లేదు, ఒకటే పరుగులు అరుపులు.

ఇంతలో జానకమ్మ గారు ఇంట్లో నుంచి గబగబా వచ్చి "ఒరేయ్! వెధవల్లారా! ఆ చావడి దగ్గరికి మాత్రం వెళ్ళకండి. మడిబట్ట ఆరేసుకున్నాను" అంటూ చెప్తున్నా ఎవరికైనా వినిపిస్తేనా? ఆవిడకి కోపం వచ్చి "ఒరేయ్! రాముడు, అక్కడ జువ్వ పట్టుకు రారా" అని పాలేరుని పిలిచింది. "రెండు తగిలిస్తే గాని మాట వినరు" అంటూ ఒక్క అరుపరిచింది. అమ్మమ్మ ఎక్కడ కొడుతుందో అని పిల్లలు అందరూ పారిపోయారు.

ఇంకా 'అమ్మమ్మ వంట ఎంత బాగా చేస్తుందో.' "ఏం చేసిందో ఈరోజు" అనుకుంటూ పిల్లలందరూ ఆకలి ఆకలి అని చుట్టూ చేరారు అమ్మమ్మ చేసిన ముద్దపప్పు, ఆవకాయ చారెడు నెయ్యి పోసి ముద్దలు కలిపి అందరికి తినిపించేది.

"అమ్మమ్మ, ఎంత బాగా రుచిగా చేశావు ఎంత తిన్నా తినాలి అనిపిస్తుంది" అంటూ లొట్టలు వేసుకుంటూ తినేవాళ్లు.

అలుపు సొలుపు లేకుండా ఏదో ఒక పని చేస్తూనే ఉండేది జానకమ్మ. ఆవిడకి ఒకత్తే కూతురు కావడంతో కూతురిని తమ్ముడికే ఇచ్చి పెళ్లి చేసింది. తమ్ముడు సుందరం కూడా అక్క దగ్గరే ఉంటూ వ్యవసాయం చేసుకుంటూ ఉంటున్నాడు. వసుధ సుందరం కి ఇద్దరు అబ్బాయిలు, ఒక అమ్మాయి పెద్దవాడు మాధవ రెండోవాడు వంశీ , అమ్మాయి ముకుంద.

జానకమ్మ గారి భర్త కాలం చేశాక బాధని మర్చిపోవడానికి అన్ని బాధ్యతలు తనే తీసుకుని కాలం గడుపుతోంది.

ఆవిడకి కృష్ణుడు అంటే ఎంతో భక్తి. ఆ భక్తి వల్లే మనవలకి మాధవ వంశీ అని పేర్లు పెట్టుకుంది. వసుధకి అమ్మతోనే ఉండటంతో ఏ చీకు, చింత లేదు. అన్ని తల్లి చేస్తూ ఉంటే వెనకాల సాయం చేయడం తప్ప వేరే ఆలోచన ఆమెకి ఉండేది కాదు.

ఇక సాయంత్రం అయ్యేసరికి అమ్మ చేసిన జంతికలు మరమరాల ఉండలు పూతరేకులు అన్ని పిల్లలకు పెట్టేది. అన్ని తిన్న పిల్లలు రాత్రి 8 ఎప్పుడు అవుతుందా అని ఎదురుచూసే

వాళ్ళు కారణం ఏంటో తెలుసా?
అమ్మమ్మ చేసే ఉప్పుడు పిండి కోసం ఎదురుచూపులు. అమ్మమ్మ అందులోకి గోంగూర పచ్చడి, ఒక్కొక్కసారి పచ్చిపులుసు చేసేది అవి అన్ని ఆస్వాదిస్తూ తినేవాళ్లు.
పిండి కూడా ఇత్తడి గిన్నెలో చేసేది. అడుగంటిన పెచ్చు కోసం గొడవ నాకు కావాలంటే నాకు కావాలని గోల చేసేవాళ్ళు . "దెబ్బలాడుకోకండిరా, అందరికీ ఉంది, నేను పెడతాగా" అని అందరికీ తలోముక్కా ప్రేమగా పెట్టేది.
రాత్రి పడుకునేటప్పుడు ఆరుబయట అమ్మమ్మ మంచం మీద చేరే వారు పిల్లలు అందరూ. వాళ్లని దగ్గరికి తీసుకుని జానకమ్మ గారు భాగవతం, భారతం, రామాయణం, లాంటి కథలు చెబుతూ వాటితో పాటు నీతి కథలు చెప్పేది. ఎలా ఉండాలో, ఎలా ఉండకూడదో అన్నీ చెప్పేది.
ఒకే ఒక్క ఆడపిల్ల అవ్వడం వల్ల ముకుందా అంటే ఆమెకి వల్లమాలిన అభిమానం.
ఇక చక్కగా గోరింటాకు తానే రుబ్బి పిల్లకి చేతులకి కాళ్ళకి పెట్టేది అది పండాక"ఎంత అందంగా పండిందే అమ్మడు. ఆ కాళ్ళకి గజ్జెలు పెట్టుకుని నువ్వు ఘల్లు, ఘల్లుఅని నడుస్తూ ఉంటే, నట్టింట్లో లక్ష్మీదేవి తిరుగుతున్నట్టే ఉందే. రెండు కళ్ళు చాలటం లేదే. నాదిష్టే నీకు తగిలేటట్టు ఉంది" అని చారడు ఉప్పు దిష్టి తీసి పారేసేది. ఇక వేసవిలో మల్లెపూలు చక్కగా కోసి జడ గంటలు వేసి పూల జడ వేసి ఫోటోలు తీయించి మురిపెంగా చూసుకునేది మనవరాలి ఫోటోని.

పిల్లలు పెద్దవాళ్ళు అయినా అమ్మమ్మ మాటకి ఎప్పుడూ జవదాటే వాళ్లు కాదు. ఆవిడ పెంపకం అటువంటిది మరి!
వంశీ కి బాగా గుర్తు ఒకసారి అమ్మమ్మ అప్పడాలు చేద్దామని అప్పడాల పిండి కలిపి అక్కడ పెడితే అందరూ తీసుకుని గబగబా తినేసేవాళ్ళు "ఏంట్రా! అప్పడాలు చేయడానికి పిండి ఉంటుందా లేదా?"అని అమ్మమ్మ కసిరితే "అప్పడాల కంటే అప్పడాల పిండే బాగుంటుంది అమ్మమ్మ" అని చెప్పి ఇంకో నాలుగు తీసుకుని అమ్మమ్మ ఎక్కడ కొడుతుందో అని పరిగెత్తుకుని పారిపోయే వాళ్ళం.
మాధవ, వంశీ పట్టణంలో చదువుకు వెళ్లి మంచి చదువులు చదివి అక్కడే ఉద్యోగాలు సంపాదించుకున్నారు. కానీ ఆడపిల్ల ముకుందని మాత్రం డిగ్రీ అయ్యాక తెలిసిన సంబంధం, మంచి సంబంధం వచ్చిందని పెళ్లి చేసి అత్తారింటికి పంపారు.
పెద్దవాళ్ళు అయినా వాళ్లు ఊరికి వచ్చినప్పుడు అమ్మమ్మతోఅష్టాచెమ్మా, వైకుంఠ పాళిలాంటి ఆటలు ఆడేవాళ్లు.
అవి అన్నీ గుర్తుకు వస్తున్న వంశీకి కళ్ళనీళ్లు ఆగటం లేదు. ముకుంద ,మాధవ ,వంశీ ముగ్గురు దిగులుగా కూర్చున్నారు. వారి వద్దకి వసుధవచ్చి పిల్లల్ని ముగ్గురిని పట్టుకుని బావురు మంది. వాళ్లు అలాగే వెక్కివెక్కి ఏడ్చారు. అలా ఏడిచాక కొంత భారం గుండెల నుండి దిగినట్లు అనిపించింది. ఇంతలో తండ్రి సుందరం వచ్చి ఏం చేస్తాం అందరం ధైర్యం తెచ్చుకుని, మిగతా కార్యక్రమాలు జరిపించాలి బంధువులందరూ వస్తున్నారు. కొంచెం తమాయించుకుని ఏర్పాట్లు చూడండి అని చెప్పి బయటకు కదిలాడు.
అందరూ తెప్పరిల్లి ఒక్కసారిగా అమ్మమ్మ ఫోటో వైపు చూశారు. జానకమ్మ గారు నవ్వుతూ "ఏంట్రా! నేను ఎక్కడికి వెళ్ళలేదు. మీ జ్ఞాపకాల్లోనే ఉన్నానుగా!" అన్నట్లు అనిపించింది.
అమ్మమ్మ పోయి సంవత్సరమైనా అది ఈరోజే జరిగినంతగా బాధపడుతూ కర్తవ్యాన్ని తలుచుకుంటూ అందరూ అక్కడి నుంచి లేచారు. ఇంత ఆప్యాయతని అనురాగాన్ని పంచిన అమ్మమ్మ లేకపోవడం మనకి బాధగా ఉన్నా అలాంటి అమ్మమ్మ దొరికినందుకు మనం అదృష్టవంతులం అని ముగ్గురూ అనుకున్నారు.
ఎవరు ఏం చెప్పినా అమ్మమ్మ స్థానం ఎప్పటికీ అమ్మమ్మదే.
మేము అమ్మమ్మతో పంచుకున్న అనుభూతులు, అనుబంధాలు ఇప్పటి రోజుల్లో ఉన్నాయంటారా?
ఇప్పటి రోజుల్లో పట్టణాల్లో ఉన్నవాళ్లు పల్లెలకు రావడమే తక్కువ. అటువంటిది అమ్మమ్మ దగ్గరకు వచ్చినా రెండు రోజులు, నాలుగు రోజులు తప్ప మిగతా రోజులు వాళ్లతో కలిసి ఉండేదే తక్కువ. ఇంకా బంధాలు ఎక్కడ ఏర్పడతాయి. అవునంటారా?
అంత మంచి అనుభూతుల్ని పంచి మాతో విడదీయరాని బంధం ఏర్పరచుకున్న అమ్మమ్మకి శతకోటి వందనాలు ధన్యవాదాలు.

# నామ పురాణం

ఎలెక్ట్రాన్



రాత్రి పన్నెండు గంటలకి డొక్కా దొరయ్య-నక్కా నాగరాజు అంతర్జాతీయ విమానాశ్రయంలో దిగాను. ఇదేం పేరని విస్తుపోవద్దు! అది ఇదివరలో బంగారం పండే నేల. ఇద్దరు బావమరుదుల భూమి. ప్రభుత్వం ఆ ఇద్దరు బావమరుదులని ఆకాశానికి ఎత్తేసి, మెరమెచ్చు మాటలు చెప్పి, కట్టబోయే విమానాశ్రయానికి తెలుగునేల అంటే ఏమిటో అని ఉత్తరాదివారికి తెలియజేసిన ప్రముఖుడయిన ఒక దివంగత రాష్ట్రనేత పేరు పెట్టి, గేటు నెంబరు12, గేటు నెంబరు14 లకు వారిద్దరిపేర్లని పెడతామని మభ్యపెట్టి, అతి తక్కువ ధరలో ఆ భూమిని కొని, బ్రహ్మాండమైన విమానాశ్రయం కట్టించింది. ఊర్లలోని పార్కులకు, వీధులకు, వీధుల కూడలకు, చెరువులకు గతకాలపు ప్రఖ్యాతి గాంచిన పురప్రముఖుల పేర్లు పెట్టడమనేది ప్రపంచవ్యాప్త సంప్రదాయం కాబట్టి, ఆ రెండు ద్వారాలకీ దొరయ్యా, నాగరాజుల పేర్లు పెట్టాలని వారు పట్టు పట్టారు. ప్రభుత్వానికి అవసరార్థం వాగ్దానాలు చేయడమనేది సులువు కాబట్టి అలాగేనసేశారు.

తీరా నిర్మాణం పూర్తయిన సమయానికి ఆ ప్రభుత్వం ఎన్నికల్లో ఘోరాతి ఘోరంగా ఓడి, మరో ప్రభుత్వం అధికారంలోకి రావడం, దేశవిభజనకి కారకుడైన ఓ ఉత్తరాది ప్రముఖుడి దౌహిత్రుడి పేరు ఖరారు చేయడం జరిగి పోయింది. దేశంలోనే తలమానికంగా నిర్మించబడిన విమానాశ్రయానికి ఆ పేరు పెట్టడం మాఊరి ప్రజలకు చాలా ఖేదం కలిగించింది. కొత్తగా దిగివచ్చిన ప్రభుత్వానికి గేటు నెంబరు 12, గేటునెంబరు 14 సంగతి వివరించుకొని బావమరుదులిద్దరూ విన్నపాలు చేసుకొన్నారు. దేశ పౌర విమానయాత్రలకు ఆద్యుడైన జహంగీర్ రతంజీ దాదాభాయ్ టాటా అనగా జె.ఆర్.డి.టాటా గారి పేరునే ఇంతవరకూ ఏ విమానాశ్రయానికీ పెట్టలేదు! మీరెంత? గమనాగమన ద్వారాలకు పేర్లు పెట్టే సంస్కృతి అంతర్జాతీయంగా ఇంకా నెలకొనలేదు. అందుచేత విన్నపాల్ని మన్నించడం సాధ్యంకాదని కొట్టిపారేయడం జరిగింది.

గ్రామజనుల కన్నీటితో కీ.శే. పాలెం భద్రయ్య గారి ఎండిపోయిన చెరువు నిండింది అని చెప్తే అతిశయోక్తిగా ఉంటుంది కాబట్టి చెమ్మగిల్లింది అని సర్ది విన్నవించుకొంటున్నాను. పాలెం భద్రయ్యగారు దొరయ్యకి పితామహుడు, నాగరాజుకు మాతామహుడు.

అయితే మాకు గ్రామభక్తి చాలా ఎక్కువ మూలాన, విమానాశ్రయాన్ని DDNN అంతర్జాతీయ విమానాశ్రయం అని పిలుచుకొంటాం. దేవాలయాలకి స్థలపురాణాలు ఉన్నట్లే ప్రభుత్వాధీనంలో నిర్మితమైన కట్టడాలకి రాజకీయపురాణాలూ చాలానే ఉంటాయి మరి! ADKN చెన్నై విమానాశ్రయం పేరు ఇద్దరు రాజకీయనాయకుల నామ సంకలనమే కదా?

సరే, సామాను ట్రాలీలో తోసుకొంటూ వచ్చేసరికి అరడజను టాక్సీ కంపెనీల దళారులు మీద పడ్డారు. దొరరాజుపాలెంకు వెళ్లాలని చెప్పాను. అయిదుగురు నావైపు గుర్రున చూసి వెనక్కి వెళ్లిపోయారు. ఒక్క

(44 వ పేజీ చూడండి)

# "కలౌ చండీ వినాయకౌ"

"కలౌ చండీ వినాయకౌ" అంటారు. కలి యుగంలో వినాయకుని, చండిని ఆరాధించడం వల్ల అనుకోకుండా ఎదురయ్యే ఆపదలు నివారింపబడతాయని ఋషులు ప్రవచిస్తున్నారు. "ఆవిర్భూతం చ సృష్ట్యాదౌ ప్రకృతేః పురుషాత్పరమ్!" అంటుంది గణపతి అథర్వశీర్షం. సమస్త సృష్టికీ ముందుగా ఉన్నది శుద్ధ-చైతన్యం. దానినే వినాయకుడుగా చెప్పుకుంటాము. అదే జ్ఞానంగా చెప్పుకుంటాము. జ్ఞానమనేది ఏకత్వానికి ప్రతీక. తరువాత ప్రకటితమైనది "ప్రకృతి". దానినే "సమష్టి మాయ" లేదా "సమష్టి అజ్ఞానము"గా చెపుతారు. మాయతో కూడిన సృష్టి భిన్నత్వానికి ప్రతీక. నిరంతర ప్రక్రియగా సాగే సృష్టిస్థితి లయాది కార్య నిర్వహణలకు అధినాయకులుగా ఆవిర్భవించినవారు పురుషులు.. లేదా త్రిమూర్తులు.. వారికి నిర్దేశితమైన బాధ్యతల నిర్వహణకై ప్రకటితమైనవారు.. ముగురమ్మలు. వీటన్నింటికీ మూలమైన ఆదిశక్తియే "మహామాయ"గా చెప్పబడింది. ఆ మహామాయయే త్రిగుణాలతో మమేకమై మూడు-రూపాలను ధరిస్తుంది. సాత్వికగుణ భాసితమైన శక్తిని "మహాలక్ష్మి"గా, రాజసగుణ ప్రకాశిత శక్తిని "మహాసరస్వతి"గా, తామసగుణ లసిత శక్తిని "మహాకాళి"గా చెప్పుకుంటాము. "కాళి" అనగా కాలస్వరూపంగా భావించాలి. ఈ ముగురమ్మలకు మూలమైన మహామాయయే ఆదిశక్తి లేదా "చండీ". చండీ ఉపాసనయే భిన్నత్వాన్ని తొలగించి ఏకత్వాన్ని "యెఱుక"పరుస్తుంది.

"యాదేవీ సర్వభూతేషు శక్తిరూపేణ సంస్థితా" అంటుంది దేవీ సప్తశతి. సకలభూతాలలో శక్తిరూపంలో ప్రతిష్ఠితమైనది లలితామహా త్రిపురసుందరి. "లోకానతీత్యా లలితే లలితా తేనచోచ్యతే" అంటుంది పద్మపురాణం. జగద్వ్యాపితమైన ఏ అనంత చైతన్యం.. సకల చరాచర సృష్టి, స్థితి, లయములకు కారణమౌతుందో, ఆ దివ్య చైతన్యమే లలితాదేవి. "లలిత" అంటే "లోకాలను అతిక్రమించున"దని అర్థం.

మానవులలో సహజమైనది "నేనే గొప్ప" అనే "అహంభావము". దానిని లయంచేసుకోవడమే జన్మ సాఫల్యం. అందుకే కలియుగంలో దృశ్యమాన జగత్తు ఆవిర్భావానికి ముందుగా ఉన్న శుద్ధచైతన్యమనే "వినాయకుడి"ని, మహామాయా స్వరూపంగా చెపుతున్న "చండీ"ని ఉపాసించాలని పెద్దలు బోధిస్తున్నారు. ఆ రహస్యం సాధకుని "యెఱుక"లో నిలిచేందుకే వినాయక, చండికల ఉపాసనలు.

నిశితంగా గమనించినట్లయితే.. నెలల వరసలో కూడా ముందుగా భాద్రపదమాసం వస్తుంది. వినాయక నవరాత్రులు నిర్వహిస్తాము. పిదప ఆశ్వయుజ మాసం వస్తుంది. అమ్మవారి నవరాత్రులు నిర్వహిస్తాము. అటుపిమ్మట కార్తికమాసం వస్తుంది. సదాశివుని అర్చిస్తాము. వినాయక వ్రతములు అంతరంగంలోని "చైతన్యము"ను గుర్తించడమునకు, అమ్మవారి నవరాత్రి వ్రతములు "మహామాయ"ను గుర్తించడమునకు, సదాశివ ఉపాసన "అనంతమైన ఆనందాన్ని" అనుభవించడమునకు ప్రతీకలుగా భావించాలి. "కలౌచండీ వినాయకౌ" అనడంలోని ఆంతర్యం కూడా ఇదే. వీటినే "సత్ చిత్ ఆనందములు"గా చెప్పారు.

ఆశ్వయుజ మాసంలో లలితాదేవి నవరాత్రులు నిర్వహిస్తూ, ఉపనిషత్తులు ప్రతిపాదించిన బ్రహ్మవిద్యయే అయిన చండీసప్తశతి పారాయణాలు, హోమాలు చేస్తుంటాము. సప్తశతిలో మూడు చరిత్రలు ఉంటాయి. మొదటి చరిత్రలో లలితాదేవి మహాకాళిగా అవతరించి "మధుకైటభుల"ను, రెండవ చరిత్రలో మహాలక్ష్మిగా అవతరించి "మహిషాసురుని", మూడవ చరిత్రలో మహాసరస్వతిగా అవతరించి "ధూమ్రలోచన, చండముండులు, రక్తబీజుడు, శుంభనిశుంభులను" వధిస్తుంది.

నిజానికి రాక్షస దైవీ లక్షణాలు సృష్టిలో ఏవి కనిపించినా అవన్నీ అనం-

తచ్చైతన్యమైన అమ్మవారి లక్షణాలే. అయితే కొన్ని శక్తులు సాధకులను ఉన్నతస్థాయిలో నిలుపగా మరికొన్ని పతనావస్థకు చేర్చుతాయి. సాధకులు తమలోని సత్వరజస్తమోగుణాలచేత ప్రేరితమైన "కామక్రోధ లోభమోహ మదమాత్సర్యాలను" అణిచివేసుకొని ఆదిశక్తిలో లయంకావడం లక్ష్యం-గా శ్రీచండీ సప్తశతి పారాయణ హోమాదులను నిర్వహిస్తుంటారు. సప్తశతిలో వ్యక్తమయ్యే రాక్షసు-లు మధుకైటభులు గర్వానికి లేదా మదమునకు, మహిషాసురుడు మాత్సర్యమునకు, ధూ-మ్రలోచనుడు తీవ్రమైన కోపమునకు, చండడు బలమునకు, ముండుడు దర్పమునకు, రక్తబీజుడు కామ్మునకు, శుంభుడు అహంకారమునకు, నిశుంభుడు మమకారమునకు ప్రతీకలుగా చెపుతారు. అహంకార మమకారాల వల్ల "లోభము", బలము దర్పముల వల్ల "మోహం" కలుగుతాయి.

సాధకుడు తనలో మహాకాళి శక్తిని జాగృతం చేసుకోవడంవల్ల తమోగుణ ప్రధానమైన గర్వం లేదా మదాన్ని తొలగించుకుంటాడు. అలాగే మహాలక్ష్మి శక్తిని జాగృతం చేసుకోవడం వల్ల సాత్వికగుణ ప్రధాన-మైన మాత్సర్యాన్ని తొలగించుకుంటాడు. మహాసరస్వతి శక్తిని జాగృతం చేసుకోవడం వల్ల రజోగుణ ప్ర-ధానమైన క్రోధం, మోహం, లోభములను తొలగించుకుంటాడు. శ్రద్ధవిశ్వాసాలు వనరులుగా ఆత్మశక్తిని జాగృతం చేసుకునే యజ్ఞంలో "తెలివి"ని పొందిన సాధకుడు సకలచైతన్య స్వరూపిణియైన లలితాదేవి అనుగ్రహాన్ని పొంది అనంతశుద్ధచైతన్యంలో లయం కావడమే సప్తశతి ఉపాసనా ఫలితంగా చెపుతారు.

"నమోదేవ్యై మహాదేవ్యై శివాయై సతతం నమః, నమః ప్రకృ-త్యై భద్రాయై నియతాః ప్రణతాస్మతాం" అంటూ ఆ ఆదిశక్తిని నమస్కరిస్తూ...

పాలకుర్తి ఉమ

---

## నామ పురాణం

(42 వ పేజీ తరువాయి)

గెడ్డమతను మట్టుకు ఆగి దగ్గరకొచ్చి "అయిదొందలు అవుతుంది సర్!" అన్నాడు.

"దూరం రెండు కిలోమీటర్ల లోపే! అయిదొందలా?" అన్నాను విభ్రమంగా.

"అందుకే సార్, అందరూ లాభసాటి బేరం కాదని వెళ్లిపోయారు. విదేశాలనుంచి వచ్చిన మీకు చాలా సామాను ఉంది. బంధువులందరికీ బహుమతులు తీసుకువచ్చి ఉంటారు.. ఏడెనిమిది డాలర్లు మీకు అక్కడి లెక్కల్లో ఎక్కువకాదు! మన దేశంలో అడుగుపెట్టగానే డాలర్ల ఖర్చుని రూపాయల్లోకి మార్చుకొని ఎక్కువెక్కువని మా మీద విరుచుకు పడతారు. ఇదేం న్యాయం సర్?" అతగాడు నరం నొక్కే తర్కం మాట్లాడాడు. ఆలోచనలో పడ్డాను.

"సర్! DDNNపాలెం మా ఊరే! మీరేమీ డబ్బులివ్వనక్కరలేదు కానీ, ఓ అర్ధబాటిల్ స్కాచ్ ఇవ్వండి చాలు!" అన్నాడు.

"ఓర్నీ, నువ్వట్రా నాగరాజు నక్కా! తీసుకొచ్చిన ఆ ఒక్క నిండుసీసానీ, తనికీ దారులే నొక్కేశారు. రేపు సాయంత్రం మన స్నేహితులతో ఇంటికి రా. నాయనమ్మ చాలా పిండి వంటలు చేసిందని అమ్మ ఫోన్ చేసింది!" అంటూ వాణ్ణి ఆలింగనం చేసుకొన్నాను.

"నువ్వొస్తోన్నట్టు మీ నాయనమ్మ చెప్పి, ఆహ్వానం ఎప్పుడో అందించిందిలే! అందుకోసం నీ కోసం కాసుక్కూర్చుని, వెయ్యి రూపాయిలువచ్చే రెండు బేరాలు వదులుకొన్నా. అందరిలోనూ అమెరికన్ సంప్రదాయంలో నక్కా అని పిలిస్తే మట్టుకు డొక్క చీలుస్తాను!" అన్నాడు వాడు.

నా తాతా, వాడి తాతా బావమరుదులనీ, విమానాశ్రయం పేరుకు నోచుకోలేదని వేరే చెప్పాలా?

# తప్పా? ఒప్పా?

మీ మనస్సాక్షి పిల్లలను పెంచడం అంటే ఏ లోటు లేకుండా లక్జరీ లైఫ్ కు అలవాటు చేసి నైతిక విలువలు విస్మరించరేటట్లు చేయడం కాదు. మీరెంత బిజీ లైఫ్ గడుపుతున్న మీ పిల్లలు ఏమిచేస్తున్నారు? ఏమి తింటున్నారు? ఎంత పద్ధతి గా వున్నరో తెలుసుకుంటున్నారా? మీకు డబ్బున్నంతమాత్రాన మీ పిల్లలు తప్పుచేస్తే శిక్ష పడదా! జైలు కు వెళ్ళారా? మీకు నేను చెప్పక్కరలేదు ధనవంతుల పిల్లలెంతమందో గంజాయి డ్రగ్స్ మందు తీసుకుని వెహికల్ నడపడం అమ్మాయిలను రేప్ చేయడం హత్య చేయడం అమాయక అమాయక యువతులను లోబర్చుకోవడం ఇలా చెప్పుకుంటూపోతే చాలానే వుంటాయి చట్టం ఎవరికైనా ఒకటే శిక్ష పడక తప్పదు అప్పుడు మీ ప్రియాతి ప్రియమైన కుమారులు/కుమార్తెల జీవితాలు సర్వనాశన మవుతాయి అప్పుడు మీరు ఎంతో కష్టపడి సంపాదించిన ధనం పరువు ఏమి చేసుకోవాలి? ఎందుకు పనికి వస్తుంది? అంటే సుమారు 45 ఏళ్ళ క్రితం ఆడపిల్లలు మొగపిల్లలు కలిసి ఆడుకోవడం వుండేది అయితే అమ్మాయిలు మ్యచూర్ అయ్యాక అబ్బాయిలను అమ్మాయిలతో కలిసి చనువుగా ఉండనిచ్చేవారు కాదు. ఎవరి పిల్లలను వారు హద్దులలో ఉంచేవారు సాయంకాలం ఆరు గంటలయ్యేటప్పటికీ ఖచ్చితంగా ఇంట్లో వుండాలని ఆంక్షలు విధించేవారు అందుకే ఆ తరం గురించి ఉన్నతంగా మనం ఇప్పుడు ప్రస్తావిస్తున్నాం అయితే కాలం చాలా బాగా మారిపోయింది. తప్పదు మనం కూడా మారాలి నేడు అమ్మాయిలు అబ్బాయిలు మాట్లాడుకుంటే తప్పులేదు కలిసి అవసరాన్ని బట్టి బ్రేక్ ఫాస్ట్ లంచ్ డిన్నర్ కూడా చెయ్యచ్చు అస్సలు తప్పులేదు ఒకరింటికి మరొకరు కూడా వెళ్ళవచ్చు ఒకవిధంగా మంచిదే అమ్మాయిలంటే ఏమిటో అబ్బాయిలకి అబ్బాయిలంటే ఏమిటో అమ్మాయిలకి అర్థమవడం వారి మనోభావాలు తెలుసుకునేందుకు ఉపయోగపడుతుంది అయితే అంతకు మించి ముందుకెళ్ళకూడదు నిప్పు అందరికీ అవసరం దానితో వంట చేసుకుంటాము మంట వేసుకుని చలి కాచుకుంటాం అంతే నిప్పు లేదా మంట ఎర్రగా వుందని చేత్తో పట్టుకోము కదా లేదా వంటికి అంటించుకోము కదా ఈ సంగతి నేటి యువతకు వాళ్ళ తల్లితండ్రులు అర్థమయ్యేటట్టు వివరముగా చెప్పాలి ఎందుకంటే చాలా మంది యువతీయువకులు నైతిక విలువలు పాటించకుండా ఒకరినొకరు శారీరకంగా దగ్గిరవుతున్నారు మన మతాచారం ప్రకారం కేవలం వివాహమైన భార్యాభర్తలు మాత్రమే శృంగారానికి అర్హులు పాపం మా అమ్మాయి/అబ్బాయి దూరంగా ఎక్కడో ఉండి చదువుకుంటున్నారు ఉద్యోగం చేస్తూ హాస్టల్ లో వుంటున్నారు అనుకుంటున్నారు అమాయక తల్లితండ్రులు కాని జరిగేదేమిటి రాత్రి 11 గంటలవరకు అమ్మాయిలు అబ్బాయిలు కలసి తిరగడం ఒకరి శరీరాలను మరొకరు తాకరాని చోట తాకడం ఇలా జరుగుతోంది బయటి హాస్టల్స్ వ్యవహారం. ఇవ్వన్నీ తప్పని తల్లితండ్రులు పిల్లలకి వివరంగా చెప్పాలి ఎలక్ట్రానిక్ మాధ్యమాల్లో సెక్స్ గురించి విచ్చలవిడి శృంగారం గురించి కావలసినంత సమాచారం దృశ్యరూపంలో కూడా లభ్యమవుతువుండడం ఒక కారణం పెళ్లికి ముందే సెక్స్ లైఫ్ ఎంజాయ్ చెయ్యాలనుకోవడం అది తప్పుకాదనుకోవడం యువత తప్పు దారిలో పయనించడానికి కారణాలు గా చెప్పుకోవచ్చు యువతీయువకులు పెళ్లి చేసుకునేందుకు ముందుకు రావాలి వారి యవ్వనాన్ని వారి వివాహానంతరం వారి జీవిత భాగస్వాములకు మాత్రమే అర్పించి అందులో వారు కూడా ఆనందం పొందాలి ఇలాంటి కలయిక లో ప్రేమ అభిమానం ఆప్యాయత భయం లేని ధైర్యం ఇంకా చెప్పలేనివి ఎన్నో వుంటాయి కాబట్టి తల్లితండ్రులారా మీ పిల్లలకి నీతి నిజాయితీ నైతికత పెళ్లికాని అమ్మాయిల/అబ్బాయిల పట్ల ఎలా నడుచుకోవాలో నేర్పించండి ఏమతం ఎప్పుడు విచ్చలవిడి శృంగారానికి వత్తాసు పలకదు కాబట్టి నేను నేటి యువతకు విన్నవించుకునేదేమిటంటే ఆడామగా స్నేహం అస్సలు తప్పుకాదు నేను దానికి వ్యతిరేకం కూడా కాదు అయితే ఎవరి హద్దుల్లో వారు వుండాలి శీలం అనేది ఆడ మగ ఎవరినయినా ఒక్కటే మీ తల్లితండ్రులను ఎలా గౌరవిస్తావో అలాగే మీ కాబోయే భార్య/భర్తలకు వారికి ఇవ్వవలసినది ప్రేమ దాంపత్య జీవితం వారికే ఇవ్వండి ఇంకెవ్వరికో ఇచ్చి జీవితాంతం ఆత్మక్షోభ అనుభవించకండి జీవితంలో స్థిరపడిన వెంటనే వివాహం చేసుకుని దాంపత్య జీవితాన్ని చట్టబద్ధంగా మీ హక్కుగా పొందమని కోరుకుంటూ

బి మల్లికార్జున దీక్షిత్ ఫ్యామిలీ కౌన్సిలర్ & కౌన్సిలింగ్ సైకాలజిస్ట్

సెల్ 91333 20425

# కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీ వేంకటేశ్వరుడు

ప్రతీ జీవుడు తాను చేసు కున్న పాప పుణ్యాల ఫలితం గా 84 లక్షల జీవరాశులలో ఏదో ఒక జన్మ ఎత్తి తీరాలి అని పురాణాలు తెలియజేస్తున్నాయి .పాప పుణ్యాలు రెండింటి కీ చావు పుట్టుకలు తప్పవు. పాప పుణ్యాలు రెండూ నశిస్తేనే మోక్షం . మోక్షం అంటే ఆత్మ కు చావు పుట్టుకలు లేకుండా పరమాత్మ శ్రీ మన్నా రావణుని చెంతకు చేరడం. శ్రీమన్నారాయణుని కోరుకుంటే జీవునికి చావు పుట్టుకలు లేని మోక్షాన్ని ఇస్తాడని ధర్మశాస్త్రములు తెలియ జేస్తున్నాయి. .

కలియుగం లో అధర్మం మూడు పాదాలకు పెరిగిన కారణంగా స్వామి అసలు భూమి పైన అవత-రించ రాదని భావిం చారు.అయితే బృగు మహర్షి కలిలో ఎవరిని ఆరాధించాలో గుర్తించి మనకు తెలియజేయాలని త్రిమూర్తులైన బ్రహ్మ ,శివులను పరీక్షించి శపించి అక్కడి నుండి పాలకడ-లి చేరి శ్రీ మన్నా రావణుని దర్శించగా లక్ష్మీదేవి స్వామి పాదాలు సేవిస్తూ ఉంటే స్వామి ఆదమరచి నిద్రిస్తున్న ట్లుగా బృగు మహర్షి భావించి కోపంతో స్వామి వక్షస్థలం పై ఒక్క తన్ను తన్నాడు.అయినా స్వామి కోపించి శిక్షించ కుండా బృగు మహర్షి ని గౌరవించి ఆదరించగా బృగు మహర్షి కలియుగం లో శ్రీ మన్నారాయణుని ఆరాధించుట వల్ల మంచి ఫలితం పొందవచ్చు అని తీర్మానించారు.కాని స్వామి చేసిన పనికి లక్ష్మీదేవి కోపించి స్వామిని విడిచి కొల్హాపూర్ (కరవీర పురం) వెళ్ళి పోయింది.స్వామి చివరకు తిరుమల తిరుపతి కొండగా పిలిచే "వరాహ నరసింహ స్వామి" కొండ చేరి కొన్ని షరతులతో కూడిన వరాహ నరసింహ స్వామి అనుమతు లతో ఆకొండపైన స్వామే ప్రత్య క్షంగా శ్రీ వేంకటేశ్వరు-డుగా మకాం పెట్టడం జరిగింది.ఈవిషయం అందరికీ తెలిసిన విషయం గాన పెద్దగా వివరించ లేదు. తెలియని విషయాలు చాలా ఉన్నాయి వాటిని తెలుసు కునే ప్రయత్నం చేద్దాం.

వేంకటాచల మహత్యాన్ని భవిష్యత్ పురాణం, బ్రహ్మ పురాణం,స్కాంద పురాణం,వరాహ,వామన పురా-ణములు గరుఢ, మార్కండేయ పురాణములు,హరివంశములలో వివరించ బడి ఉంది.భగవంతుని అనుగ్రహం తో తెలుసుకునే ప్రయత్నం చేద్దాం..................

ముంబై వేంకటాచార్యులు ,యం,ఎ.,యం,ఇడి.,

---

వృషభాసురుడు అనే రాక్షసు-డు మంచి శివభక్తుడు. శివుని గురించి గొప్ప తపస్సు చేస్తూ తన శిరస్సు ను. తానే ఖడ్గం తో నరుక్కుంటూ శివునకు పుష్పం లా సమర్పించేవాడు. శి వాను-గ్రహం తోనరుకున్న తన తల తన మెండానికి అతుక్కునే-ది. అంతటి ఘోరతపస్సు చేసి శివుని మెప్పించగా శివుడు ఆనందం తో అనేక వరాలు అందించారు.దాంతో వృష-భాసురుడు గర్వంతో నన్ను జయించే వాడు ఈభూలోకం లో నే లేడు అంటూ వీరుని గా నాతో పోటీ కి ఎవరు వస్తారో ....రండి వారి అంతు చూస్తాఅంటూ తన బలాన్ని ప్రదర్శిస్తూ శ్రీశైల మునకు దక్షణ దేశానికి చేరగా అక్కడ ఒక కొత్త పర్వతం కని-పించింది.అదే శ్రీ మన్నారాయ-ణుడు ఆదిశేషుని ఆదేశించగా-అతడు పర్వతం గాఉన్న కొండ . ఆ రాక్షసుడు ఆకొండ అంతా తిరుగుతూ ఈకొండ తనకు చాలా బాగా నచ్చి నందున యజమాని ఎవరైనా కనిపిస్తే జయించి సొంతం చేసు కోవాలని గర్వం తో గర్జిస్తుంటే ఎదురుగా కిరాత వేషంలో శ్రీమన్నా రాయణుడు ఆయన కు సహా-యకుడు గా విష్వక్సేనుడు కని-పించారు.(విష్వక్సేనుడు చరిత్ర గురించి అనేకమంది అనేక రకాలుగా తెలియ జేస్తున్నారు. వామన పురాణం లో శివుడు పార్వతికి విష్వక్సేనుడు గురించి చెప్పిన కథ తెలియజేశారు. పూర్వము కృతయుగము లో

దూర్వాస మహాముని తపస్సు చేస్తూ ఉండగా ఇంద్రుడు" కుంతల"అనేఅప్సరసను ఆయన తపస్సు భగ్నం చేయమని పంపగా కుంతల దూర్వాసుని చెంతకు వచ్చి ఆయన తపస్సు భగ్నం చేయుటకు తన ప్రయత్నం ప్రారం భించాగా గమనించిన దూర్వాసుడు కోపంతో " కిరాత స్త్రీ " గా మారమని శపిచారు. కుంతలదుఖంతో-రెండు చేతులు జోడించినమస్కరిస్తూ అయ్యా. నాపైఅధికారి ఇంద్రుడు ఎలా ఆదేశిస్తే అలా నేను చేసి తీరాలి. చేయనని అనకూడదు. నా వృత్తి ధర్మంగా మీచెంతకు వచ్చాను మీరు శపించారు నన్ను క్షమించి శాపం తొలగించమని ప్రాధేయ పడుతూ దుఖించసాగింది. మునుల కోపం నీటి మీద గీత లాంటి దట దూర్వాస మహాముని కి కోపం పోయి జాలి కలిగి నా శాపానికి తిరుగులేదు . అనుభవించి తీరవలసిందే తప్పదు .అయితే నీకు ఒక కుమారుడు పుట్టి న తరువాత నీకుఇచ్చిన శాపం తొలగి నీవు స్వర్గ లోకానికి వెళ్ళవచ్చు అంటే కుంతల ఆయన పాదాలకు నమస్కరిస్తూ నాకు విష్ణువు వంటి పరాక్రమము ,తేజస్సు తోపాటు తపస్సు మరియు ఆయుర్దాయము గల పుత్రుడు కావాలని కోరగా తథాస్తు అని ఆశీర్వదించగా వీరబాహు అనే కిరాతకు నకు కుంతల - సువర్చల అనే పేరు తో పుట్టి పెరగసాగింది.ఆమె కిరాత స్త్రీ గా అవతరించి నా పెరిగి పెద్ద కాగానే ఆమె సౌందర్యం చూసి అంతా ఆశ్చర్యపోయే వారు. ఆ అమ్మాయి అందం చూసి వివాహం కొరకు పెండ్లి కుమారులు పోటీ పడుతుంటే. వీరబాబు తన కుమార్తె ను. యోగ్యుడైన ధర్ముని కుమారుడు భద్రున కిచ్చి వివాహం చశారు. వరుణదేవుని అనుగ్రహం తో ఒక బాలుడు ఆనూతన దంపతులకు అ వతరించాడు .అతడు పుట్టిన సమయంలో పుష్పవర్షం కురిసిందట.దేవలోకం నుండి అనేక ఆనందకర శబ్దాలు వినిపించి నాయట.కుమారుడు విష్ణువు లా ప్రకాశిస్తున్నాడని అంతా చెప్పుకుంటున్నారు ఈ బాలునికి పది సంవత్సరాలు రాగా నే తల్లి మరణించింది . తండ్రి కుమారుని వదలి ఎటో వెళ్ళి పోయాడు . దాంతో ఈ బాలుడు కశ్యప మహర్షి చెంత చేరి మంత్ర మంత్రార్ధాలు వేద వేదాంగాలు అధ్యయనం చేసి గొప్ప తపస్సు తో శ్రీ మన్నారాయణుని మెప్పించి ఆయన అనుగ్రహం తో స్వామిని అంతరంగిక "సేనాధిపతి". గా. స్వామే నియయమించి "విష్వక్సేనుడు" గా పిలవడం జరిగింది.) కిరాత రూపం లో ఆయుధాలు ధరించి యున్న శ్రీ మన్నారావణునుడు విష్వక్సేనులను చూచి రాక్షసుడు ఈ కొండ నాది తక్షణం ఇక్కడ నుండి వేళ్ళి పోండి లేదా మరణం తప్పదు అని శాశించగా విష్వక్సేనుడు ఒక అడుగు ముందుకు వేసి ధనుస్సును తీయబోతుంటే స్వామి ఆగమని సైగచేసి తానే. స్వయంగా యుద్ధం ప్రారంభించారు.యుద్ధం లో రాక్షసుడు తాను సాధించిన అస్త్ర శస్త్రములు అన్నింటినీ ఒక్కొక్కటి స్వామి పై ప్రయోగించి అన్నింటినీ నశింపజేసుకొన గా తన రాక్షస మాయ చే వేలాది మంది రాక్షసులను.వారికి తగ్గ ఆయుధములను సృష్టించి శ్రీ మన్నారాయణుడు విష్వక్సేనుల పైకి పంపగా శ్రీ మన్నారాయణుడు చక్రాయుధం ప్రయోగించగా ఆమాయా రాక్షసుల ను అందరినీ సంహరించి చివరకు. వృషభా సురుని చెంతకు రాగా తాను యుద్ధం చేస్తున్నది మారాక్షస జాతి విరోధి శ్రీ మన్నారాయణుడు గా గుర్తించి ఆస్వామిని శరణు వేడి నీ చక్రాయుధంతో మరణిస్తే నాకు మరో జన్మ ఉండదు.నీచక్రాయుధం తో మరణించాలనే నేను కోరుకుంటున్నా. నేను నీచేతిలో మరణించే ముందు నా కు ఉన్న ఒక్క కోరిక నెరవేర్చు అది ఈకొండను నాపేరు తో "వృషభాద్రి" గా పిలవాలని కోరుకుంటున్నాను . అని తెలియజేయగా స్వామి అంగీక రచించి రాక్షసుని చక్రాయుధంతో సంహరించాడు. ఈవిధంగా ఈ కొండను "వృషభాద్రి "గా పిలవడం జరుగుతోంది.

(ఇంకా ఉంది)

# తెలుగు సాహిత్య చరిత్ర



శివకవియుగం

తుమ్మూరి రాంమోహనరావు

నన్నయ తరువాత శివకవుల యుగంలో నన్నెచోడుడు,పాల్కురికి సోమన, మల్లికార్జున పండి-తారాధ్యులు ప్రసిద్ధులు.వీరినే శివకవిత్రయము అంటారు.నన్నెచోడుడు కృష్ణదేవరాయలు వలె రాజకవి.ఈయనకు టెంకణాదిత్యుడు అని తనగురించి చెప్పుకున్న ప్రభువు. ఈయన కాళిదాసు కుమారసంభవమును తెలుగులోకి అనువదించాడు. నన్నెచోడు డి  కవిత్వములో అందమైన తెలుగుతో పా టు మరో అందమైన లక్షణము ఎత్తుగడ.

సీసము
పవడంపులత మీద ప్రాలేయ పటలంబు
బర్వెనా మెయినిండ భస్మమలది
లాలితంబగు కల్పలత పల్లవించెనా
గమనీయ ధాతువస్త్రములు గట్టి
మాధవీలత కళిమాలికల్ ముసరెనా
రమణ రుద్రాక్షహారములు వెట్టి
వర హేమలతికపై బురినెమ్మి యూగెనా
సన్నుతమగు నెఱిజడలు బూని


తేటగీతి
హరుడు మాహేశ్వరీ రూపమైన చెలువ
మభినయించెనొ యని మును లర్థి జూడ
గురుతపశ్శక్తి మూర్తి సేకొనిన కరణి
దగిలి యుమ తపోవేషంబు దాల్చి పొల్చె!

ఇక పాల్కురికి సోమన  ఓరుగల్లు సమీపంలో గల పాల్కురికి గ్రామవాసి. పాల్కురికి సోమనాథుడు 1160-1230 కాలంవాడు కావచ్చును. ఇతడు తెలుగు, సంస్కృతం, కన్నడ భాషలలో గొప్ప పండితుడు. ఇతని రచనలలో అనుభవ సారము, బసవ పురాణము, పండితారా ధ్య చరిత్ర, వృషాధిప శతకం, చతుర్వేద సారం, చెన్నమల్లు సీసాలు అనేవి మాత్రం లభించాయి.తొలి శతకంగా పేరుపొందిన వృషాధిప శతకంలోని పద్యం

ఉ. శ్రీగురులింగమూర్తి సువిశేషమహోజ్వల కీర్తిసత్క్రి-
యో
ద్యోగకళాప్రపూర్తి యవధూతపు నర్భవాజా ర్తి పాలితా
భాగ్యతసంశ్రితార్థికవిపండి తగాయకచక్రవ ర్తి దే
వా! గతి నీవె మాకు బసవా! బసవా! బస వా! వృషాధిపా.

కందము
ఇదిగాదదిగాదనియెడి
మొదల బృథివ్యాదులైన మూర్తులనెల్లం
జదువుచు శివు నిన్నెఱుగక
వెదకుచునున్నవి సమస్త వేదాంతములున్

(ఇంకా ఉంది)




## ఆధారాలు - అడ్డం

1) .... సుఖీభవ అని ఆశీర్వదిస్తాం
2) మాట ఇవ్వటం
3) వివాహానికి వెళ్లే ఇది ఇవ్వాలిగా, అట్నుంచి
5) భక్తి
7) మా అబ్బాయి
10) బాగా దానాలు చేసే మనిషి
11) వీటితో తులతూగమని ఆశీర్వదిస్తాం
12) ఈయన పట్నం బావ కాదు, అట్నుంచి
13) నదులలో అక్కడక్కడ ఇవి ఉంటాయట
15) ఇంటిదేవత
17) అన్న భార్య
19) పెద్ద జమీందారు కొడుకు, అట్నుంచి
21) ఏమీ తెలియని వింతలోకం, అట్నుంచి
25) మార్పు
26) ఒకప్పటి లోక్‌సభ స్పీకర్, అట్నుంచి
27) కుమారుడు, అతని భార్య
29) పెళ్ళికానివాడు




31) ఒప్పులకుప్ప .....
33) తోబుట్టువులు
35) సువాసిని
38) వికటకవి
43) ధనవంతుడు
44)పాండురంగని భక్తుడు,అక్షరాలు తడబడ్డాయి
45) పిల్లలు

1) ప్రేమ
3) అమ్మ
4) వివాహాలలో కనిపించేది
6) విశ్వాసంగా ఉండే సేవకుడు
8) చిన్నబాబు
9) ఈవిడ పట్నం పిల్ల కాదు
10) భార్య
13) కొంప పీకేవాడు
14) సూర్యకాంతంగారి కథ ?
15) అల్లుడు అత్తారింటికి కాపురం వెళ్తే ?
16) కదు బీదవారు
18) ఆశ్వీయుజమాసంలో చేసే ఉత్సవం
20) విజయ ఢంకా
22) మోసగాడు
23) ఆలుమగలు, అట్నుంచి



24) అన్నదమ్ముల భార్యలు
28) శరత్‌చంద్ర అపూర్వ సృష్టి
29) జీవనోపాధి
30) మొగుడి కబుర్లు
32) రాహుల్ స్లోగన్ ' నేను కాదు ..'
34) కొన్ని కుటుంబాలలో ఇది ఎక్కువ
36) చెడ్డవాడు కాదు
37) మేఘసందేశం రచయిత, అక్షరాలు అటుఇటు
39) సలీమ్ ప్రేమికురాలు, అట్నుంచి
40) రంభ ఊర్వశీ మేనక లాగే
41) దీంట్లో నారదుడు కూడా పడిపోయాడు. అక్షరాలు అటుఇటు
42) దీన్ని ఒక సాగరం అంటారు, అట్నుంచి

## సెప్టెంబర్ నెల గళ్ళనుడికట్టు జవాబులు



# వధూ వరుల అన్వేషణ వేదిక

మన 'చైతన్యం సంకల్పబలం' పత్రిక 14 వ వసంతం లోకి ప్రవేశిస్తున్న శుభ సందర్భంగా పాఠకులకు శుభవార్త మీ ముందుకు తీసుకు వస్తోంది. అదే ... మీకందరికీ ఉచితంగా వివాహ సంబంధాలు చూపించే వేదిక. ఈ సంచిక నుండే మీ ముందుకు వస్తోంది. మీరు చేయవలసిందల్లా మీ వివరాలు పూర్తిగా ఫోటోతో సహా 9490571297 కి గాని teega 51 @gmail.com కి గాని పంపండి . పరిచయం వరకే పత్రిక బాధ్యత వహిస్తుంది. కుటుంబాలకి సంబంధించిన వివరాలకు పత్రిక ఎటువంటి బాధ్యత వహించదని తెలియజేస్తున్నాం.

---

SAKHA:. Vaidika Telaganya
NAME:. Venkata Rama Praveen
INTIPERU:. Mangalampalli
GOTHRAM:. Haritasa
STAR:. Makha
DOB:. 12-12-1987
POB:. Chirala,Prakasam dist
TOB:. 9.40am
HEIGHT:. 5'11"
COLOUR:. Chamanachaya
EDU:. PDGM-Block chain,MBA-Marketing,
BE(Bio medical),MBA(Marketing))
JOB: VP (Product )
ASVA Labs



HABITS:. No smoking,no drinking
SALARY: 65 LPA
PARENTS:. Father: Laxmi Narasimha Murthy Mangalampalli, Vice president,Indus Projects India Ltd.
Mother: Uma Saroja Vishnuvajhala, Home maker
SIBLINGS:. One sister(not married) medical Doctor working as a medical lead in Bioquest

REQUIREMENTS:. Soft spoken,soft nature,happy go lucky.
CONTACT:. M: 9920220264,F: 9987344980

---


| | |
|---|---|
| Name | CHAVALI SRI VATSALYA |
| Date Of Birth | 31.10.1994 |
| Age | 28 years |
| Time of Birth | 16.25 (4.25 p.m.) |
| Place of Birth | Ambajipeta, E.G.Dist |
| Nakshtram & Tithi | Uttara (2nd Padam) & Dwadasi |
| Raasi | Kanya |
| Gothram | Kowsikasa |
| Sect & Sub-sect | Brahmin - Vaidiki |
| Height | 5 Ft 2 Inch |
| Complexion | Fair |
| Educational Qualifications | B. Com (OU)<br>CMA (USA)<br>PG Certification in Business Anal |

| | |
|---|---|
| Occupation | Team Lead in Eton Solutions (since Feb'2021) based at Bangalore |
| Mother Tongue | Telugu |
| Place of living | Hyderabad |



| Family Back Ground | |
|---|---|
| Father's Name | Chavali Atma Ram |
| Occupation | Retired Chief Manager, SBI |
| Mother's Name | Padmavathi |
| Occupation | Retired Teacher |
| Children | One Son + One Daughter |
| Siblings | One Brother married having a<br>Presently working in USA |

SAKHA : VAIDHIKULU - TELAGANYA
GOTHRAM : BHARADW JASA
STAR : SWATHI
PERU : AKHILE SH
INTIPERU : BONALA
DOB : 9/10/1991
TIME : 12.10 PM
PLACE : HYDERABAD
HEIGHT : 5'.9"
COLOUR :FAIR
EDUCATION: M.S USA
JOB : SOFTWARE
LOCATION : NEW JERSEY USA



SALARY : $195000
VISA STATUS: H1B
PATENT DETAILS:
MALLIKARJUNA DEEKSHIT (F)
PADMA VISALAKSHI (M)
CONTACT NUMBERS
91333 20425
7799220568
SIBLINGS : 2 ELDER SISTERS BOTH MARRIED
REQUIREMENTS
LOOKING FOR GOOD LOOKING ENGINEERING GRADUATE WORKING IN INDIA/USA
SUB SECT: NO BAR

---

Name : Phani Anand Balantrapu Venkata
Father name - Late Chandra Mouleshwar Rao
Mother name - Seshu Kumari
Siblings - one younger sister
Sect - Niyogi
Sub sect - 6000 Niyogi
Gotham - Vardhulasa
Star - Kruthika
DOB - 14.05.1991



POB - Hyderabad
Height - 5"5
Colour - Fair
Qualification - M.Com
Job : Wells Fargo as Senior Compliance Specialist
Salary- Rs 20,00,000/- India
Requirements -
Educated with good Traditional Values.
Contact details Siri - +919618955686 Hyderabad

---

Name: Swathi Chavali
DOB: 27.02.1997
TOB: 14.50
POB: Kakinada
Star: Swathi, Tula Raasi
Sect: vaidiki velanadu
Gothram: kousikasa
Height: 5' .0"
Qualification: B Tech (CSE)
Job: working as software engineer in ADS Softek , Hyderabad
Father's Name: C V S Murthy



Mothers name: C Padmaja
Siblings: one elder brother married and working in USA
Ancestral origin: East Godavari Dist.
Address: Sainikpuri, Secunderabad

Contact number: 9441696650(Father)
9701479799 (Mother)

SAKA: Telanganya
NAME: Divya
INTIPERU: Mangalampalli
GOTHRAM: Haritasa
STAR: Makha
DOB: 05/10/1991
POB: Vashi
TOB: 7:03 a.m.
HEIGHT: 5'2"
COLOUR: Wheatish
EDU: MBBS, PGPDSBA (Great Lakes), PGCTLI (MIT)



JOB: Healthcare Lead-Ideation and Strategy, BioQuest, Bangalore_
HABITS: NA
SALARY: 16 LPA
PARENTS: Father: Murthy Mangalampalli, Vice President- Indus projects Pvt Ltd
Mother: Uma Saroja Vishnuvajhala, Housewife, Art of Living teacher
SIBLINGS: Elder brother
REQUIREMENTS: Bangalore based groom without addictions_
CONTACT: M: 9920220264, F: 9987344980

---

# శుభాకాంక్షలు



Congrats Santhamma...Really Great Achievement and Challenge... ... Wishing You all the Success in Your Long Life Journey with Good Health n Happiness.

- నడింపల్లి సీతారామరాజు -- సీనియర్ జర్నలిస్ట్



నమస్తే శాంతి గారూ, చైతన్యం సంకల్పబలం 14 వసంతాలు నుంచి అక్షర సేద్యం చేస్తూ...విజ్ఞాన దివిటీలు వెలిగిస్తూ, లబ్ధప్రతిష్ఠులైన రచయిత మిత్రులు తమ రచనల్తో సొగసులద్దుతూ అదే చైతన్య సంకల్పం తో ముందుకు వెళుతోంది. ఎడిటోరియల్ బృందానికి నా శుభాభినందనలు. ఈ అలుపెరగని కృషి నిరంతరం నిరాఘాటంగా కొనసాగాలని ఆకాంక్షిస్తున్నాను. శాంతి గారికి బాల్యం నుంచి అనుకున్నదేదైనా సాధించి తీరడం అలవాటు. వారికి నా అభినంద-నలు -డా.తుర్లపాటి పట్టాభి రామ్, బహుగ్రంథ కర్త, వ్యవస్థాపకులు -స్కోర్ మోర్ ఫౌండేషన్



మీ పత్రిక నాకు చాలా బాగా నచ్చింది. గుడ్! అభినందనలు!
- మంగళంపల్లి రామం .



శుభ అభినందనలు శాంతి గారు! మీ చేతుల్లో తెలుగు అక్షర రూపాన్ని సంతరిచుకున్న చైతన్యం నిత్య వాహిని. మీ సంకల్ప శక్తి తో వివిధ భావ సంఘమాలను కలుపు కొంటూ దివ్య తేజాలతో శోభిల్లు తున్న ఈ చైతన్య సంకల్ప దీప శిఖకు అభినందనలు. Gosala Srinivas. Advocate .

RNI No. TELTEL/2011/39497   OCTOBER 2024   POSTAL NO. HSE/1043/2017-
Date of Publication:1st October   Date of Posting:8th October

# చదరంగంలో భారతీయుల హవా






Published, Edited and Printed by T Shanti at Flat No. 504, Tower A06, Rajiv Sahabhavana Nagole-Bandlaguda, Hyderabad-500068. Phone 9490571297 email: teega51@gmail.com , www.chaitanyam.net, Printed at Planographers, 5-8-300, Chirag Ali Lane, Abids, Hyderabad-5000



# కొలువుల పండుగ

## DSC - 2024

**11,062** ఉపాధ్యాయ నియామకాలు

**తేదీ**
09 అక్టోబర్, 2024
04:00 PM

**వేదిక**
ఎల్బీ స్టేడియం,
హైదరాబాద్



నియామక పత్రాలు అందజేయనున్న గౌ॥ ముఖ్యమంత్రి
**శ్రీ ఎ.రేవంత్ రెడ్డి** గారు

# ప్రజాపాలనలో నెరవేరుతున్న యువత కలలు

**6,956** — 31 జనవరి, 2024
నర్సింగ్ ఆఫీసర్లు, స్టాఫ్ నర్సులు

**441** — 07 ఫిబ్రవరి, 2024
సింగరేణిలో కారుణ్య నియామకాలు

**13,444** — 14 ఫిబ్రవరి, 2024
పోలీస్, ఫైర్, ట్రాన్స్‌పోర్ట్, ఎక్సైజ్, జైళ్ల శాఖ

**1,997** — 15 ఫిబ్రవరి, 2024
లైబ్రేరియన్లు, ఫిజికల్ డైరెక్టర్లు, పీజీటీలు

**5,192** — 04 మార్చి, 2024
లెక్చరర్లు, టీచర్లు, మెడికల్ సిబ్బంది

**687** — 26 సెప్టెంబర్, 2024
అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్లు

**1,635** — 06 అక్టోబర్, 2024
లైబ్రేరియన్లు, పీఈటీలు, ఏఈఈలు, వ్యవసాయ అధికారులు, వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్లు

**కొలువుల తెలంగాణ.. యువత భవితకు చిరునామా!**

జారీ చేసిన వారు: స్పెషల్ కమిషనర్, సమాచార పౌర సంబంధాల శాఖ, తెలంగాణ ప్రభుత్వం